నేరేడుచర్ల నుండి- దూపాడు వరకు డబల్ రోడ్డు 26 కోట్ల రూపాయలతో శాంక్షన్ 4

నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

వర్షం కోసం రైతన్న ఎదురుచూపులు 5

సూర్యాపేట సోమవారం 24-06-2024 ఎడిటర్: కామళ్ల కాంతయ్య సంపుటి: 3 సంచిక: 120 పేజీలు: 4 వెల: రూ.1/-

ఇక మరో మూడురోజులు వానలే..!

హైదరాబాద్,జూన్23 (నిజం చెపుతాం న్యూస్)

తెలంగాణలో మరోమూడురోజులు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలుపడుతాయని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

తెలంగాణలో మరోమూడురోజులు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలుపడుతాయని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు ఉత్తర తెలంగాణలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాలో అక్కడ మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నిజామాబాద్, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడుతాయని వాతావరణ కేంద్రం పేర్కొంది.

మంగళవారం నుంచి బుధవారం వరకు ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలతో పాటు సిద్ధిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ వివరించింది. ఇదిలా ఉండగా.. ఆదివారం మంచిర్యాల, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, హన్మకొండ, సంగారెడ్డితో పాటు హైదరాబాద్‌లో వర్షం కురిసింది. అత్యధికంగా మంచిర్యాల జిల్లా కాసిపేటలో అత్యధికంగా 6 సెంటీమీటర్ల వర్షాపాతం రికార్డయ్యింది.

కాంగ్రెస్ గూటికి జగిత్యాల బీఆరెస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్

హైదరాబాద్,జూన్23 (నిజం చెపుతాం న్యూస్)

జగిత్యాల బీఆరెస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నేడు కాంగ్రెసు పార్టీలో చేరారు .జూబ్లీహిల్స్ నివాసంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

బట్లర్ విధ్వంసం.. అమెరికాపై భారీ విజయం..

హైదరాబాద్,జూన్23 (నిజం చెపుతాం న్యూస్)

టీ20 ప్రపంచకప్‌లో భాగంగా ఈరోజు జరిగిన మ్యాచ్‌లో అమెరికాపై ఇంగ్లండ్ విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన అమెరికాను 115 పరుగులకే పరిమితం చేసిన ఇంగ్లండ్%ొ% అనంతరం చేజింగ్‌లో చెలరేగింది. ఆతిథ్య అమెరికాను చిత్తుగా ఓడించింది. స్వల్ప ఛేదనలో 10 వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించి సెమీఫైనల్లో అడుగుపెట్టింది.116 పరుగుల స్వల్ప చేధనలో ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ (38 బంతుల్లో 83 నాటౌట్) విధ్వంసం సృష్టించాడు. మరో ఎండ్ లో ఓపెనర్ ఎండ్ లో ఫిలిప్ సాల్ట్ (25 నాటౌట్) రాణించాడు. దీంతో ఇద్దరూ కలిసి 10 ఓవర్లలోపే మ్యాచ్‌ను ముగించారు.

సింగరేణిని అమ్మితే ఊరుకోం

- కేంద్రం, రాష్ట్రం కూడబలుక్కొనే బొగ్గు బ్లాకుల వేలం
- కాపాడుకునేందుకు పోరాటానికి సిద్ధం
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

కరీంనగర్ జూన్23 (నిజం చెపుతాం న్యూస్)

ఆరు జిల్లాల్లో విస్తరించి ఉండి.. లక్షలాది మంది బతుకులకు బాసటగా నిలుస్తున్న సింగరేణిని కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు కూడబలుక్కొని అమ్మకానికి పెట్టాయని, అలా చేస్తే ఊరుకునేది లేదని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఎన్నికల ముందర ప్రైవేట్‌పరం చేయమని చెప్పిన ఆ రెండు పార్టీలు ఇప్పుడు నల్ల బంగారు గనులను మాయం చేసే కుట్రలు చేస్తున్నాయని విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి.. బాధ్యతలు చేపట్టిన పది రోజుల్లోనే బొగ్గు బ్లాకులను వేలం వేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.ప్రతిపక్షంలో ఉన్ననాడు గనుల వేలాన్ని వ్యతిరేకిస్తూ ప్రధాని మోదీకి లేఖ రాసిన సీఎం రేవంత్‌రెడ్డి, ఇప్పుడు మిన్నకుండిపోయి ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నారని దుయ్యబట్టారు. సమైక్య పాలనలో నష్టాల్లో కూరుకుపోయిన సింగరేణిని కేసీఆర్ లాభాల బాట పట్టించారని చెప్పారు.

అమెరికాలో కాల్పులు.. తెలుగు యువకుడి మృతి

న్యూఢిల్లీ, జూన్ 23: అమెరికాలోని ఆర్కాన్సాస్ రాష్ట్రంలో ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో నలుగురు పౌరులు ప్రాణాలు కోల్పోగా, మృతుల్లో ఓ తెలుగు యువకుడు ఉన్నాడని తెలిసింది. మృతుడు ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల జిల్లాకు చెందిన దాసరి గోపీకృష్ణ (32)గా గుర్తించారు. సూపర్ మార్కెట్‌లో బిల్లింగ్ కౌంటర్ వద్ద విధుల్లో ఉన్న అతడిపై ముసుగేసుకొని వచ్చిన ఓ దుండగుడు అత్యంత సమీపం నుంచి కాల్పులు జరిపాడు.

శుక్రవారం ఫోట్సర్లైస్ అనే చిన్న పట్టణంలోని మ్యాడ్ బట్చర్ గ్రాసరీ స్టోర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. జీవనోపాధి కోసం 8 నెలల క్రితం అమెరికాకు వెళ్లిన అతడికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. సమాచారం తెలియగానే కుటుంబ సభ్యులు షాక్‌కు గురయ్యారు.

ట్రస్ట్‌బోర్డు నియామకానికి పోటాపోటీ

- కొమురవెల్లి 'మల్లన్న' ఆలయ ధర్మకర్తల మండలి ఏర్పాటుపై మంత్రుల నజర్
- మంత్రులను ప్రసన్నం చేసుకుంటున్న నాయకులు
- పార్టీకోసం పనిచేసిన వారికి పదవులు ఇవ్వాలని కోరుతున్న కాంగ్రెస్ క్యాడర్

చేర్యాల, జూన్ 23 : సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ ధర్మకర్తల మండలి నియామకం రసవత్తరంగా మారింది. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి రాగానే మల్లన్న ఉత్సవాలు ప్రారంభం కావడంతో 20మంది సభ్యులతో నాలుగు నెలల పదవి పాటు జంబో కమిటీని ప్రభుత్వం నియమించింది. స్వామివారి ఉత్సవాలు ముగియడంతో ప్రభుత్వం కమిటీ నియామకానికి తిరిగి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఎంపీ ఎన్నికల కోడ్ రావడంతో తిరిగి కమిటీ దరఖాస్తులు, నియామకం నిలిచిపోయాయి. ప్రస్తుతం కోడ్ లేకపోవడం,డిసెంబర్‌లో తిరిగి మల్లన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండడంతో ఆలయ ధర్మకర్తల మండలి నియమించేందుకు దేవాదాయశాఖ ఇటీవల నోటిఫికేషన్ జారీచేసింది. ఆసక్తిగల అర్హులు ఈనెల 28లోగా సంబంధిత ఎండోమెంట్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది.

వారంలో మూడోది!

బీహార్‌లో వారం వ్యవధిలో మూడో వంతెన కూలడం ఆందోళన కలిగిస్తున్నది.

హైదరాబాద్,జూన్23 (నిజం చెపుతాం న్యూస్)

బీహార్‌లో వారం వ్యవధిలో మూడో వంతెన కూలడం ఆందోళన కలిగిస్తున్నది. తూర్పు చంపారన్‌లో నిర్మాణంలో ఉన్న 16 మీటర్ల వంతెన ఆదివారం కుప్పకూలింది.

మోతిహారి బ్లాక్‌లో ఘోరసహాన్‌లో జరిగిన ఈ ఘటనలో ఎలాంటి ముప్పు వాటిల్లలేదని జిల్లా అధికారులు వెల్లడించారు. ఆమ్వా అనే గ్రామాన్ని ఇతర ప్రాంతాలకు కలుపుతూ కెనాల్‌పై ఈ బ్రిడ్జ్‌ను రూరల్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ నిర్మిస్తున్నది.

ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ క్యాంపస్‌లు ఏర్పాటుకు శ్రీకారం

హైదరాబాద్,జూన్23 (నిజం చెపుతాం న్యూస్)

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాలయాలను అధునాతనంగా తీర్చిదిద్దడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకుల పాఠశాలలను వేర్వేరు చోట్ల కాకుండా ఒకేచోట ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఈ ఇంటిగ్రేటేడ్ క్యాంపస్‌లను నిర్మించనున్నారు.పైలెట్ ప్రాజెక్టుగా కొడంగల్, మధిర నియోజకవర్గాల్లో ఈ క్యాంపస్‌ల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుపై ముఖ్యమంత్రి రేవంత్, ఉప ముఖ్యమంత్రి భట్టి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులతో నేడు సమీక్షించారు. ఇంటిగ్రేటేడ్ క్యాంపస్‌ల నిర్మాణానికి ఆర్కిటెక్ట్స్ రూపొందించిన పలు నమూనాలను పరిశీలించారు.

దాదాపు 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలోని ప్రాంగణంలో ఈ సమీకృత గురుకులాల సముదాయం ఏర్పాటు చేయనున్నారు. ఒకే చోట ఈ భవనాలు నిర్మించి మినీ ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

అంబులెన్స్ డ్రైవర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి.. జిల్లా మేనేజర్ అనిల్ కుమార్

ధర్మవరం జూన్ 23 (నిజం చెపుతాం) పశు సంవర్తక శాఖలో అంబులెన్స్ సర్వీసులో (1962) డ్రైవర్ (పైలట్) పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మేనేజర్ అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ డ్రైవర్ పోస్ట్ కు పదవ తరగతి ఉత్తీర్ణులు కావాలని హెవీ డ్రైవింగ్ లైసెన్సు కలిగి 36 సంవత్సరాల లోపు అభ్యర్థులు ఉండాలని వారు తెలిపారు. నెలకు రూ .10,800 వేతనంతో పాటు పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కూడా ఉంటుందని తెలిపారు. డ్రైవర్లుగా ఎంపికైన వారు ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేయాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం సెల్ నెంబర్ 9154970180కు సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గల డ్రైవర్లు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

శ్రీ సత్యసాయి వాటర్ ట్యాంక్ శుభ్రం

ధర్మవరం జూన్ 23 (నిజం చెపుతాం) మండల రూరల్ పరిధి రావుల చెరువు గ్రామంలో డాక్టర్ దిలీప్ కుమార్ ఆదేశాల మేరకు రావులచెరువు పంచాయితీ సెక్రెటరీ యల్లప్ప ఏఎన్ఎం రేణుక ఎమ్మెల్యే హెచ్ పి పరిమళ ఆశా వర్కర్ సావిత్రమ్మ ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి వాటర్ ట్యాంక్లో బ్లీచింగ్ పౌడర్, తో శుభ్రం చేసిన తర్వాత క్లోరిన్ మాత్రలు నీటిలో వేయించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాటర్ ట్యాంక్ ని ప్రతి నెలకు ఒకసారి తప్పనిసరిగా శుభ్రం చేయాలని తెలిపారు,

యూనివర్సల్ కిడ్జ్ స్కూల్ ను ప్రారంబించిన మున్సిపల్ చైర్మన్

చౌటుప్పల్,జూన్23 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 17,వార్డు వ్యవసాయ మార్కెట్ వెనక కానుగుల సత్యవతి వెంకటయ్య లు యూనివర్సల్ కిడ్జ్ స్కూల్ ప్రారంభించారు.ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా స్కూల్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్,కౌన్సిలర్ ఎండీ బాబా షరీఫ్, కొయ్యడ సైదులు, పోలోజు శ్రీధర్ బాబు, గోపగొని లక్ష్మణ్, శ్రీమతి కామిషెట్టీ శైలజ భాస్కర్,ఉబ్బు వెంకటయ్య,అంతటి బాలరాజు,బొడిగె బాలక్రిష్ణ,మాజీ ఎంపీపీ చిక్క నరసింహ,చింతల సాయిలు,యెజాస్, ఎండీ ఖలీల్,రాకేష్ రెడ్డి,రాఘవేందర్, శ్రీశైలం,వీరమల్ల సత్తయ్య,అంజయ్య తదితరులు పాల్గొన్నారు

కామ్రేడ్ అర్జున్ మరణం తీరని లోటు

ఆలేరు జూన్ 23 (నిజం చెపుతాం)

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు భారత కార్మిక సంఘాల సమైక్య (ఇఫ్టు) జిల్లా సహాయ కార్యదర్శి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు నీల అర్జున్ మరణం తీరని లోటని ఇఫ్టు జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు అన్నారు.కామ్రేడ్ నీల అర్జున్ చిన్ననాటి నుండి విప్లవ రాజకీయాలను బలపరుస్తూ వచ్చాడు కార్మిక హక్కుల కోసం కోసం పోరాడాడు నిరుపేద కుటుంబంలో జన్మించి కటిక దరిద్రం లో అనుభవించిన పాలకవర్గ ఆశలకు గురికాకుండా నిజాయితీగా విప్లవ నాయకుడిగా ఆలేరు రాజపేట మండలాలలో ఏ బహిరంగ సభ జరిగిన ఆ సభ లో ఎత్తు ఎత్తర జెండా పేద ప్రజల కు అండ ప్రజా పంథా జెండా అంటూ తన గళాన్ని,కూలీరెట్ల కోసం కొంగు నడుముచుట్టవే చెల్లమ అంటూ జరిగిన ఉద్యమాల లో గంధమల్ల రిజర్వాయర్ కోసం జరిగిన ఉద్యమాల లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాల లో తన పాత్ర ను పోషించాడు కావున కామ్రేడ్ నీల అర్జున్ కు విప్లవ జోహార్ అర్పిస్తూ అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఇఫ్తా జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు.

దండోరా రజతోత్సవాలను జయప్రదం చేయండి

ఆలేరు జూన్ 23 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ కరపత్రాన్ని స్థానిక మండల అధ్యక్షులు బైరపాక సురేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కూరెల్ల రమేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ 1994 జూలై 7న ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామం నుండి మొదలైన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం ప్రతి పల్లెకు దప్పు ప్రయాణమై ఏబిసిడి హక్కులు, మేమెంతో మాకంత వాటా 59 కులాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ కల్పించిన రిజర్వేషన్లను సమాన పంపిణీకై సాగిన ఉద్యమం ఎస్సీలను ఏబిసిడిలుగా విభజించాలనే ప్రధాన అంశంతో మొదలైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆధ్వర్యంలో జులై 7న హైదరాబాదులోని రవీంద్రభారతిలో రజతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా ఈ యాదాద్రి భువనగిరి జిల్లా నుండి మాదిగలు మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో నూటికి 70 శాతం మాదిగలు ఉన్న పదవులు ఉద్యోగాలు అవకాశాలు పొందే కాడ ఎక్కడో దూరంగా నెట్టి వేయబడుతున్నారని అన్నారు.హక్కుల సాధనకై ఏబిసిడి వర్గీకరణకై 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేస్తూ ఎమ్మార్పీఎస్ చరిత్రలో నిలిచిపోయిందని అన్నారు.ఈ సుదీర్ఘ పోరాట చరిత్ర గల ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం జయప్రదం చేయాలని కోరారు.అదేవిధంగా జూలై 7న జిల్లా వ్యాప్తంగా గ్రామ మండల కేంద్రాలలో దండోరా పండుగ చేయాలని ఎమ్మార్పీఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ క్యాసగల్ల మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బైరపాక నాగరాజు,జిల్లా ఉపాధ్యక్షులు సంగీ స్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శ్రీనివాస్,ఎమ్మెస్ ఎఫ్ జిల్లా నాయకులు ముద్దేపాక కృష్ణ,బోగారం మురళి,కందుల స్వామి,దత్తారపు నరేష్,రామచెర్ల సిద్ధులు,లాజర్, రాము, కేశవులు,గజ్జల శేఖర్, బర్రె రమేష్, రాజు, అల్వాల బాలకృష్ణ, చంటి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కోడి రెక్క అమృతం 21 వ వర్ధంతి

నివాళులర్పించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్ జూన్ 23(నిజం చెపుతాం) మిర్యాలగూడ పట్టణంలోని వినోబానగర్ నందు మాజీ కౌన్సిలర్ స్వర్గీయ కోడిరెక్క అమృతం 21వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడిరెక్క అమృతం గారి గొప్పతం వారి కుటుంబం పట్ల ప్రజలకు ఉన్న ప్రేమ అభిమానం, వారి బాటలో నడిచే కౌన్సిలర్ స్వర్గీయ కోడిరెక్క విజయ్ కుమార్ లో చూశానని అన్నారు.. . వారి స్ఫూర్తితో ప్రతిఒక్క నాయకులు ప్రజలకు మేలు చేసే విధంగా పాలన చేయడం నేర్చుకోవాలని అన్నారు.. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ ప్రకటించిన సిఎం రేవంత్ రెడ్డి కి మంత్రివర్గానికి ధన్యవాదాలు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ

సంస్థాన్ నారాయణపురం 23(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అక్బర్ అలీ ధన్యవాదాలు తెలిపారు.వారు మాట్లాడుతూ రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయలు రుణమాఫీని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరికీ 31 వేల కోట్ల రూపాయలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రకటించడం అర్థించదగ్గ విషయం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో భాగంగా మాట తప్పకుండా అమలు చేస్తా ఉంది రాబోయే రోజుల్లో బడుగు బలహీన వర్గాలకు రైతులకు మేలు చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల ప్రభుత్వానికి రైతు శ్రేయస్సు కోరే పార్టీ కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో రైతులందరూ బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ టేకుమట్ల నగేష్

సంస్థాన్ నారాయణపురం జూన్23 (నిజంచెపుతాం) :సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని మరొకసారి నిరూపితమైంది ఇచ్చిన మాట నిలబెట్టుకొని ఏక కాలంలో 2 రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడానికి సర్వం సిద్ధం చేశారు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ టేకుమట్ల నగేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రతి ఒక్క రైతుకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం కొరకై 31వేల కోట్ల రూపాయలని ఇవ్వడం జరుగుతుంది.ఇలాంటి సాహసోపేతమైన నిర్ణయాలు ఒక కాంగ్రెస్ పార్టీకే సాధ్యం దీనికి సహకరించినటువంటి మంత్రులకు,ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు లో కేఫ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు జూన్ 23 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో కేఫ్ గోల్డెన్ జూబ్లీ టీ పాయింట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య.ఈ సందర్భంగా టి పాయింట్ నిర్వాహకులు బీర్ల ఐలయ్య కు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఐలయ్య మాట్లాడుతూ మీ వ్యాపారం లో దిన దినా అభివృద్ధి చెందాలని,యువత పేడాదారి లో పోకుండా స్వయం ఉపాధితో ముందుకు వెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్ఈరోజు ఆలేరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన %జూఖీజు +ూాణజుచీ జీఖదీxూజుజు% టీ పాయింట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఆలేరు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలన్న గారులి ఈ సందర్భంగా ఐలన్న మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిని పెంపొందించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ ఎజాస్,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ,రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నీలం వెంకటస్వామి,ఒకటవ వార్డు కౌన్సిలర్ చింతలపాని సునీత శ్రీనివాస్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ కటగోమ్ముల సాగర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ నాయకులు కంధగట్ల నరేందర్,వల్లెపు ఉప్పలయ్య,ముదిగొండ శ్రీకాంత్,పోరెల్ల సతీష్,మల్లెల శ్రీకాంత్,అంగిడి ఆంజనేయులు,మన్నె సంతోష్,బీజన భాస్కర్,ఆలేటి పాండు,కాసుల భాస్కర్,మెరుగు శ్రీధర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

నీట్ పరీక్షను రద్దుచేసి, మళ్ళీ నిర్వహించాలి

•సిఐటియు జిల్లా కమిటి డిమాండ్

నీట్ పరీక్షను రద్దుచేసి, మళ్ళీ నిర్వహించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశంలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 23(నిజం చెపుతాం)

జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో, ఆదివారం సిఐటియు జిల్లా వర్క్ షాప్ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన నుండి దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల్లో 70 ఉద్యోగ పరీక్షలు నీట్ పరీక్షతో సహా లీకైనాయని ఫలితంగా రెండు కోట్ల మంది విద్యార్థుల జీవితాలు గందరగోళంలో నెట్టివేయబడ్డాయని పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వం వహించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ)ను రద్దు చేయాలని, ఎన్నికల ఫలితాల రోజే అనుకున్న సమయానికంటే పది రోజులు ముందుగా నీట్ రిజల్ట్ ప్రకటించడడం, బీహార్,గుజరాత్ లో ఒకే కేంద్రంలో అనేకమందికి ర్యాంకులు వచ్చాయని నీట్ రాసిన విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. తక్షణమే పరీక్ష రాసిన విద్యార్థులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో సిఐటియు ఆధ్వర్యంలో నీట్ లీకేజీ పై మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ జిల్లా వర్క్ షాప్ లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా గొరిగే సోములు,జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, తుర్కపల్లి సురేందర్, బోడ బాగ్య,సుబ్బురు సత్యనారాయణ, గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతి రెడ్డి,రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, పోతరాజు జహంగీర్,మంచాల మధు,బందెల బిక్షం, కూరేళ్ల నరసింహ, నాయకులు తూటి వెంకటేశం,బండ శ్రీశైలం, ఎస్ కె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించిన యువజన కాంగ్రెస్ నాయకులు

•రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్

• మార్గ మధ్యలో అడ్డుకున్న పోలీసులు

•యువజన కాంగ్రెస్ నాయకులకు పోలీసులకు మధ్య తోపులాట పలువురికి గాయాలు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 23(నిజం చెపుతాం)

నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ కేంద్ర కార్యాలయానికి తరలి వెళుతున్న యువజన కాంగ్రెస్ నాయకులను మార్గ మద్యంలో పోలీసులు అడ్డుకున్నారు.పోలీసులకు యువజన నాయకులకు తోపులాట జరిగింది.అందులో యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్ కు గాయాలయ్యాయి. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ..నీట్ ఎగ్జామ్,కంటే రెండు రోజుల ముందే పేపర్ లీక్ కావడం జరిగిందని లక్షల రూపాయలకు పేపర్ ను అమ్ముకోవడం జరిగిందని, దీనికి కేంద్ర ప్రభుత్వ మంత్రి కిషన్ రెడ్డి మరియు కేంద్ర విద్య శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు.విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్న కేంద్ర మంత్రులను భర్తరఫ్ చేయాలనీ పేపర్ లీకేజ్ దొంగలను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. లేని,యెడల ఎక్కడికక్కడ బీజేపీ మంత్రులను ఎంపీలను ఎమ్మెల్యేలను అడ్డు కుంటామని పార్లమెంట్ ను సైతం ముట్టడించడానికి వెనకా దమని కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు. అలాగే విద్యార్థులకు దేశ వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ అండగా, ఉంటుందని అన్నారు. ముట్టడి కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో శ్రమధాన కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ 23(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని 1వ వార్డు అర్బన్ కాలనీలో సీపీఎం భువనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం శ్రమాధాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ..1వ వార్డు అర్బన్ కాలనీలో స్థానిక సమస్యలు మోరీలు,వీధి ద్విపాలు,వార్డు చుట్టూ ప్రక్కల ఉన్నటువంటి పరిసరాలలో, స్కూల్ గ్రౌండ్,పిల్లలు ఆడుకునే ఆట స్థలంలో కూడా చెట్లు పెరగరడంతో అక్కడ ఉన్న కాలనీ వాసులు ఇంటి నుండి బయటికి రావాలంటే పాములు, పురుగులు, పందులు రావడంతో భయందొనాలకు గురవుతున్నారు. ఇప్పుడు రాబోయే వర్షాకాలం కాబట్టి వార్డులో సంబందించిన పరిసరాలను శుభ్రంగా ఉంచడం, క్రిమిసంహారిని మందులను, బ్లీచింగ్ లాంటివి వేసి మున్సిపాలిటీ శుభ్రంగా ఉండే విధంగా చూడాలి. అదేవిధంగా రేషన్ బియ్యం తీసుకోవడానికి అర్బన్ కాలనీ నుండి దూరంగా ఉన్న రేషన్ షాప్ కు వెళ్లి రేషన్ తీసుకురావడానికి పనులను మానుకొని వచ్చి తీసుకోవాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున తక్షణమే కాలనీ వాసులకు అందుబాటులో ఉండే విధంగా సబ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలి.చిన్న చిన్న వార్డులో అభివృద్ధి చేయటం కాదు చిన్న వివేరా హోటల్ వెనుక ఉన్నటువంటి 1వ వార్డు అర్బన్ కాలనీ సమస్యలు చాలా ఉన్నవి. ఆ వార్డు సమస్యలను పట్టించుకునే నాధుడే లేరు.కావున ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి ఆ వార్డును అభివృద్ధి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, అంజయ్య,చింతల శివ, ఎండీ నేహాల్,అఖిమ్, జావీద్,నుమాన్,జీవన్, పవన్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

చౌటుప్పల్,జూన్23 (నిజంచెపుతాం):

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ మరియు మండల అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేష్ యాదవ్ గార్ల ఆధ్వర్యంలో “”ఒకే దేశం– ఒకే చట్టం –ఒకే ప్రజా– ఏక్తా భారత్”” నినాదంతో కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు కోరుతూ దేశ ప్రజలందరినీ ఒకే తాటిపైకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తూ అసువులు బాసిన జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లోని తంగేడుపల్లి చౌరస్తా వద్ద వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ లు మాట్లాడుతూ దేశ సమైక్యత కోసం ఆత్మబలిదానం అయినటువంటి డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధన కోసం పని చేయటం సంతోషకరంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీధర్ బాబు, గుజ్జుల సురేందర్ రెడ్డి,దాసోజు భిక్షమాచారి,ఉడుగు వెంకటేశం గౌడ్,ఆలే చిరంజీవి,ముత్యాల భూపాల్ రెడ్డి, కైరం కొండ అశోక్, వనం ధనంజయ, కడారి ఐలయ్య, లగ్గోని పాండుగౌడ్, పబ్బు కుమార్, పాలెం అశోక్ గౌడ్, బత్తుల జనార్ధన్, కంచర్ల వెంకట్ రెడ్డి, ఎర్ర గణేష,పర్ని శేఖర్ రెడ్డి,కొండూరు దుర్గయ్య, కొండాపురం దుర్గయ్య,బాతరాజు ప్రవీణ్,గట్టు మొగిలయ్య, బత్తుల రాజశేఖర్,బాతరాజు లింగస్వామి,గోశిక నరహరి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇండ్ల స్థలాల పంపిణీ ప్రక్రియ చేపట్టాలి

- టి.జే.యు మండల ప్రధాన కార్యదర్శి శ్రావణ్ డిమాండ్

ఆలేరు జూన్ 23 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఆదివారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆలేరు మండల ప్రధాన కార్యదర్శి గంగదారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు పేరుకు మాత్రమే ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి పంపిణీకి నోచుకోకపోవడం చాలా బాధాకరం అన్నారు.ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య వెంటనే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తూ పంపిణి కి శ్రీకారం చుట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు చింతకింది కృష్ణ,జర్నలిస్టులు జహంగీర్ ఖాన్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోదాటి దశరథ విగ్రహావిష్కరణ - ఆదర్శమూర్తి దశరథ-జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ టౌన్ జూన్ 23(నిజం చెపుతాం) గోగువారిగూడెం గ్రామం లో కోదాటి దశరథ మూడో వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన విగ్రహాన్ని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి ఆదివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగిగా పని చేసి రిటైర్మెంట్ తర్వాత ఆల్ పెన్షనర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా నాయకుడిగా సేవలు అందించిన దశరథ,తన తుది శ్వాస వరకు నమ్మిన ఎర్రజెండా కొరకు సొంత ఊరు గోగువారిగూడెం లో, ఉద్యోగిగా పనిచేసిన ఖమ్మం లో ప్రజలకు సేవలందిచారని కొనియాడారు.ఈరోజు మూడో వర్ధంతి సందర్భంగా దశరథ కుటుంబ సభ్యులు తమ సొంత స్థలంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా ఎనభై నాలుగు గజాల స్థలాన్ని ఈరోజు గ్రామానికి అంకితం చేయడం అభినందించదగిన విషయమని పేర్కొన్నారు.ఆల్ పెన్షనర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చా రంగయ్య గారు మాట్లాడుతూ సర్వీస్ లో ఉన్నప్పుడు ఇరిగేషన్ ఎంప్లాయీస్ యూనియన్ లో, రిటైర్మెంట్ తర్వాత ఆల్ పెన్షనర్స్ యూనియన్ లో పెన్షనర్స్ సమస్యలపై అలుపెరగని పోరాటం చేసారని, ఈరోజు కుటుంబ సభ్యులు దశరథ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమని కొనియాడారు.ఈ కార్యక్రమానికి దశరథ పెద్ద కుమారుడు కోదాటి గిరి అధ్యక్షత వహించగా,ఆల్ పెన్షనర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా నాయకులు కళ్యాణం నాగేశ్వరరావు, వాసిరెడ్డి వీరభద్రం, గోపీచంద్, వాసిరెడ్డి మల్లికార్జున రావు,జనార్ధనా స్వామి టీడీపీ రాష్ట్ర నాయకులు పారుపల్లి సురేష్,గోగువారిగూడెం గ్రామ నాయకులు ఐనంపూడి సాంభయ్య, సంక్రాంతి వెంకటేశ్వరరావు,బండ్ల మట్టయ్య,మైలపల్లి వెంకటేశ్వరరావు,ద్రోణాచారి, సంక్రాంతి లక్ష్మణరావు, కుటుంబ సభ్యులు కోదాటి కనకదుర్గ, శ్రీనివాస్ రావు, కొల్లు పద్మ, మాధవరావు,గోగువారిగూడెం గ్రామ అఖిల పక్ష పార్టీ ల నాయకులు తదితరులు పాల్గొన్నారు

సింగిల్ విండో కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ధర్నా

చౌటుప్పల్,జూన్23 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ ను అక్రమంగా సస్పెన్షన్ చేసి కాంగ్రెస్ డైరెక్టర్ ను చైర్మన్ గా చేయడానికి వ్యతిరేకిస్తూ సింగిల్ విండో కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ధర్నా

చౌటుప్పల్ మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం వద్ద మాజీ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి అక్రమ సస్పెన్షన్ ను బిఆర్ఎస్ నాయకులు సింగిల్ విండో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ ఎమ్మెల్యే అప్రజాస్వామిక విధానాలతో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ బిఆర్ఎస్ నాయకులను మరియు సింగిల్ విండో చైర్మన్ గా ఉన్న నన్ను పార్టీ మారాలని ఒత్తిడి చేస్తూ తనపై మరొకసారి అక్రమ సస్పెన్షన్ పెట్టి కాంగ్రెస్ నాయకుడు అయిన వైస్ చైర్మన్ ను సింగిల్ విండో చైర్మన్ గా ప్రకటించారని నిబంధనలకు విరుద్ధంగా నూతన చైర్మన్ ను నియమించినందుకు భువనగిరి డిసిఒ ప్రవీణ్ కుమార్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ సింగిల్ విండో కార్యాలయం ముందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించామన్నారు ఈ కార్యక్రమంలో

మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, బిఆర్ఎస్ సింగిల్ విండో డైరెక్టర్లు,మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి,మాజీ సర్పంచులు,మాజీ వార్డ్ మెంబర్లు, బిఆర్ఎస్వి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ లిపరియా ఆసుపత్రి సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్

మిర్యాలగూడ టౌన్ జూన్ 23(నిజం చెపుతాం)

ఈరోజు అధికారులతో కలసి ఆసుపత్రి పరిసరాలు పరిశీలించి పూర్తిగా శుభ్రపరచి హాస్పిటల్ కి వచ్చే పేసెంట్స్ కి వారి వెంట వచ్చే వలెటర్స్ విశ్రాంతి తీసుకునే విధంగా ఉండేలా చెట్లను, బల్లాలను ఏర్పాటు చేయాలని సూచించారు.. అలాగే పేసెంట్స్ కోసం తయారు చేసే బోజనాలను పరిశీలించారు ... అతిత్వరలో ఏరియా ఆసుపత్రి అంటే సొంత ఇల్లు ఎలా ఉంటుందో అంత శుభ్రంగా ఉండాలని అధికారులకు సూచించారు ... ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

రైస్ మిల్ డీసీఎం డ్రైవర్స్ యూనియన్ కార్యాలయం ప్రారంభోత్సవం

మిర్యాలగూడ టౌన్ జూన్ 23(నిజం చెపుతాం). ఈరోజు మిర్యాలగూడ పట్టణంలోని ఇదులగూడ నందు మిర్యాలగూడ రైస్ మిల్ డీసీఎం డ్రైవర్స్ యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి –బి ఎల్ ఆర్ గారు.. కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్

రాజాపేట,జూన్23 (నిజం చెపుతాం)

రాజపేట మండలం పాముకుంట గ్రామానికి చెందిన రంగ లక్ష్మణ్ ఇటీవల మరణించగా ఆదివారం దశదిన కార్యక్రమానికి,మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అలాగే అదే గ్రామానికి చెందిన ఎస్.కె చాన్మియా అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి రామిరెడ్డి,రాష్ట్ర నాయకులుసట్టు తిరుమలేష్,సంధిలా భాస్కర్,ఎంపీటీసీ ఎడ్ల నరేష్, రేగు సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పెద్దిరాజు పెద్దమ్మ సంఘం నూతన అధ్యక్షునిగా ఎర్ర మల్లేష్

రాజాపేట,జూన్ 23(నిజం చెపుతాం)

రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఆదివారం శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయం ఆవరణంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ పెద్దిరాజు పెద్దమ్మ సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా ఎర్ర మల్లేష్,ఉపాధ్యక్షునిగా తమ్మలి దశరథ,కార్యదర్శిగా గొర్రెటంకల పాండు, సహాయ కార్యదర్శి ఉచ్చంతల భూపాల్, కోశాధికారి బరిగే రమేష్,కార్యవర్గ సభ్యులు బత్తెం సిద్ధులు,గొర్రెటంకల రాజు,బరిగే రాములు, గొర్రెటంకలపోశయ్య,ఉచ్చేంతల మాధవులు,తమ్మలి రమేష్,కోలకాను తమ్మలి లక్ష్మయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఎర్ర మల్లేష్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో శ్రీ పెద్దిరాజు పెద్దమ్మ సంఘానికి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ముదిరాజ్ కుల బాంధవులకు బంధుమిత్రులకు అభినందనలు తెలిపారు.సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు పలువురు గ్రామ ప్రముఖులు తదితరులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

మిర్యాలగూడ టౌన్ నందిపహాడ్ టి ఎన్ ఆర్ ఏసిగార్డెన్స్ నందు జరిగిన చింతలచెరువు లింగయ్య యాదవ్ గారి మనవరాలు మరియు మనవడి నూతన పట్టు వస్త్రాల0కరణ మహోత్సవానికి గౌరవ మాజీ ఎమ్మెల్యే %డ% మిర్యాలగూడ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు గారు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు..

మిర్యాలగూడ టౌన్ జూన్ 23 (నిజం చెపుతాం)

ఈ రోజు మిర్యాలగూడ టౌన్ నందిపహాడ్ టి ఎన్ ఆర్ ఏ సి గార్డెన్స్ నందు జరిగిన చింతలచెరువు లింగయ్య యాదవ్ గారి మనవరాలు మరియు మనవడి నూతన పట్టు వస్త్రాల0కరణ మహోత్సవానికి గౌరవ మాజీ ఎమ్మెల్యే %డ% మిర్యాలగూడ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు గారు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమములో నల్లగొండ జిల్లా రైతు బంధు మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డీసీఎంఎస్ నల్లగొండ జిల్లా వైస్ ఛైర్మన్ దుర్గ0పూడి నారాయణ రెడ్డి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగా రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, మాజీ ఏఎంసి డైరెక్టర్ కట్టేబోయిన పాపా రావు, కంపసాటి శ్రీనివాస్, చిమట మల్లయ్య, డాక్టర్. శరత్ బాబు, రవీందర్ నాయక్, తీరాందాసు విష్ణు, నరేష్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

దామరచర్ల మండలం కేశవపురం గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు చింతకాయల సీతారాములు గారి మనవరాలి అన్నప్రాసన కార్యక్రమానికి గౌరవ మాజీ ఎమ్మెల్యే %డ% మిర్యాలగూడ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు గారు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు..

మిర్యాలగూడ టౌన్ జూన్ 23 (నిజం చెపుతాం)

ఈ రోజు దామరచర్ల మండలం కేశవపురం గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు చింతకాయల సీతారాములు గారి మనవరాలి అన్నప్రాసన కార్యక్రమం కల్లేపల్లి శ్రీ. బంగారు మైసమ్మ తల్లి దేవాలయ సన్నిధిలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి గౌరవ మాజీ ఎమ్మెల్యే %డ% మిర్యాలగూడ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు గారు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమములో డి సి ఎం ఎస్ నల్లగొండ జిల్లా వైస్ ఛైర్మన్ దుర్గ0పూడి నారాయణ రెడ్డి, ఆడోతు శోభన్ బాబు, చింతకాయల వెంకన్న, ఆడోతు వెంకటేశ్వర్లు, తీరాందాసు విష్ణు , కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

టీజేయు జిల్లా కార్యవర్గ సభ్యుడు కృష్ణకు సన్మానం

ఆలేరు జూన్ 23 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రకాష్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఐ.వై.ఎఫ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరై జర్నలిస్టులు చేస్తున్న సేవలను గుర్తించి జర్నలిస్టులను సన్మానించారు. ఈ సన్మానంలో భాగంగా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యుడు చింతకింది కృష్ణ ను ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా, మండల ఆర్యవైశ్య సంఘం నాయకులతో పాటు పలువురు పాల్గొన్నారు.

యాదాద్రీశుడిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

యాదగిరిగుట్ట,జూన్23(నిజంచెపుతాం)

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఆదివారం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె శ్రీనివాస్ రావు కుటుంబ సమేతంగా స్వామివారి దర్శించుకున్నారు.అర్చకులు ఆలయ అధికారులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలుకగా,ప్రధాన ఆలయంలో స్వయంభువును దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అద్దాల మండపంలో అర్చకులు వేదాశీర్వచనం నిర్వహించగా,ఆలయ ఈవో భాస్కరరావు స్వామివారి శేషవాస్త్రం అభిషేక లడ్డు ప్రసాదం అందజేశారు.ఆదివారందేవస్థానానికి వివిధ విభాగాల నుంచి రూ. 64,43,032 నిత్యాదాయం వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు.

బైక్ ను ఢీకొన్న ట్యాంకర్

జూన్ 23(నిజం చెప్తాం.) బీబీనగర్ మండలం లక్ష్మీదేవి గూడెం కి చెందిన ప్రవీణ్ అనే యువకుడు బైక్ పై వెళ్తుండగా వెనక నుండి వచ్చిన పెట్రోల్ ట్యాంకర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన బీభీనగర్ నుండి రహీంఖాంగుడా మధ్యలో జరిగింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

ప్రమాణ స్వీకారం చేసిన నూతన కమిటీ సభ్యులు

ఆలేరు జూన్ 23 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోనీ స్థానిక ప్రకాష్ గార్డెన్లో ఇంటర్నేషనల్ వైశ్య ఫేడరేషన్ జిల్లా కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వానికి 70 శాతం జీఎస్టీ పన్ను చెల్లిస్తున్నదని ఆర్యవైశ్యులేనని,దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చింది,గుజరాత్ లో పుట్టింది వైశ్య జాతి బిడ్డ మహాత్మా గాంధీ అని కొనియాడారు.పది సంవత్సరాలుగా వైశ్య కార్పొరేషన్ కోరుతూ ప్రభుత్వాలను కోరడం జరిగిందని,రేవంత్ రెడ్డి ప్రభుత్వం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఇతర పదవులు పెద్ద ఎత్తున కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో వెనుకబడిన పేద ఆర్యవైశ్య కుటుంబ సభ్యులని గుర్తించి అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.దేశవ్యాప్తంగా ఆర్యవైశ్యులందరినీ ఒకే వేదికపై తీసుకురావడానికి ఐవీఎఫ్ పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన మరో ముఖ్య అతిథి మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఇతర కులాలకు ఆదర్శంగా పనిచేస్తున్నారని కొనియాడారు.ఈ సంధర్భంగా నూతంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ఐవిఎఫ్ వృద్ధి కొరకు కృషి చేస్తున్న సరాబు సంతోష్ కుమార్,వంగపల్లి ఆంజనేయస్వామి,తోట ప్రశాంత్,సముద్రాల కల్పన లను శ్రీనివాస్ గుప్త అభినందించారు.ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ హాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన సూర్యాపేట మండల BRS MPP బీరవోలు రవీందర్ రెడ్డి, వైస్ MPP రామసాని శ్రీనివాస్ నాయుడు

ఈరోజు మాజీమంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారి సమక్షంలో సూర్యాపేట మండల %దీ=నా వ్రా% బీరవోలు రవీందర్ రెడ్డి, వైస్ %వ్రా% రామసాని శ్రీనివాస్ నాయుడుతో పాటు సుమారు 100 మంది %దీ=నా% నాయకులు, కార్యకర్తలు కాంగ్రేస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారికి కాంగ్రేస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 లక్షల రుణమాఫీ ప్రకటించడం పట్ల కాంగ్రెస్ యువ నాయకుల హర్షం

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 23 నిజం చెపుతాం

తెలంగాణ రాష్ట్రంలో దశబ్ది కాలం తర్వాత ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీకి ఆమోదం చేసిన సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండగడుపుల నవీన్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు .ఆదివారం మండల కేంద్రంలో సీనియర్ రిపోర్టర్ ఓరుగంటి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాల్గొని శాలువాతో ఘనంగా సన్మానించారు. గత ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయకుండా మొండిబకాయల కింద వేసి రైతు మరణాలకు కారకులయ్యారని దుయ్యబట్టారు. ధరణి ద్వారా అసలైన రైతులకు కాకుండా భూస్వాములు వేల కోట్లుదండుకునారన్నారు.రైతును రాజును చేయాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. రానున్న రోజుల్లో పేద ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ళను ప్రవేశపెట్టనున్నట్లు పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంకూరి రంజిత్,మరికంటి.అశోక్,బొంకూరి శివాజీ, దంతాలపల్లి మనోజ్ తదితరులు పాల్గొన్నారు

మహిళా కూలీలతో ఎమ్మెల్యే మాటామంతి, 10 వేలు, ఆర్థిక సహాయం

రైతులకు త్వరలోనే రెండు లక్షల రుణమాఫీ... మహిళా కూలీల కండ్లలో ఆనందం

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల. సామేలు

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 23 నిజం చెపుతాం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతుల ప్రయోజనాలు రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ ప్రకటించడం అభినందనీయమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం అనాజపురం గ్రామానికి చెందిన రైతు కూలీలు మార్గమధ్యలో వెళుతుండగా వారిని చూసి కలిసి పలకరించి వారి కష్టసుఖాలు తెలుసుకొని వారికి పదివేల రూపాయలు సహాయం అందించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల మేరకు రామన్న రోజుల్లో నియోజకవర్గానికి 3500 పైచిలుకు ఇందిరమ్మ ఇల్లు రానున్నట్లు సొంత ఇల్లు కల నెరవేరుతున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

పేద ప్రజల అభివృద్ధి కోసం తొట్ల మన్సూర్ కృషి సాటి లేనిది...

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 23 నిజం చెపుతాం

నూతనకల్ సాయిరాం ఫంక్షన్ హాల్లో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు.. అమరజీవి.. కా.. తోట్ల మల్సూర్ జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న తుంగతుర్తి ఎంపీపీ గుండాగాని కవిత రాములు గౌడ్.. మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజల అభివృద్ధి కోసం తపతాపడిన మహనీయుడు అని కొనియాడారు. కార్యక్రమంలో తుంగతుర్తి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య తదితరులు పాల్గొన్నారు

ఎం -కె- ఆర్ రైస్ మిల్లు లో విస్తృత తనిఖీలు

గరిడేపల్లి జూన్ 23 నిజం చెప్తాం

మండల పరిధిలోని గడ్డిపల్లి సమీపంలో ఎం –కె– ఆర్– రైస్ బిల్లు లో సివిల్ సప్లై జిల్లా అధికారులు శనివారం రాత్రి విస్తృత తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా అధికారులు మిల్లు లో ని రికార్డులను పరిశీలించి ప్రభుత్వానికి అందించాల్సిన సిఎంఆర్ బియ్యం వివరాలను సేకరించినట్లు అధికారులు తెలిపారు. 15 వేల 7 94 టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందించాల్సి ఉండగా కేవలం 1270 టన్నుల బియ్యం మాత్రమే అందించారని ఇంకా 14వేల 524 టన్నుల ధాన్యానికి సంబంధించిన బియ్యం ప్రభుత్వానికి అందించాల్సి ఉందని ఈ విషయంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. తనిఖీల లో జిల్లా సివిల్ సప్లై అధికారి మోహన్ బాబు, డిఎం రాములు, హుజూర్నగర్, కోదాడ, డిటిసిఎస్ అధికారులు రాజశేఖర్ , రామ్ రెడ్డి, గరిడేపల్లి మండల తాసిల్దార్ కవితా రెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రైతు రుణమాఫీ నిర్ణయాన్ని హర్షం వ్యక్తం చేస్తూ మంత్రివర్గ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మాజీమంత్రి వర్యులు,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారు,పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారు, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి గారు, డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్

కామ్రేడ్ ఎల్లన్నకు విప్లవ జోహార్లు

హుజూర్నగర్ నియోజకవర్గ సిపిఐ ఎం ఎల్ .కన్వీనర్ వాసపల్లయ్య ఆధ్వర్యంలో

నేరేడు చర్ల 23 /నిజం చెపుతాం న్యూస్:

ప్రజాయుద్ధ పోరుకెరటం కామ్రేడ్ ఎల్లన్న బూటకపు ఎన్కౌంటర్ను నిరసిస్తూ ఈరోజు ఉత్తం పద్మావతి నగర్ ఎల్లన్న ఫోటోకు పూలమాలవేసి సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాస్ లైన్ హుజూర్నగర్ నియోజకవర్గం కార్యదర్శి వాసపల్లయ్య మాట్లాడుతూ కామ్రేడ్ ఎల్లన్న చిన్నతనం నుండి ఎర్ర జెండా పట్టి ప్రజల కోసం ప్రజాయుద్ధ పంథా ప్రజా పంథాలో సుదీర్ఘ కాలం ప్రయాణం సాగించి పేద ప్రజల గుండెచప్పుడుగా మారి ఇల్లందు ప్రాంతంలో అనేకమంది నిలువ నీడలేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పోడు భూములు ఇప్పించి గుడిసె గుడిసెపై ఎర్రజెండాను ఎగరవేసి ఇల్లందు ప్రాంతాన్ని విప్లవ విముక్తి ప్రాంతంగా ఏర్పాటు చేయడంలో ఎల్లన్న పాత్ర అనిర్వచనీయమైనది ఎల్లన్న నేటికీ ప్రజల గుండెల్లో చెరగని మహోన్నత విప్లవకారుడుగా ముద్ర వేసుకొని నేటి తరానికి నిలువెత్తు నిదర్శనంగా మారాడు ఆనాటి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటాడి వెంటాడి బూటకపు బూటకపు ఎన్కౌంటర్ చేసి విలువైన ప్రాణాలను ప్రాణాలను బలి గొన్నది కామ్రేడ్ ఎల్లన్న స్ఫూర్తితో హుజూర్నగర్ నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తామని అన్నార ఈ కార్యక్రమంలో పార్టీ ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ పి వై ఎల్ జిల్లా నాయకుడు వాస కరుణాకర ,పి ఓ డబ్ల్యు అధ్యక్షులు లక్ష్మీ, ఉపాధ్యక్షులు నాగమణి, శ్యామల పావని,దేవయ్య, మాలాంబి జానీ బేగం ఫాతిమా, కృష్ణమ్మ, అంకం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేత

గరిడేపల్లి జూన్ 23 (నిజం చెబుతాం)వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేసిన శ్రీ వారి సేవకులు.ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెంకట్రాంపురం గ్రామానికి చెందిన కుర్ర సౌమీక గత నెల 29 వ తేదీన గోపాలపురం దగ్గర యాక్సిడెంట్ కి గురై తన తండ్రిని,చెల్లిని కోల్పోయి తను నిమ్స్ హాస్పిటల్ లో ప్రాణప్రాయ స్థితిలో ఉంది అని తెలుసుకొని మనుసు చెలించిపోయి తన వైద్య ఖర్చుల నిమిత్తం శ్రీవారి సేవకులు సభ్యులు 16 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివాలయ పురోహితులు కొంపెల్లి కృష్ణశాస్త్రి మరియు శ్రీ వారి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

కాల్వ పల్లి గ్రామంలో దేవతామూర్తుల ప్రథమ వార్షికోత్సవం

గరిడేపల్లి జూన్ 23 (నిజం చెబుతాం) శ్రీ శీతల పరమేశ్వరి మరియు శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమము గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. ఆదివారం నిర్వహించిన ఈ వార్షికోత్సవ పూజా కార్యక్రమాల్లో భాగంగా ఉదయం సుప్రభాత సేవ, విఘ్నేశ్వర పూజ, స్వామివారికి పురుష సూక్తంతో పంచామృత అభిషేకము, వెయ్యి 1008 జలబిందెలతో బొడ్రాయికి ఘటాభిషేకం, విశేష అర్చన అలంకరణ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో మహిళలు బిందెలతో నీళ్లు తీసుకువచ్చి బొడ్రాయికి నీళ్ళు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారికి నీరాజనం మంత్రపుష్పము తీర్థ ప్రసాద విని యోగం నిర్వహించడం జరిగినది. ఇట్టి పూజా కార్యక్రమాలు గ్రామ పురోహితులు ద్రోణ సుబ్రహ్మణ్యేశ్వర శర్మ, రాయప్రోలు శ్రీరామయ్య శర్మ, దేవ మంగళశర్మ, దివాకర్ శర్మ, యోగేంద్ర చార్యులు నిర్వహించడం జరిగినది. అనంతరం సామూహిక అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తజనం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంబేద్కర్ యూత్ నూతన కమిటీ ఎన్నిక

గరిడేపల్లి జూన్ 23 (నిజం చెపుతాం) గరిడేపల్లి మండల లోని పోనుగోడు గ్రామములో అంబేద్కర్ యూత్ నూతన కమిటీని ఏకీగ్రీవంగా ఎన్నుకున్నట్టు అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు తెలియజేశారు. నూతన కమిటీ అధ్యక్షునిగా నందిపాటి నరేష్ ఉపాధ్యక్షుడు చిటికెల కిరణ్, కోశాధికారి లంకపల్లి రమేష్,ప్రధాన కార్యదర్శి ఒగ్గు మహేష్, సభ్యులుగా ఇరుగు అనిల్,కదురు మహేష్, చిలక మధు, ను ఎన్నుకున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా నందీపాటి నరేష్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకునందుకు అంబేద్కర్ యూత్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందిపాటి మల్లయ్య, నందీపాటి సాంబ్రూట్, నందిపాటి కళ్యాణ్, కుర్రి వెంకన్న, అప్పికట్ల అశోక్, పంగా గోపి,చిలక పిచ్చయ్య,చిలక జానయ్య, వెంకటయ్య, జానకిరాములు, ప్రభు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్ లో ఒక లక్ష 70 వేల రూపాయలు పోగొట్టుకున్న ఆటోమొబైల్ షాప్ వ్యాపారి రాగిని గోపాల్ రెడ్డి

నేరేడు చర్ల 23(నిజం చెపుతాం న్యూస్):

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో మరో భారీ సైబర్ క్రైమ్ చోటుచేసుకుంది. ఆటోమొబైల్ వ్యాపారం చేసుకునే రాగిరెడ్డి గోపా ల్ రెడ్డి 1,70, 000 తస్కరించాడు సైబర్ నేరగాడు.సైబర్ కేటుగాడు శనివారం సదరు వ్యాపారికి వీడియో కాల్ ఫోన్ చేసి జియో కస్టమర్ కేర్ నుంచి ఫోన్ చేస్తున్నానని నమ్మబలికి వ్యాపారి ఫోన్ ని హ్యాక్ చేసి అతని పాస్వర్డ్ ని తెలుసుకొని కొద్దికాలం వ్యవధిలోనే వ్యాపార ఎకౌంటు నుంచి 1,50,000 రూపాయల ను, పర్సనల్ అకౌంట్ నుంచి నుంచి 20 వేల వందల రూపాయలు పురస్కరించడంతో ఆలస్యం మెసేజ్ చూసితెలుసుకున్న సదురు వ్యాపారి స్థానిక పోలీస్ స్ టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెళ్ళగా వారి సూచన మేరకు సబర్ క్రైమ్ ఫిర్యాదు నెంబర్ 1930 కు కాల్ చే శారు.గతంలోనూ నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో బ్యాంకుల నుండి ఫోన్ చేస్తున్నామని, ఇతర వ్యాపారాల నుండి ఫోన్ చేస్తున్నామని ఓటీపీ నెంబర్లు అడిగి మరి డ బ్బు పురస్కరించిన సంఘటన జరగగా ఇప్పుడు జరిగిన సైబర్ క్రైమ్ ఎందుకంటే పెద్దదిగా భావిస్తున్నా రు.అపరిచిత ఫోన్ కాల్స్, వాట్సప్ మెసేజ్ లను నమ్మవద్దని పలు హెచ్చరికలు వస్తున్నప్పటికీ ఏదో ఒక సందర్భంలో ఇలా జరుగుతు ఉండడంతో వినియోగదారులు ఎత్తుతున్నారు.

ఆసియా చెస్ ఛాంపియన్ అండర్ టెన్ మేకల అభినవ్ 34వ జయంతి

కోదాడ,జూన్23(నిజం చెపుదాం))

ఆసియా చెస్ ఛాంపియన్ అండర్ (టెన్) ప్రపంచ యూత్ చెస్ట్ ఫెస్టివల్ మేకల అభినవ్ 34వ జయంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ నందు ఉన్న అభినవ్ విగ్రహానికి వారి తల్లిదండ్రులు మేకల అరుణ వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులర్పించారు. అభినవ్ జయంతి వేడుకలలో (టిపిసిసి) డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ డిసిసి ఉపాధ్యక్షులు పారా సీతయ్య, బిజెపి కోదాడ నియోజకవర్గ కో కన్వీనర్, బొలిశెట్టి. కృష్ణయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, నాలుగో వార్డ్ కౌన్సిలర్ సామినేని రమేష్, డాక్టర్ బ్రహ్మం, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల నుండి- దూపాడు వరకు డబల్ రోడ్డు 26 కోట్ల రూపాయలతో శాంక్షన్

- భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి
- ఆర్ అండ్ బి .అధికారులతో సమీక్ష సమావేశం.

సూర్యాపేట జిల్లా నేరేడు చర్ల 23(నిజం చెపుతాం న్యూస్)

హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోదాడ ఎమ్మెల్యే శ్రీమతి పద్మావతి కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో ఆర్‌అండ్‌బి శాఖ పనులను సీఈ (ఆర్‌అండ్‌బి) మోహన్‌నాయక్, రాజేశ్వర్ రెడ్డి, %జజు% (భవనాలు) , %=ఉదీ% అధికారులతో కలిసి సమీక్షించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులన్నీ,19 జూన్ న శంఖుస్థాపన చేసిన %=ఉదీ% పనులు, నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని సూచించారు.నేరేడుచర్ల నుండి దూపాడు వరకు డబుల్ రోడ్డు (రూ. 26 కోట్లు).అలాగే కొత్తగా ఏర్పడిన పాలకీడు,మండలాల్లో ఈ మధ్య మంజూరు చేయించిన తహశీల్దార్, ఎంపీడీఓ, పోలీస్ స్టేషన్ల కార్యాలయ భవనాలను వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని హుజూర్‌నగర్, కోదాడ ఎమ్మెల్యేలు సూచించారు.

నిజం చెపుతా (బాపట్ల)గత ప్రభుత్వంలో ప్రజావేదిక అక్రమ కట్టడం అని కూల్చివేసినప్పుడు జగన్మోహన్ రెడ్డి చట్టం తన పని తాను చేసుకుపోతుంది అనే వేదాంతం వల్లించారు కదా ఇప్పుడు అదే పని అక్రమ కట్టడాలు పర్మిషన్ లేకుండా మీరు చేసినవి ప్రభుత్వం తన పని తాను చేసుకో పోతుంటే కక్ష సాధింపులు అని మాటలు గుర్తుకు వస్తున్నాయా, గతంలో బాపట్ల డిపోకు చెందిన స్థలాన్ని డిపో మేనేజర్ మార్పించటం ఇవన్నీ ప్రజలు మర్చి పోయారు అని అనుకుంటే మీ అవివేకం, కక్ష సాధింపులు వద్దు ,బాధ్యతతో ప్రజలు మనకు అవకాశం ఇచ్చారు అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కొనసాగుదాం అని మా నాయకుడు చెప్పారు, చంద్రబాబు గారు అన్నట్టు మొదటి సంతకం మెగా డిఎస్సి పై పెట్టారు అవ్వ తాతల పెన్షన్ విషయంలో మీరు ఎన్ని రాజకీయాలు చేశారో మీ అంతరాత్మకే తెలుసు ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పెన్షన్లు ఇవ్వమని మేము అంటే వాళ్ళని చాలా ఇబ్బందికి గురి చేస్తే అది గమనించిన అవ్వ తాతలుమీకు తగిన గుణపాఠం ఓటు అనే ఆయుధంతో చెప్పారు మా నాయకుడు అన్నట్లు పెన్షన్ పెంపు 4000 గతంలో ప్రతినెల 1000 చొప్పున మూడు నెలలకి కలిపి 3000 మొత్తంగా ఒకటో తారీకు 7000 ఇస్తామని బాపట్ల పార్లమెంట్ మహిళా కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్ తెలిపారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

వర్షం కోసం రైతన్న ఎదురుచూపులు

పెన్ పహాడ్ ప్రతినిధి జూన్ 23 నిజం చెప్తాం

వర్షాల కోసం మళ్లీ ఎదురు చూసే రోజులు వచ్చాయి. వానకాలం ప్రారంభమైనా.. నైరుతి రుతుపవనాలు ముందుగానే వచ్చినా.. ఆకాశంలో మేఘాలు రోజూ దట్టంగా కమ్ముకుంటున్నా వాన జాడ మాత్రం కానరావడం లేదు. మృగశిర కార్తెకు ముందు మూడు రోజుల పాటు అక్కడక్కడా చిరుజల్లులతో కురిసినా ఆ తర్వాత మళ్లీ కురవలేదు. అసలైన తొలకరి పలకరింపు కోసం అన్నదాతలు ఆశగా ఆకాశం వైపు చూడాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో విత్తనాలు వేయాలా..? వద్దా..? అసలు వర్షాలు కురుస్తాయా..? కురవవా..? అనే ఆందోళన రైతుల్లో నెలకొన్నది. మృగశిర కార్తె తర్వాత వ్యవసాయ పనులను మొదలు పెట్టుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్తె నుంచి తొలకరి వర్షాలు సమృద్ధిగా కురిసేవి. కానీ, ఈ కార్తెకు ముందు జిల్లా వాప్తంగా చిరు జల్లు లు పడగా, ఆ తర్వాత ముఖం చాటేశాయి. వారం రోజులుగా రోజూ మేఘాలు కమ్ముకొస్తున్నాయి. ఉరుములు, మెరుపులు రైతుల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి. అయితే, అంతలోనే గాలులు వీస్తుండడంతో మేఘాలు తేలిపోతున్నా యి. రోజూ ఇదే పరిస్థితి ఉంటున్నది. వర్షాలు కురుస్తాయని ఆకాశం వైపు ఎదురు చూడడం, అంతలో నే మేఘాలు మాయమవు తుండడంతో రైతులు నిరాశ చెందుతున్నారు. నైరుతి రుతు పవనాల రాకతో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతుండ డంతో ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. ఒకటి రెండు భారీ వర్షాలు కురవగానే విత్తనాలు వేయాలని

చూస్తున్నారు. కాగా, అక్కడక్కడ కురిసిన చిరు జల్లులతో దుకులు సిద్ధం చేసుకుంటుండగా, మరికొన్ని చోట్ల విత్తనాలు వేశారు. చాలా ప్రాంతాల్లో ఇప్పటికీ దుకులు కూడా దున్నలేదు.

విత్తనం వేయాలా..? వద్దా.. అయోమయంలో రైతన్నా?

కొన్ని ప్రాంతాల్లో దుక్కులు దున్నిన రైతులు విత్తనం వేయాలంటే వెనకాముందు పుతున్నారు. విత్తనం వేసిన తర్వాత వర్షాలు కురవక పోతే మొలకలు రాక మట్టిలోనే విత్తనం మురిగి పోతుందని ఆందోళన చెందుతున్నారు. వర్షాలు లేకపోవడంతో ఎండల తీవ్రత ఎకువగానే ఉంది. దీంతో చాలా మంది రైతులు విత్తనం వేయడానికి వెనుకడుగు వేస్తున్నారు. ముఖ్యంగా పత్తి, మినుము, పెసర, కంది వంటి ఆరుతడి పంటలు సాగు చేసే రైతులు ఆచితూచి అడుగులేస్తు న్నారు.

విత్తనం వేసిన తర్వాత సకాలంలో వర్షాలు కురవకపోతే వేసిన విత్తనం నష్టపోవాల్సి వస్తుందని భావిస్తున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నీళ్లు లేక వెలవెల బోయింది. ఈ వానకాలం పంటకు వర్షాలు పడితే తప్పా సాగునీరు ఇచ్చే అవకాశం ఏ మాత్రం కనిపించడం లేదు. దీనికి తోడు చెరువు లు, కుంటలు, బోర్లు కూడ ఎండి పోయాయి.

ప్రజాభీష్టం దైవానుగ్రహంతో అభివృద్ధికి శ్రీకారం

రామలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణం సుందరంగా తీర్చిదిద్దుతాం

రామలింగేశ్వర స్వామి గుడి మెట్ల మార్గం, ఘాట్ రోడ్డు పరిశీలించిన జీవీ, మక్కెన, మున్సిపల్ కమిషనర్

వినుకొండ జూన్ 23 (నిజం చెపుతాం) ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు వినుకొండ కొంగు బంగారం రామలింగేశ్వర స్వామి వారి ఆలయాన్ని అత్యంత శోభాయమానంగా నిర్మాణం పూర్తి చేస్తామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తోన్న ఆ పనులన్నీ పూర్తిచేసి సకల వసతులతో అందరికీ స్వామి దర్శన భాగ్యం కలిగేలా చేస్తామని హామీ ఇచ్చారు. వినుకొండ కొండపై ఉన్న గంగా పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయ మెట్ల మార్గాన్ని, ఘాట్‌రోడ్‌ను అధికారులతో కలిసి ఆదివారం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పరిశీలించారు. ఇంజినీర్లతో కలిసి మెట్ల మార్గంతో పాటు ఘాట్‌రోడ్ పరిశీలించారు. మెట్లమార్గం పునరుద్ధరణకు చేపట్టాల్సిన పనులపై అధికారులతో చర్చించారు. ముందుగా వరసిద్ధి వినాయకస్వామి వద్ద జీవీ ఆంజనేయులు, లీలావతి దంపతులు, మల్లికార్జునరావుతో కలసి పూజలు నిర్వహించారు. పూజ అనంతరం మాట్లాడిన జీవీ పల్నాడు జిల్లాలో అనుకున్నరీతిలోనే ఏడుకు ఏడు అసెంబ్లీ సీట్లతో పాటు ఎంపీ స్థానాన్ని భారీ మెజార్టీలతో గెలిపించిన పల్నాడు ప్రజానీకానికి ధన్యవాదాలు తెలియజేశారు. తాను వినుకొండ నియోజకవర్గ ప్రజలందరి ఆశీస్సులతోనే 3వసారి శాసనసభ్యుడిగా గెలిచానని ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి గెలిపించడం మరిచిపోలేనని ప్రజలకు ఇచ్చిన ప్రతీ మాటా నెరవేర్చే దిశగానే ఒక్కొక్క అడుగు ముందుకెళ్తానన్నారు. తాను వినుకొండ నియోజకవర్గ శాసనసభ్యునిగా అసెంబ్లీలో ప్రమాణస్వీకారం మరుసటి రోజే లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో పూజలు, మొక్కుబడి చెల్లించి మెట్ల మార్గం పరిశీలనకు రావడమే అందుకు నిదర్శనమన్నారు. వరసిద్ధి

వినాయకస్వామి వద్ద పూజలు చేసిన తర్వాత ఎమ్మెల్యేగా మొదటిగా దైవ కార్యక్రమంతో ప్రజాపయోగ పనులు ప్రజాభీష్టానికి గౌరవంగా పనులు ప్రారంభ దిశగా ఈ శుభదినం అడుగు ముందుకు వేస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అయిదేళ్లు మెట్లమార్గం మూసివేసి భక్తులు వెళ్లేందుకు దారి లేకుండా చేశారన్నారు. కొండపైన బ్లాస్టింగ్ తర్వాత కూడా మెట్లమార్గం బాగు చేయకపోవడం దురదృష్టకారం, దారుణమన్నారు. ఆలయ అభివృద్ధి, మరమ్మతుల పనులపై ఏమాత్రం ఆలస్యం జరగదని భక్తుల కోరిక మేరకు ఆ పనుల కోసం ప్రత్యేక కమిటీ వేసి బాధ్యతలు అప్పగిస్తామన్నారు. రామలింగేశ్వరస్వామి గుడి కమిటీతోనే బలోపేతం చేసి అవసరమైతే భక్తుల విరాళాలతో పాటు తామంతా సాయం చేసి మెట్లమార్గం త్వరలోనే పూర్తయ్యేలా చూస్తామన్నారు. ఘాట్ రోడ్ కూడా ముఖ్యమంత్రి సహకారంతో పూర్తి చేస్తామన్నారు. కొండ పైకి తారురోడ్డుతో పాటు కొండపై రామలింగేశ్వరస్వామి గుడి నిర్మాణాన్నీ పూర్తి చేయాల్సి ఉందన్నారు.

ఆ విషయంలో స్థానిక శాసనసభ్యుడిగా అందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. తారురోడ్ వేయడానికి నిధులు సరిపోవని అధికారులు తన దృష్టికి తీసుకొచ్చారని, మళ్లీ అంచనాలు వేయించి తారురోడ్ వేయించడానికి అవసరమైన నిధులు తీసుకొస్తామన్నారు. ఘాట్‌రోడ్ నిర్మాణానికి ఇంకా ఏమేమి అవసరమో అంచనాలు వేయించి త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో ఈ ఘాట్‌రోడ్‌ను త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ భక్తుల కోరిక మేరకు మెట్ల మార్గాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు జీవీ ఆంజనేయులుతో కలిసి పూజ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఆ దారిలో వెళ్లి దేవుడిని దర్శించుకోవాలన్నది నాలుగేళ్లుగా భక్తుల కోరికని తన కోరిక కూడా అన్నారు. మెట్ల మార్గం ద్వారా ఎంతో మంది కొండపైన శివుడిని దర్శించుకుంటారని తెలిపారు. ఘాట్‌రోడ్ నిర్మించినప్పటికీ భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఈ మెట్ల మార్గాన్ని ఉంచాలని గతంలో తాను సూచించినా చెవిటివాడి ముందు శంఖం ఊదినట్లే అయిం దని.. జీవీ రాకతో ఇంతకాలానికి మళ్లీ మంచిరోజులు వచ్చాయన్నారు. ఆనాడు కమిటీ ఏర్పాటు చేసి ఘాట్‌రోడ్ నిర్మాణానికి జీవీ ఆంజనేయులు దంపతులే కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారని, మళ్లీ ఈనాడు ఆ కమిటీని పూర్తి స్థాయిలో వినియోగించుకుని ఆయన ఆధ్వర్యంలోనే పూర్తి చేస్తారన్నారు మక్కెన మల్లికార్జున రావు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కొణిజేటి నాగశ్రీను రాయల్, మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

కర్మఫలం నుంచి సైకో గ్యాంగ్‌లో ఎవరూ తప్పించుకునే అవకాశమే లేదు

ఎ.కొత్తపాలెంలో జెండా ఊపి తెదేపా శ్రేణుల తిరుపతి పాదయాత్ర ప్రారంభించిన జీవీ

వినుకొండ రూరల్ జూన్ 23(నిజం చెపుతాం) రాష్ట్రంలో అరాచక వైకాపా పతనం, ప్రభంజనం లాంటి విజయంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటవడం దేవుడి స్క్రిప్టే అన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఎక్కడ చేసిన కర్మ అక్కడే అనుభవించాలన్న పెద్దలమాట ఇప్పుడు వైకాపా , మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి విషయంలో నిరూపణ అవుతోందన్నారు. 2019-24 మధ్య అయిదేళ్ల పాటు వాళ్లు చేసిన పాపాలన్నింటికీ సరైన మూల్యం చెల్లించుకోవడం ఖాయమన్నారు జీవీ. వినుకొండ మండలం అందుగుల కొత్తపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేపట్టిన తిరుపతి పాదయాత్రను వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదివారం జెండా ఊపి ప్రారంభించారు. ఎన్నికల్లో కూటమి విజయం సాధించి, చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి, జీవీ ఆంజనేయులు మళ్లీ ఎమ్మెల్యే అయితే కాలినడకన తిరుపతి వచ్చి వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటామని వారంతా మొక్కుకున్నారు. కోరిన కోరికల నెరవేరడంతో పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. ఆ యాత్ర ప్రారంభం అనంతరం మాట్లాడిన జీవీ వైకాపా అయిదేళ్ల పాలనలో ఆలయాలు, అర్చకులపై సాగించిన దమనకాండ, అపచారాలు ఊరికే పోవన్నారు. చేసిన ప్రతి పాపం వడ్డీతో సహా వారి వెన్నంటే వస్తోందని, ఆ కర్మఫలం నుంచి సైకో గ్యాంగ్‌లో ఎవరూ తప్పించుకునే అవకాశమే లేదన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో మొదలు పెట్టి తెలుగుదేశం పార్టీ శ్రేణుల రక్తం చూస్తే, అయిదేళ్ల విధ్వంస పాలన సాగించిన జగన్ రెడ్డి కూటమి ప్రభుత్వం అక్రమకట్టడాలను కూల్చివేస్తుంటే పెడబొబ్బలు పెట్టడం ఆశ్చర్యంగా ఉందన్నారు. పైగా పార్టీ కార్యాలయాల పేరిట ఊరూరా ప్యాలెస్‌లు కట్టుకున్న జగన్ వాటిల్లో ఒక్కదానికైనా అనుమతులు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు జీవీ. ప్రజలు నుంచి కొట్టేసిన డబ్బుతో, ప్రభుత్వం నుంచి కొట్టేసిన భూముల్లో అడ్డగోలుగా రాజభవనాలు కట్టుకోవాలని చూడడం వారికే చెల్లిందని ఎద్దేవా చేశారు. తాడేపల్లి వద్ద కూల్చేసిన వైకాపా కార్యాలయం తరహాలోనే రాష్ట్రవ్యాప్తంగా అక్రమంగా ఆ పార్టీ నిర్మించిన భవంతుల పైనా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు జీవీ ఆంజనేయులు.

రాక్షసపాలన అంతం చూశారు..ఇక సుపరిపాలన చూస్తారు

వినుకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జీవీ దంపతుల పూజలు

వినుకొండ టౌన్ జూన్ 23 (నిజం చెపుతాం) అయిదేళ్ల ప్రార్థనలు ఫలించి వినుకొండ నియోజకవర్గం ప్రజలందరి సమస్యలు తీరే మంచిరోజులు వచ్చాయన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. నియోజకవర్గంలో బొల్లా బ్రహ్మనాయుడి రాక్షస పరిపాలనా చెరవీడడం, రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ భూస్థాపితంతో ఇంతకాలం ప్రజలు పడిన కష్టాలు, అనుభవించిన బాధలు పోయేలా ప్రజా ప్రభుత్వ పాలన సాగబోతోందన్నారాయన. వినుకొండ కొండమెట్ల వద్ద స్వయంభు శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఆదివారం జరిగిన పూర్ణాహుతి కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆయన సతీమణి లీలావతి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. 41 రోజులపాటు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా ఆదివారం లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో నిర్వహించిన అభిషేకం, ప్రత్యేక హోమంలో జీవీ దంపతులు, మక్కెన పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో వేదపండితులు, ఆలయ కమిటీ సభ్యులు వారికి స్వాగతం పలికారు. పూజల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. తర్వాత మాట్లాడిన ఎమ్మెల్యే జీవీ తనపై ఎంతో నమ్మకంతో మూడవసారి అద్భుతమైన మెజార్టీ తో గెలిపించిన వినుకొండ ప్రజానీకానికి పేరుపేరునా నమస్కారాలు, విశేషపూజల్లో పాల్గొనందుకు ఎంతో సంతోషిస్తున్నట్లు తెలిపారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో వినుకొండ ప్రాంతం దినదినాభివృద్ధి చెందాలని, మంచినీటి సమస్య పరిష్కారం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపా రు. ఏటా సమృద్ధి వానలతో రైతులకు మంచిపంటలు పండాలని, రైతుకూలీలు, కార్మికులు, అన్నివర్గాల ప్రజల సంతోషం కోసమే ఈ పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ప్రారంభించే ముందు లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని ఆ భగవంతుడితో పాటు ప్రజలు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. వినుకొండ ప్రాంత అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఇవాళ్టి నుంచే వినుకొండలో ఎమ్మెల్యేగా తన బాధ్యతలను చేపట్టినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ఎమ్మెల్యే జీవీ ఆధ్వర్యంలో గతంలో తలపెట్టిన కార్యక్రమాలన్నీ ఇకనైనా నిర్విఘ్నంగా సాగాలని భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి ఖ్యాతిని తెచ్చి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు నేతృత్వంలో ఈ నియోజకవర్గంలో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో జీవీకి తనతో పాటు జనసేన, బీజేపీ నాయకుల అండదండలు ఉంటాయని, ఆయన చేపట్టిన కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు. రైతులు, వ్యాపారులతో పాటు ప్రజలందరికీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు సంపూర్తిగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. త్వరలోనే ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుకు మరొక ఉన్నతమైన పదవి రావాలని దేవుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు మక్కెన మల్లికార్జున రావు.

జూలై 7 న వరంగల్ లో మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయండి.. ఎంఈఎఫ్. జాతీయ నేత బండారు శంకర్.

ధర్మవరం జూన్ 23 (నిజం చెపుతాం) జూలై 7న వరంగల్లో నిర్వహించబడే మాదిగల ఆత్మ గౌరవ ప్రవార్తను విజయవంతం చేయాలని ఎం ఈ ఎఫ్ జాతీయ నేత, అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో లక్షలాది మంది మాదిగలతో జూలై 7 న వరంగల్ లో " మాదిగల ఆత్మగౌరవ కవాతుకు పెద్ద ఎత్తున మాదిగలు తరలి రావాలని వారు పిలుపునిచ్చారు.ఎస్సీ వర్గీకరణ జరిగితేనే మాదిగల జీవితాల్లో మార్పు వస్తుందని,మాదిగలకు విద్య, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.2024 ఫిబ్రవరి 6,7,8 తేదీల్లో సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణపైన విచారణ జరిగింది అని, త్వరలోనే ఎస్సీ వర్గీకరణపై అంతిమ తీర్పు రాబోతున్నది అని, తద్వారా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు కావడానికి వీలవుతుందని అన్నారు. ఛలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రచారం నిమిత్తం తాను ధర్మవరం పట్టణంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత కేశగాల్ల శ్రీనివాసులు, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాకేత్ మధు సూదన్, నేతలు కొండప్ప, కొడవండ్ల నారాయణ స్వామి, వెంకటేష్, లక్ష్మి నారాయణ, శేషు, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ 71 వ వర్ధంతి వేడుకలు. ..

ధర్మవరం జూలై 23 (నిజం చెపుతాం) స్థానిక పట్టణంలోని బిజెపి కార్యాలయంలో, అదేవిధంగా పట్టణంలోని 40 వార్డులను బిజెపి నాయకులు, కార్యకర్తలు, వార్డు ఇన్చార్జిలు ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ 71వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో శ్యాం ముఖర్జీ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, వక్తగా వేణుగోపాల్ హాజరు కావడం జరిగింది. తదుపరి వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన తొలి రోజులలో పడిన తప్పుడు అడుగులలో కాశ్మీర్ సమస్య ఒకటి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సాకే ఓబులేసు, జింక చంద్రశేఖర్, అసెంబ్లీ కన్వీనర్ గోపాల్ రెడ్డి, చేనేత సెల్ రాష్ట్ర సభ్యుడు గుండా పుల్లయ్య, శంకర, పుట్లూరు నరసింహులు, జిల్లా కార్తీక్, భక్తవత్సలం, నాగభూషణ, గట్టు నాగరాజు, గంజి నాగరాజు, చింత మంజునాథ్, మల్లికార్జున, మిరియాల అంజి, మహాలక్ష్మి, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలోనే నిజమైన సంతృప్తి ఉంది..

లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గూడూరు మోహన్ దాస్, రాజగోపాల్.

ధర్మవరం జూన్ 23 (నిజం చెపుతాం) పేద ప్రజలకు వైద్య సేవలు చేయడంలోనే ఎంతగానో సంతృప్తి సంతోషము ఉంటుందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు గూడూరు మోహన్ దాస్, కార్యదర్శి రాజగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ వారు ఉచిత కంటి చికిత్స శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు మోహన్ దాస్, రాజగోపాల్, కోశాధికారి వేణుగోపాలాచార్యులు మాట్లాడుతూ ఇప్పటివరకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాదాపుగా 50వేల మందికి పైగా కంటి ఆపరేషన్లు చేయించడంతోపాటు ఉచితంగా కంటి అద్దాలను కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా బీపీ, షుగర్ ఉన్నవారికి కూడా చికిత్సలు చేసి, షుగర్ కంట్రోల్ గా ఉన్న వారికి కూడా ఆపరేషన్లు చేయడం జరిగిందన్నారు. ఈ శిబిరాలు దాతల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా నేటి క్యాంపు దాతగా కీర్తిశేషులు కాచర్ల హనుమంతు జ్ఞాపకార్థం వీరి కుమారుడు కాచర్ల నాగరాజు వ్యవహరించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలను తెలియజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా లయన్స్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు పిట్టా వెంకటస్వామి నేతృత్వములో ఈ శిబిరాలు నిర్వహించడం మాకెంతో సంతోషాన్ని కలిగిస్తుందని తెలిపారు. అనంతరం క్యాంపు దాతలు క్లబ్బు వారు ఘనంగా సత్కరించారు. ఈ శిబిరంలో 85 మంది కంటి రోగులు రాగా అందులో 50 మందిని కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరందరికీ ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ శిబిర నిర్వహణకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందిస్తూ, ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారందరికీ కూడా పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేటికల కుళ్లాయప్ప, సాగా సురేష్, రాధాకృష్ణ, ఉట్టి శివప్రసాద్, కొత్తపాలెం కుమార్, చందా నాగరాజు, రమేష్ బాబు-ఫిజికల్ డైరెక్టర్, నాగేంద్ర- పిడి, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఆలయ అభివృద్ధి సంఘం చేస్తున్న కృషి అనన్యమైనవి..

తొగట వీర క్షత్రియ కుల గురువు శ్రీ దివ్య జ్ఞానానంద గిరి స్వామి, ఆర్డీవో వెంకటశివిరామిరెడ్డి.

ధర్మవరం జూన్ 23 (నిజం చెపుతాం) పట్టణంలోని తొగటవీధిలో గల శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం చేస్తున్న ఉచిత వైద్య చికిత్స శిబిరాలు అనన్యమైనవని, ఇటువంటి శిబిరాలు పేదలకు వరం లాగా మారడం ఒక అదృష్టం అని తొగట వీర క్షత్రియ కులగురువు శ్రీదివ్య జ్ఞానానంద గిరి స్వామి, ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి, జాతీయ చేనేత మహిళ నాయకురాలు సంకారపు జయశ్రీ, రిటైర్డ్ జిల్లా అంతత్వ నివారణ అధికారి డాక్టర్ నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ శిబిరం 100వ శిబిరములోకి అడుగుపెట్టడంతో అత్యంత వైభవంగా ఈ శిబిర వేడుకలను క్యాంపు చైర్మన్ దాసరి వెంకటేశ్వర్లు, (చిట్టి) ఆధ్వర్యంలో, ఆలయ కమిటీ నేతృత్వంలో నిర్వహించడం జరిగింది. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు బంధనాథం నారాయణస్వామి జ్ఞాపకార్థం వీరి ధర్మపత్ని లక్ష్మీదేవి వీరి కుమారుడు బంధనాథం వెంకటరమణ అండ్ బ్రదర్స్ వ్యవహరించడం జరిగింది. అదేవిధంగా సిబిరములోని వచ్చిన రోగులకు వైద్య చికిత్సలతో పాటు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను డాక్టర్ వివేక్ కుల్లయప్ప, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సాయి స్వరూప్, డాక్టర్ ఎం. సుబ్రహ్మణ్యం, డాక్టర్ డివి. జై దీప్ నేత, డాక్టర్ వినయ్ కుమార్ రోగులకు తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ జిల్లాలోనే ఇటువంటి శిబిరాలు ఎక్కడ లేవని, పేదలకు వైద్య చికిత్సలతో పాటు ఒక నెలకు సరిపడా మందులను ఇవ్వడం నిజంగా గర్వించదగ్గ సంతోషించదగ్గ విషయం అని తెలుపుతూ ఆలయ కమిటీ వారిని అభినందించారు. అంతేకాకుండా గత కొన్ని సంవత్సరాలుగా 150 మందికి ఒక్కొక్కరికి 200 రూపాయలు చొప్పున పెన్షన్ దాతల సహాయ సహకారములతో ఇవ్వడం అనేది మరుపురాని దని తెలిపారు. క్యాంపు చైర్మన్ డివి. వెంకటేశుల(చిట్టి) మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వైద్య సేవలతో పాటు పెన్షన్ లాంటి కార్యక్రమాన్ని కూడా దాతల సహాయ సహకారంతో నిర్వహించడం మాకెంతో సంతృప్తిని, సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాలుగా 25 మంది దాతలు ఈ శిబిరానికి తమ చేయూతనిచ్చి విరాళాలు ఇవ్వడం తాము వారి రుణమును తీర్చికోలేనిదని తెలిపారు. కేవలం పేదలకు వైద్యం ఎంతో ముఖ్యమైనదని, అటువంటిది శాంత కళా చౌడేశ్వరి దేవి ఆశీస్సులతో, దాతల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం ఆగస్టు 4వ తేదీన అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా 25 మందికి 2000 రూపాయలు చొప్పున చదువులో ప్రతిభ కనపరిచిన వారందరికీ ప్రోత్సాహక నగదు బహుమతులను కూడా ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. డాక్టర్ వినయ్ కుమార్ తోపాటు ఆలయ కమిటీ సభ్యులు రోగులకు ఒక నెలకు సరిపడు మందులను కూడా వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆలయ కమిటీ వారు కుల గురువు శ్రీ దివ్య జ్ఞానానంద గిరి స్వామిని, ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డిని, 25 మంది దాతలను, శిబిరంలో సహాయ సహకారాలందించిన 11 మందిని శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో 275 మందికి వైద్యుల చేత వైద్య చికిత్సలతో పాటు దాతల చేతులు మీదుగా ఒక నెలకు సరిపడు మందులను కూడా పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షుడు గడ్డం పార్థసారథి, ఆలయ కమిటీ సిరివెళ్ల రాధాకృష్ణ, బండి నాగరాజు, బండి ఆంజనేయులు, మేకల శివయ్య, కాచర్ల నారాయణస్వామి, వేల్పుల వెంకటేష్, పెద్దకోట్ల విజయ్ ,పెద్దకోట్ల భాస్కర్, చందా జయ చంద్ర, ఆదినారాయణ, పాల్గొన్నారు.

ఆలయాల ఈవోలను బదిలీ చేయాలని మంత్రిని కోరిన పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 23,(నిజం న్యూస్)ఉప్పల్ నియోజకవర్గంలోని ఆలయాల్లో ఏళ్ల తరబడి ఈవోలుగా కొనసాగుతున్న వారిని వెంటనే బదిలీ చేయాలని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి కోరారు.రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ గారిని పరమేశ్వర్ రెడ్డి కలిసి ఈవోల పని తీరు, బదిలీల గురించి వివరించారు.నియోజకవర్గంలోని ఆలయాలలో ఈవోలు ఏళ్ల తరబడి కొనసాగుతున్నట్టుగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కొత్తవారికి అవకాశం ఇవ్వకుండా పాతుకపోయారని గుర్తు చేశారు. ఈ విధంగా ఉండటంతో ఆలయాల వద్ద సరైన వాతావరణం లేకపోవడంతో భక్తులు సైతం ఇబ్బందులు పడుతున్నట్టుగా తెలిపారు. ఈ విధానానికి చెక్ పెట్టి కొత్తవారికి అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.పరమేశ్వర్ రెడ్డి వినతిపై మంత్రి కొండ సురేఖ గారు సానుకూలంగా స్పందించారు. వెంటనే ఈవోల బదిలీకి రంగం సిద్ధం చేయాలని సంబంధిత విభాగం అధికారులకు ఆదేశించారు,కార్యక్రమంలో పరమేశ్వర్ రెడ్డి తో పాటు మైనంపల్లి హనుమంతరావు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, భూపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

పూర్వ విదార్థుల ఆత్మీయ సమ్మేళనం

వెల్గటూర్ జూన్ 23 (నిజం చేపుతాం) వెల్గటూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 2004-05 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆటలాడుతూ...పాటలుపాడు తూ ఉల్లాసంగా గడిపారు.అనంతరం వారు చదువుకున్న రోజులను,జరిగిన ఆ పాతమధురాలను నెమరేసుకున్నారు.ఈ కార్యక్రమంలో 2004-2005 విద్యార్థులు,ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దాం

- ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 23,(నిజం న్యూస్)మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ కాచవాని సింగారం గ్రామంలో జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ కార్యక్రమం రాష్ట్ర ఓబీసీ మోర్చ కార్యవర్గ సభ్యులు బస్వా రాజు గౌడ్, బూత్ అధ్యక్షులు దినేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటి వారికి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.దేశంలో ఒకే పౌరసత్వం,కాశ్మీర్లో అవరోధంగా ఉన్న ఆర్టికల్ 370 రద్దు కోసం శ్యాం ప్రసాద్ ముఖర్జీ తీవ్రంగా కృషి చేశారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు శంకర్ ముదిరాజ్, పెద్ది స్నేహ, జితేందర్ గౌడ్,బస్వ మమత, రాజేష్,మల్లేష్ యాదవ్,సాయిరాం, తేజ సింగ్ తదితరులు పాల్గొన్నారు

చిలుకనగర్ లో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీబలిదాన దివస్

- డివిజన్ అధ్యక్షుడు గొనె శ్రీకాంత్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 23,(నిజం న్యూస్)బిజెపి చిలుకానగర్ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ గారి యొక్క జీవితం మన అందరికీ ప్రేరణ దాయులు జనసంఘ్ పార్టీ ని స్థాపించి దేశంలో కాంగ్రెస్ పార్టీ కీ ప్రత్యామ్నాయ శక్తిగా తయారు చేయాలనే లక్ష్యంతో పని చేస్తూ వారు మన పార్టీని స్థాపించడం జరిగింది. కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు చేయాలని ఒకే దేశంలో ఇద్దరు ప్రధానులు ఉండకూడదని చలో కాశ్మీర్ పేరిట ఉద్యమం నిర్వహించి కాశ్మీర్ లో జాతీయ పతాకాన్ని ఎగరవసే క్రమంలో వారు బలిదానం కావడం జరిగింది వారిని మనమందరం స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 'బలిధాన్ దివస్' సందర్భంగా చిలుకానగర్ డివిజన్ చౌరస్తాలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ బిజెపి సీనియర్ నాయకులు గోనె అంజయ్య ముదిరాజ్, తమ్మల రమేష్, ఓబిసి మోర్చ అధ్యక్షులు గొట్టిముక్కల ప్రదీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి స్వామి యాదవ్, భరత్ రెడ్డి, దళితమోర్చ అధ్యక్షులు దాసరి యాదగిరి, యువమోర్చ అధ్యక్షులు దప్పు దత్తసాయి, యువమోర్చ రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్, పారుపాటి రాంరెడ్డి, తిరుపతి సత్యనారాయణ యాదవ్, మడిపడిగే శ్రీనివాస్, కిసాన్ మోర్చ అధ్యక్షులు కావాలి నర్సింహ్మ, మైనార్టీ మోర్చ అధ్యక్షులు చోటేమియా, గిరిజన మోర్చ అధ్యక్షులు సుమన్ నాయక్, ఓర్సు శేఖర్, ఎక్కలదేవి నర్సింహ్మలు, నక్క కేశవులు, వాసు, మల్లేష్, దివిటి రామరాజ్, మైదం సిద్ధిరాజు, నిఖిల్, రాజు దితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 23, (నిజం న్యూస్) చిల్కానగర్ డివిజన్లోని ఇందిరా నగర్ లో %=o% 10 లక్షల 50 వేల వ్యయంతో సిసి రోడ్ పనులు ప్రారంభం చిల్కానగర్ డివిజన్లోని ఇందిరానగర్ కాలనీలో %=o% 10 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు పనులను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మరియు చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ శాసనసభ ఎలక్షన్ లో ఇచ్చిన ప్రతి మాటని నిలబెట్టుకుంటానని అందులోనే భాగమైన ఇందిరానగర్ కాలనీలోని సిసి రోడ్డుని ఆదివారం ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఇందిరానగర్ లో అన్ని వీధుల్లో పాత మంచినీటి పైప్ లైన్ తొలగించి కొత్త మంచినీటి పైపులైన్ వేసుకోవడం జరిగిందని, ఇంకా స్వివరగే లైన్లు సిసి రోడ్లు వేసుకోవాల్సిన వీధులు ఉన్నాయని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో ఇప్పటివరకు సుమారు 70 కోట్ల రూపాయల నిధులు వెచ్చించి పనులు చేపట్టడం జరిగిందని ,ఇంకా చేయాల్సిన పనులు ఎన్నో ఉన్నాయని దశలవారీగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో చిలుక నగర్ డివిజన్ ని ఉప్పల్ నియోజకవర్గంలోనే నంబర్ వన్ డివిజన్ గా తీర్చి దిద్దుతామని కొనియాడారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, సీనియర్ నాయకులు, ఉద్యమ నాయకులు, మహిళ నాయకురాలు, ఇంద్రానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మహిళలు మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగి బదిలీ సర్వసాధారణం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ రఫీ.

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 23 (నిజం చెపుతాం)నారాయణపేట జిల్లా నర్వ పోలీస్ స్టేషన్ చెందిన ఏఎస్ఐ బాలకృష్ణ అటాచ్డ్ టు కోర్టు లైజనింగ్ ఆఫీసర్ గా 2 సంవత్సరాలు విధులు నిర్వర్తించి మహబూబ్నగర్ జిల్లా, మిడ్జిల్ పోలీస్ స్టేషన్ కి బదిలీపై వెళ్తున్న సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ , జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, జూనియర్ సివిల్ జడ్జిలు, పోలీసు అధికారులు ఏఎస్ఐ బాలకృష్ణని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ... పోలీసులకు, కోర్టుకు కేసుల విషయంలో వారధిలా పనిచేసి బదిలీపై వెళ్తున్నందున అన్ని రకాలుగా సహకరించినందుకు ఏ సైను అభినందించారు. ఉద్యోగ జీవితంలో ప్రతి ఒక్కరికి బదిలీలు సర్వసాధారణమని ఎక్కడ వెళ్లిన ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని జిల్లా జడ్జ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. పి లు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

బావసర క్షత్రియ సమాజం విద్యా సదస్సు

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 23 (నిజం. చెపుతాం) ఆదివారం నారాయణపేటలో భావసర క్షత్రియ సమాజం వారు విద్య సదస్సును నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఈ సదస్సులో సమాజం చెందిన విద్యార్థులకు పుస్తకాలు మరియు బ్యాగులు వితరణ కార్యక్రమని నారాయణపేట సమాజం తో పాటు హైదరాబాదు సమాజ పెద్దల సహకారంతో ఇక్కడ ఉన్న విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమేష్ కుమార్ జైత్ని విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు.సమాజంను ఉదేశించి సమాజ అభ్భిద్ధికి అందరూ కలసి కట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అంబాదాస్ సరోద్య, రమేష్ నింకర్, అంబదస్ ఘనతే, సురేష్,రఘువీర్,భరత్ పాల్గొన్నారు

చనిపోతుందనుకున్న బర్రెకు కొత్త ఊపిరి పోశారు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 23,(నిజం న్యూస్) సమయం రాత్రి 10.30 గంటలు అవుతుంది. ఘట్కేసర్ మండలం అవుశాపూర్ గ్రామంలో ఓ రైతు బర్రె పురిటినొప్పులతో తల్లడిల్లుతుంది. సుమారు నాలుగైదు గంటలుగా ఆ బర్రె పడుతున్న బాధను చూసిన రైతు స్థానిక జూనియర్ పశువుల డాక్టర్ డా. పద్మిని ని సంప్రదించారు. వెంటనే స్పందించిన డా. పద్మిని అక్కడికి చేరుకొని బర్రె ఉన్న పరిస్థితిని తనపై స్థాయి డాక్టర్ అయిన డీవీహెచ్ఓ డా. శంబూ లింగం కి సమాచారం ఇచ్చింది. డా. శంబూ లింగం కూడా అదే రాత్రి బర్రె వద్దకు చేరుకొని సుమారు గంటన్నర పాటు శ్రమించి బర్రెను ప్రాణాలతో కాపాడారు. అప్పటికే బర్రె కడుపులో ప్రాణాలు విడిచిన బర్రె దూడను బయటకు తీశారు. ప్రస్తుతం బర్రె క్షేమంగా ఉంది. వాళ్ళ డ్యూటీ వాళ్ళు చేశారని చాలా మంది అనుకోవచ్చు. కానీ అర్ధరాత్రి పురిటి నొప్పులతో ప్రభుత్వ దవాఖానకు వచ్చే మహిళలలను ఇక్కడ కాన్పు చేయలేము. మరేదైనా పెద్దాసుపత్రికి వెళ్ళండి అంటూ నిర్దాక్షిణ్యంగా వెల్లగొట్టే వైద్యులు మనకు చాలా సందర్భాలలో తారాస పడుతారు. ఈ ఇద్దరు పశువుల డాక్టర్ లు మాత్రం అర్ధరాత్రి అని చూడలేదు. పశువే కదా అని వదిలి వేయలేదు. ఓ మహిళ డాక్టర్ కూడా అదే రాత్రి రైతు బర్రె వద్దకే వచ్చి చనిపోతుంది ఆనుకున్న రూ.80 వేల ఖరీదైన బర్రెకు కొత్త ఊపిరి పోశారు. ఆ పాడి పశువే జీవనాదారమైన పేద రైతుకు అండగా నిలిచిన వైద్యుల శ్రమను గుర్తించి నా వంతు బాధ్యతగా ఆ ఇద్దరు డాక్టర్ లను ఆత్మీయంగా సత్కరించుకోవడం జరిగింది. ఆ మహిళా డాక్టరమ్మ బర్రె ప్రాణాలు కాపాడేందుకు పడుతున్న శ్రమ చెప్పనలివి కానిది . ప్రభుత్వం ఇలాంటి పశువుల డాక్టర్ల సేవలను గుర్తించాలని ఏనుగు సుదర్శన్ రెడ్డి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎంపీపీ ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు అన్నారు

స్ట్రీట్ వెండర్స్ కు విద్యుత్ మీటర్లు మంజూరు చేయించిన మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 23 (నిజం న్యూస్)మల్లాపూర్ డివిజన్ పరిధిలో రహదారు పై వ్యాపారం చేసే స్ట్రీట్ వెండర్స్ కు మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు విద్యుత్ మీటర్లు మంజూరు చేయించి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ విద్యుత్ కనెక్షన్లు లేక స్ట్రీట్ వెండర్స్ చాలాకాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీధి వ్యాపారులు మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు దృష్టికి తీసుకురావడంతో వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు తో సంప్రదించి వారికి విద్యుత్ మీటర్లు మంజూరయ్యేలా కృషి చేశారు. విద్యుత్ మీటర్లు మాజీ కౌన్సిలర్ ఆంజనేయులుకు స్ట్రీట్ వెండర్స్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. స్వీట్ వెండర్స్ కు విద్యుత్ మీటర్లు మంజూరు చేసిన విద్యుత్ శాఖ అధికారులకు ఆంజనేయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ముఖ్యమంత్రిని కలిసిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 23 (నిజం చెపుతాం) నారాయణపేట జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు ఆదేశించారు. ఆదివారం నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హైదరాబాదులోని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు.

రైతులకు రుణమాఫీ చారిత్రక నిర్ణయం

- కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎండి గౌస్.

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 23 (నిజం చెపుతాం)రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం మంత్రివర్గ సమావేశమై రాష్ట్ర చరిత్ర లో ఏక కాలంలో 2లక్షల రూపాయల రైతు రుణ మాఫీ కి నిర్ణయం తీసుకోవడం చారిత్రక నిర్ణయమన్నారు.శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎండి గౌస్ మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేస్తామని 2022 డిసెంబర్ లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు రైతులకు ఏక కాలంలో 2లక్షల రుణమాఫీ పై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంనిర్ణయం తీసుకుందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15లోపు రైతు రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. ఎన్ని ఆర్థిక అవంతరాలు వచ్చిన అన్నింటిని అదిగమించి 31వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇంతటి చారిత్రక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు మంత్రివర్యులకు జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున, రైతుల పక్షాన వారికి ధన్యవాదలు తెలిపారు. రైతు రుణమాఫీ చేయడం ఒక్క కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక్కటేనన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలుఇప్పటికే కొన్ని ప్రారంభిచడం జరిగిందని, మిగతావి కూడా త్వరలో అమలు చేస్తామన్నారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు శివారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైర్మన్ సరాఫ్ నాగరాజు, పట్టణ అధ్యక్షులు ఎండి సలీం, కార్మిక కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బోయ. శరణప్ప, మాజీ కౌన్సిలర్లు బోయ రమేష్,ఆలేనుర్ వినోద్, మారుతీ, మాజీ ఎంపిటిసి శంకర్, వెంకటప్ప, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ లో ఉచిత ధ్యాన ఆత్మ జ్ఞాన శిక్షణ శిబిరం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 23, (నిజం చెబుతాం):-నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం, కిసాన్ గంజ్ లో ఆదివారం ఉచిత ధ్యాన ఆత్మ జ్ఞాన శిక్షణ శిబిరం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రహ్మర్షష్ట విద్య తటవార్తి రాజ్యలక్ష్మి భీమవరం హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ. ధ్యానం వల్ల ఆరోగ్యము, మనశ్శాంతి, ఆత్మ జ్ఞానం పొందవచ్చని వారన్నారు. ధ్యానం చేసి శాఖాహారం భుజించాలని ఆమె అన్నారు.

నో ప్రాఫిట్ నో లాస్ కింద నోట్ బుక్స్ అమ్మాలి: టీజీవిపి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 23, (నిజం చెబుతాం):-నిజామాబాద్ జిల్లా కేంద్రం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భానుచందర్ ఆధ్వర్యంలో ఆదివారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోర్టు ఆర్డర్ ప్రకారం నో ప్రాఫిట్ నో లాస్ కింద నోట్స్ బుక్స్ స్కూల్లో అమ్మవచ్చని కోర్టు ఆర్డర్ ఇవ్వడం జరిగిందన్నారు. ట్రాస్మా సంఘం వారు విద్యార్థి సంఘాలపరై కేసులు పెడతామని బెదిరింపు కాల్స్ చేస్తున్నారని అన్నారు.

శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ త్యాగం మరువలేనిది: ఎమ్మెల్యే

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 23, (నిజం చెబుతాం):-దేశం కోసం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగం మరువలేనిదని అర్జున్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పేర్కొన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 'ఒకే ప్రధాని.. ఒకే జెండా ఒకే చట్టం' అనే నినాదంతో జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ దేశం కోసం ప్రాణాలర్పించారని గుర్తు చేశారు.

త్రివేణి పాఠశాల విద్యార్థిని.భవ్య శ్రీ.జాతీయ స్థాయికి ఎంపిక

భద్రాచలం జూన్ 23 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని త్రివేణి పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని పారేల్లి భవ్యశ్రీ పదవ తరగతి ఇన్స్పైర్ మనక్ సైన్స్ ఎగ్జిబిషన్ యందు జాతీయస్థాయికి ఎంపికైనది. ఇన్స్పైరీ మనక్ 2022- 23 సంవత్సరానికి గాను జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్లో రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎంపిక అవ్వడం జరిగింది. ఈ విద్యార్థిని పారెల్లి భవ్య శ్రీ 2023-24 సంవత్సరంలో త్రివేణి పాఠశాలలో పదో తరగతి 10 జిపిఏ సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఒకే సంవత్సరం రెండు విజయాలను సొంతం చేసుకున్న భవ్యశ్రీ ని త్రివేణి పాఠశాల అధ్యాపక బృందం ఆదివారం నాడు పాఠశాల ఆవరణలో సత్కరిచ్చి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జంగాల మంజుల మాట్లాడుతూ భవ్యశ్రీ సాధించిన ఈ విజయంతో భద్రాచలంత్రివేణి పాఠశాల కీర్తి రాష్ట్ర స్థాయి నుంచి జాతీయస్థాయికి వెళ్లిందని హర్షం వ్యక్తం చేశారు.అదే విధంగా త్రివేణి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అందరూ భవ్యశ్రీని స్ఫూర్తిదాయకంగా తీసుకొని భద్రాచలం త్రివేణి పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు, భద్రాచలం పట్టణానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చే విధంగా కష్టపడి ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో బాబురావు , వైస్ ప్రిన్సిపాల్ విమలాదేవి ,అకాడమీ ఇన్చార్జి నరేష్, క్యాంపస్ ఇన్చార్జి సందీప్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు భవ్యశ్రీ కి శుభాభినందనలు తెలియజేశారు. అదే విధంగా భవ్యశ్రీ కి గైడ్ టీచర్స్ గా వ్యవహరించిన నాగలక్ష్మి మరియు వాణి మేడం లకు ధన్యవాదాలు తెలియజేశారు. మరియు భవ్యశ్రీతల్లితండ్రులైన శ్రీనివాస్ సునీతలను అభినందించారు.

లొంగిపోయిన మావోయిస్టు మోస్ట్ వాంటెడ్ ,బిచ్చు

భద్రాచలం జూన్ 23 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చత్తీస్ ఘడ్ మహారాష్ట్రలో మావోయిస్టు లకు మరో ఎదురుదెబ్బ తగిలింది. మోస్ట్ వాంటెడ్ గడ్చిరౌలి జిల్లా మావోయిస్టు ఉద్యమ ఇన్చార్జ్ గిరిధర్ తుమ్రెట్టి అలియాస్ బిచ్చు ఈరోజు డిప్యూటీ సీఎం, పోలీస్ అధికారుల సమక్షం లో లొంగిపోయాడు. బిచ్చు భార్య సంగీత అలియాస్ లలిత కూడా లొంగి పోయింది. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షం లో లొంగిపోయారు.బిచ్చు లొంగుబాటుతో గడ్చిరౌలి జిల్లాతో పాటు మధ్య భారత్‌లోని మావోయిస్టు ఉద్యమానికి కోలుకోలేని ఎదురుదెబ్బ తగిలినట్ట యిందని పోలీసులు భావిస్తున్నారు. కాగా గిరిధర్ తుమ్రెట్టి 86 ఎన్‌కౌంటర్లు, 15 కాల్పుల ఘటనలో క్రియాశీలక పాత్ర పోషించాడు. బిచ్చుపై 25 లక్షల రూపాయల రివార్డు ఉంది. అనేక ప్రభుత్వ వ్యతిరేక ఘటనలో పాల్గొన్నందుకు 179 కేసులు ఉన్నాయి. 1996 నుంచి 2024 వరకు అనేక ఘటనల్లో వివిధ హోదాల్లో ప్రధాన సూత్రధా రిగా వ్యవహరించాడు.

నిరుపేదలకు కొండంత అండ నేస్తం

- నేస్తం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం.

బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత

భద్రాచలం జూన్ 23 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం విద్య, వైద్య రంగాల్లో నిరుపేదలకు కొండంత అండగా ఉంటూ ఆపన్న హస్తంగా ఆర్థిక సహాయం చేస్తూ నేస్తం చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ఆదివారంమొరంపల్లి బంజర గ్రామంలో నేస్తం వెల్ఫేర్.చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నెల్లెల వెంకన్న కుటుంబ సభ్యులకు 4 లక్షలు 44 వేల రూపాయల విలువగల చెక్కు పంపిణీ కార్యక్రమంలో ముందుగా ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ కొండారెడ్డి మాట్లాడుతూమొరంపల్లి బంజర గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నెల్లెల వెంకన్న గత మూడు సంవత్సరాల క్రితం తీవ్ర అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించేందుకు వాళ్ళ కుటుంబానికి అండగా నిలిచేందుకు నేస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సపోర్ట్ వెంకన్న ఫ్యామిలీ పేరుతో ఒక వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేసి దాతల సహకారంతో 3,16,000 వేల రూపాయల ఆర్థిక సాయం చేయడంతో వాటిని ట్రస్ట్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల క్రితం వడ్డీకి ఇచ్చి నేటికీ సుమారు 4,44,000 రావడం వలన ప్రస్తుతం ఇంటర్ చదువుతున్న వెంకన్న కుమార్తె హాసిక కు ఉపయోగంగా ఉంటుందని అన్నారు. ట్రస్ట్ సభ్యులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత తోపాటు పలువురు చెక్కును అందజేయడం జరిగింది,ఈ సందర్భంగా బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ మొరంపల్లి బంజర గ్రామంలో నేస్తం చారిటబుల్ ట్రస్ట్ ను చూసి మరొక రెండు చేయూత ట్రస్ట్, అంబేద్కర్ యూత్ ట్రస్ట్ లు ఏర్పాటుచేసి ఎంతో మంది నిరుపేదలకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తున్నారని ఆమె అన్నారు. సేవ గుణం కలిగిన వారు ట్రస్టులు నిర్వహించి నిరుపేద కుటుంబాల్లలో వెలుగును నింపుతు ముందుకెళ్తున్న తీరు అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కైపు రోశి రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ల రెడ్డి, ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండ రెడ్డి, స్థానిక జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం కే ఆదినారాయణ రిటైర్డ్ హెచ్ఎం కొంద్రు వెంకటేశ్వర్లరావు, మొరంపల్లి బంజర మాజీ సర్పంచ్ భూక్య దివ్యశ్రీ, గ్రామ పెద్దలు మేడిగం లక్ష్మీనారాయణ రెడ్డి, కైపు సుబ్బిరామిరెడ్డి, సారెడ్డి దామోదర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చేయూత ట్రస్టు చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ బి. కొండారెడ్డి , ట్రస్ట్ సభ్యులు జింకల రాంగోపాల్ రెడ్డి, ఐ వి రాజేష్, సోము రఘునాథరెడ్డి, కే. రమేష్ రెడ్డి, సంకా సురేష్, బాల నారాయణరెడ్డి, ఆవుల శివ నాగిరెడ్డి గ్రామస్తులు జక్కిరెడ్డి మల్లారెడ్డి,కే .నాగిరెడ్డి, గాదే నర్సిరెడ్డి ,మూల లక్ష్మిరెడ్డి,సాయి శ్రీను,యక్కటి శ్రీనివాసరెడ్డి, బిజ్జాం వెంకట రామిరెడ్డి,గంగుల చంద్రశేఖర్ రెడ్డి , మూల రామకృష్ణ రెడ్డి , మేడగం అంకిరెడ్డి,తమ్మినేని శ్రీను,ఆవుల నాగిరెడ్డి మరియు వెంకన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మొదటి వర్షానికి అతలాకుతలమైన చాకలిఐలమ్మ నగర్

- మణుగూరు మున్సిపాలిటీకి కూత వైట్ దూరంలో ఉండి నేటికి అభివృద్ధి నేర్చుకొని ఐలమ్మ నగర్

- మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యానికి బలి అవుతున్న చాకలి ఐలమ్మ నగర్

- ఒకటే దారి అది మునిగిపోతుంది వేరే దారిలేని ఐలమ్మ నగర్

జిల్లా ప్రతినిధి: జూన్ 23 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఐలమ్మ నగర్ నుండి చాపల మార్కెట్ కి బ్రిడ్జి నిర్మిస్తే వరద వచ్చిన సమస్య పూర్తిగా తీరుతుంది రాకపోకలకు అంతరాయం ఉండదు కులవృత్తి చేసే వారిపై ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం రజకులు అంటే ఎందుకు ఇంత చిన్నచూపు జిల్లాలోనే ఎక్కడా లేని విధంగా ఒకే చోట రజక కుటుంబాలు నివసిస్తున్న ఏకైక నగర్ చాకలిఐలమ్మ నగరే ఓట్ల కోసం వచ్చే నాయకులు మెప్పుకోసం వచ్చి అధికారులు తప్ప అభివృద్ధి చేసే నాధుడే కరువు మున్సిపాలిటీనందు రాపర్తి ధర్మన్న రజక సంఘ అధ్యక్షులు ఆధ్వర్యంలో రజకులందరూ కలిసి చాకలి ఐలమ్మ నగర్ కాలనీ ఏర్పాటు చేసుకొని నివసిస్తున్న. చాకలి ఐలమ్మ నగర్ నందు గత 30 సంవత్సరాలుగా 30 కుటుంబాలు పిల్లజల్లతో కలిసి ఇక్కడ నివసిస్తున్నారు.వీరందరూ కేవలం రజక వృత్తి పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు .మునిసిపాలిటీ అధికారులకు ప్రజా ప్రతినిధులు ఎందుకో చిన్న చూపుగా చూస్తున్నారు.మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం వలన ఈ ఐలమ్మ నగర్ నందు ఎటువంటి అభివృద్ధికి నోచుకోకుండా ఇలానే కుంటునబడిపోతుంది .మునిసిపాలిటీకి అతి దగ్గరలో ఉండి నేటికీ అభివృద్ధి లేక కనీసం వర్షం వస్తే దాటడానికి బ్రిడ్జి సౌకర్యం లేని దుర్భర పరిస్థితిలో ఇక్కడ జీవనం సాగిస్తున్నారు ఈ రజకులు..వర్షాకాలం వస్తే ఇటు కట్టు వాగు అటు నేరెళ్ల చెరువు అలుగు పొంగి పూర్తిగా రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న వినిపించుకునే నాధుడే లేదు పట్టించుకునే దాఖలాలే లేవు. వర్షం వచ్చిందా వాగు పొంగిందా మణుగూరు కి ఐలమ్మ నగర్ కు రాకపోకలు పూర్తిగా అంతరాయం. చాపల మార్కెట్ నుండి ఐలమ్మ నగర్ కు బ్రిడ్జి సౌకర్యం కల్పించండి మహాప్రభో అంటూ ఎందరో ప్రజాప్రతిని వేడుకున్న కూడా నేటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు ఈ చిన్న వర్షానికే వాగు పొంగటంతో ఐలమ్మ నగర్ లో ఉన్న లోటత్తు ప్రాంత ప్రజలు ముళ్ళ మూట పట్టుకుని పిల్లగాలను భుజం మీద ఎత్తుకొని ప్రాణాలు అరిచేత పట్టి వేరే ప్రాంతాలకు తరలి వెళ్తున్నారు ఇకనైనా అధికారులు స్పందించి ఐలమ్మ నగర్ ని అభివృద్ధి చేయాలని వెంటనే ఐలమ్మ నగర్ నుండి చాపల మార్కెట్ కు బ్రిడ్జి సౌకర్యాలు కల్పించాలని కాలనీవాసులు ప్రార్థిస్తున్నారు.

గ్రామీణ వైద్యులకు గుర్తింపు నివ్వాలి

భద్రాచలం జూన్ 23 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం.తగినగుర్తింపుకల్పించాలని,ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందించేందుకుసహకరించాలని తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయకసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బి వెంకటేశ్వరరావు (బి.వి.ఆర్)ఖమ్మం జిల్లా కార్యదర్శి వి, వీరాచారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పి వెంకట్రావు ప్రధాన కార్యదర్శి నటరాజ్ ఉపాధ్యక్షులు కాటా సత్యం అన్నారు. ఆదివారం భద్రాచలం పట్టణంలో జరిగిన గ్రామీణ వైద్యుల సహాయక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విస్తృత సమీక్ష సమావేశం నాకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బివిఆర్ ప్రసంగించారు. గ్రామీణ వైద్యులు రాత్రిపగలు తేడా లేకుండా ప్రజలకు నిత్యం అందుబాటులోఉంటూ సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వము గుర్తించాలని,ప్రభుత్వంతగినగుర్తింపునిచ్చిప్రోత్సహించకపోవ డం సరైంది కాదన్నారు. గ్రామీణవైద్యులపై నిత్యం దాడులు, జరుగుతుండడం వలన గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యము అంత ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు.ప్రతిగ్రామీణ వైద్యులు గత 20, నుండి 30 ఏళ్లగా అనుభవంతోప్రజలకు వైద్య సేవలందిస్తూ ప్రజలు ఇస్తున్న సహాయసహకారాలతో జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలోగ్రామీణ వైద్యులను తమ వైద్య సేవలు నిలిపివేయాలని ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఆదేశించడంఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గ్రామీణ వైద్యులుఅందిస్తున్న సేవలపై పునరాలోచన చేసి తక్షణమే గ్రామీణ వైద్యులపై నిర్వహించే దాడులు నిలిపివేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం, గ్రామీణ వైద్యులు మండల అధ్యక్షులు కాటా సత్యం మండల కార్యదర్శి ఆర్ వెంకట్ మండల ఉపాధ్యక్షులు చారి కోశాధికారి వెంకన్న మోహన్ మేరీ లక్ష్మి సాయి కృష్ణ సాయి, వాజేడు, వెంకటాపురం, చర్లదు,మ్మగూడెం, కరకగూడెం,బయ్యారం ,అశ్వాపురం, పినపాక ,బూర్గంపాడు మండలాల ఏజెన్సీ ప్రాంతాలలో గ్రామీణ సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు..

మీ శ్వాసను ఎంతసేపు బిగబట్టగలరు?

- శ్వాసపైనే మీ భవిష్యత్తు ఆధారపడి ఉందిమరి..

బోనకల్ జూన్ 23 (నిజం చెపుతాం) ఆరోగ్యం : శ్వాస తీసుకోవడంలో ఏమాత్రం ఇబ్బంది తలెత్తినా మనుగడ కష్టం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. శరీరానికి సరైన ఆక్సిజన్ అందితే, కార్బన్ డై ఆక్సైడ్ శరీరం నుంచి సక్రమంగా బయటకు వెళ్లి.. ఆరోగ్యంగా ఉంటారు. అందుకే శ్వాసకోశ వ్యవస్థపై శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. ధూమపానం వల్ల ఆస్తమా, అలర్జీలు, శ్వాసకోశంలో సమస్యలు వంటి దీర్ఘకాలిక వ్యాధులు శ్వాస సమస్యలను కలిగిస్తాయి.

ఆరోగ్యకరమైన వ్యక్తి నిమిషానికి ఎన్నిసార్లు ఊపిరి పీల్చుకోవాలి?

ఆరోగ్యవంతమైన వ్యక్తి సాధారణంగా నిమిషానికి 12 నుంచి 20 సార్లు శ్వాస తీసుకుంటాడు %-% వదులుతాడు. అలాగే శ్వాసను ఎక్కువసేపు పట్టుకోగలిగితే, శ్వాసకోశ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుందని నిపుణులు అంటున్నారు. ఆరోగ్యకరమైన వ్యక్తి తన శ్వాసను ఎంతకాలం పట్టుకోగలడు అనే దానిపై నిపుణులు ఏం చెబుతున్నారంటే.. ఒక వ్యక్తి తన శ్వాసను పట్టుకునే సమయం సాధారణంగా మారుతూ ఉంటుంది. అయితే శ్వాసకోశ వ్యవస్థ ఆరోగ్యాన్ని బట్టి మీ శ్వాసను ఎంతసేపు పట్టుకోగలరో అంచనా వేయవచ్చు.

శ్వాసను ఎంతసేపు పట్టుకోవడం ఆరోగ్యానికి సంకేతం?

గురుగ్రామ్‌లోని నారాయణ ఆసుపత్రికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ వర్మ మాట్లాడుతూ.. సగటు ఆరోగ్యవంతమైన వ్యక్తి తన శ్వాసను 30 సెకన్ల నుంచి 90 సెకన్ల వరకు ఎటువంటి సమస్య లేకుండా శ్వాసను బిగబట్టగలడు. అయితే ఈ సమయం వరకు శ్వాసను పట్టుకోవడం మంచి ఆరోగ్యానికి సంకేతం. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ప్రొఫెషనల్ అథ్లెట్‌లా నిత్యం ప్రాక్టీస్ చేసేవారికి శ్వాస నిలుపుదల సమయం మరికొంత పెరుగుతుంది.ధూమపానం చేసేవారిలో ఈ సమయం తక్కువ ధూమపానం, ఇతర శారీరక సమస్యలు ఉన్న వారిలో శ్వాస నిలుపుదల సమయం తక్కువగా ఉంటుంది. వైద్యులు ప్రకారం.. శ్వాస నిలుపుదల కోసం నిర్దిష్ట స్థాయి అంటూ ఏమీ లేదు. అయితే 30 నుంచి 90 సెకన్ల పాటు ఊపిరి నిలపగలిగిన వారిని ఆరోగ్యవంతులుగా పరిగణిస్తారు. మరి 30 సెకన్లలోపు శ్వాస పడిపోతే వారిలో శ్వాసకోశ సమస్యలు ఉన్నాయని సంకేతం. వీరు జీవనశైలిని మెరుగుపరచుకోవాలి.

శ్వాసకోశ వ్యవస్థను ఎలా మెరుగుపరచవచ్చు?

శ్వాసకోశ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే ముందుగా చేయాల్సిన పని ధూమపానం మానేయడం. అలాగే, రోజువారీ దినచర్యలో రెగ్యులర్ వ్యాయామం లేదా ఏదైనా శారీరక శ్రమ ఉండాలి. దీనితోపాటు పోషక ఆహారం తీసుకోవాలి.

రామచంద్రయ్య మృతి జానపద కళకు తీరని లోటు- తుళ్లూరి బ్రహ్మన్న

భద్రాచలం జూన్ 23 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పద్మశ్రీ అవార్డు గ్రహిత మణుగూరు మండలం కూనవరం గ్రామానికి చెందిన సకిని రామచంద్రయ్య మృతి జానపద కళకు తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డిసిసిబి తుళ్లూరి బ్రహ్మన్న పేర్కొన్నారు. వారసత్వంగా వచ్చిన గిరిజన సంప్రదాయ కలను జీవనాధారంగా చేసుకొని అంతరించిపోతున్న డోలు వాయిద్యానికి జీవం పోసి.గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడి ఉమ్మడి ఖమ్మం జిల్లాకే కాదు తెలంగాణ రాష్ట్రానికి తన డోలు వాయిద్యం తో దేశవ్యాప్తంగా కీర్తిని సాధించి పెట్టారన్నారు. వారి అకాల మరణం పట్ల వారి కుటుంబాని కి తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు.

ఏకకాలంలోనే రెండు లక్షల రుణమాఫీ చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి

(నిజం చెప్తా న్యూస్ సత్తుపల్లి కాంసెన్సీ) తల్లాడ మండలం లో రింగ్ రోడ్డు సెంటర్లో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్ట రాఘవాయి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్ ఆదేశాల మేర తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పూలాభిషేకం మరియు పాలాభిషేకం చేసినటువంటి తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలుపుచున్నారు

రామయ్యను దర్శించుకున్న బీజాపూర్ డిప్యూటీ కలెక్టర్

భద్రాచలం జూన్ 23 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని చతిస్గడ్ రాష్ట్ర బీజాపూర్ డిప్యూటీ కలెక్టర్ ఉత్తమ సింగ్ పచారి కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. రామాలయానికి వచ్చిన డిప్యూటీ కలెక్టర్ కి ఆలయ అధికారులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలకగా వీఐపీ బ్రేక్ లో రామయ్యను దర్శించుకుని మూలమూర్తుల ముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీ తయారు అమ్మవారు సనిదానంలో శాస్త్రనామ పూజలు నిర్వహించి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను ఆయనకు అందించారు. ఇది ఇలా ఉండగా ఆదివారం సెలవు దినం కావడంతో రాష్ట్ర నలుమూలల నుండి రామయ్య దర్శనానికి భక్తులు పోటీత్తారు. సామాన్య క్యూ లైన్ లో స్వామివారి దర్శనానికి సుమారు మూడు గంటల సమయం పట్టగా లడ్డు ప్రసాదాల కోసం కూడా భక్తులు భారీగా బారులు తీరారు. సీతారాముల నిత్య కళ్యాణ మహోత్సవంలో 94 జంటలు పాల్గొనగా కళ్యాణంలో పాల్గొన్న భక్తులందరికీ స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద అవకాశాన్ని ఆలీ ఈవో కల్పించారు. శనివారం గోదారిలో ప్రమాదం జరిగి బాలుడు మృతి చెందిన ఘటనతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అధికారులు అప్రమత్తమై గోదావరి నది తీరాన భద్రత ఏర్పాట్లను చేసి లోతు సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు.

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలి

- అల్లాడి పౌల్ రాజ్ డిమాండ్

భద్రాచలం జూన్ 23 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఏం సి కాలనీ నందు మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పౌల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద ప్రజలందరికీడబల్ బెడ్ రూమ్ఇల్లు నిర్మించి ఇవ్వలని,గత ప్రభుత్వంలా కాకుండా ఈ ప్రభుత్వంలో అర్హులైన ప్రతిపేద అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన పేద కుటుంబాలకు డబల్ బెడ్రూం ఇల్లు ఇవ్వకపోతే దశల వారి పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బర్ల రామకృష్ణ, దేగల రాజు, జయరాజు, పొట్టి రవి, శాంతి రాజు, యేసు, ఉదయ్ కాంత్, చీకటి దసింబాబు తదితరులు పాల్గొన్నారు.

యోగా తో ఆరోగ్యం

పెనుబల్లి : 23 (నిజం చెపుతాం) ఆదియోగి పరమేశ్వర యోగ ఫౌండేషన్ మరియు ఇండియన్ యోగ థెరపిస్ట్ అసోసియేషన్ అంతర్జాతీయ యోగా దినోత్సవం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రతి జిల్లాకు సంబంధించినటువంటి యోగ శిక్షకులు పాల్గొనడం జరిగినది. అందులో భాగంగా ఆదివారం యోగాచార్యులు సిద్ధి రాములు యోగాచార్యులు రవి కిషోర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు స్టేట్ లెవెల్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగినది. ఈ కాంపిటీషన్లో ఖమ్మం జిల్లా వి. ఏం. పంజర గ్రామానికి చెందిన యోగా మాస్టర్ రామకృష్ణ వివిధ గ్రామాలలో ఉచిత యోగ శిక్షణా తరగతులు నిర్వహించినందుకుగాను మరియు అనేకమందికి యోగా థేరఫీ ద్వారా అనారోగ్య సమస్యలను తగ్గించినందుకుగాను ఆదియోగి పరమేశ్వర యోగ ఫౌండేషన్ వారు రామకృష్ణ ను ప్రశంసా పత్రంతో సన్మానించడం జరిగినది. ఆదియోగి పరమేశ్వర యోగ ఫౌండేషన్ వారు స్టేట్ లెవెల్ లో యోగ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది.ఈ కాంపిటీషన్లో వి. ఎం బంజర కు చెందినటువంటి యోగ స్టూడెంట్స్ అబ్బాస్, అక్షయగోల్డ్ మెడల్ సాధించడం జరిగింది.మరియు చింతకింద డార్మిళ, కళ్యాణి కి సిల్వర్ మెడల్స్ సాధించడం జరిగింది.

రామగుండం పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా నాకా బం

రామగుండం జూన్ 23, (నిజం చెపుతా%శీ%) తెలుగు దినపత్రిక ప్రతినిధి రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ .(ఐజీ) ఆదేశాల మేరకు రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి జోన్, మంచిర్యాల జోన్ వ్యాప్తంగా నాకా బందీని పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాల తనిఖీలలో ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై , ఇన్సూరెన్స్ లేని వారిపై, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని, వాహనాలపై కేసులు నమోదు చేశారు. రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు, జరిమానాలు విధిస్తున్నామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు , లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు.ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి లేని వారికి బండి ఇవ్వడం,మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం,నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని సీపీ తెలిపారు.

రామగుండం పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ కి తెలంగాణ స్టేట్ పోలీస్ మహోన్నత సేవ పతకం

రామగుండం జూన్ 23, (నిజం చెపుతా%శీ%) తెలుగు దినపత్రిక ప్రతినిధి రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా... విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారుల, సిబ్బందికి ,మహోన్నత సేవా, సేవా పతకాలను ప్రకటించింది. దానిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో విధులు నిర్వహిస్తున్న అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజుకి తెలంగాణ స్టేట్ పోలీస్ మహోన్నత సేవ పతకం,మరియు తెలంగాణ స్టేట్ సేవా పతకం టీ. మల్లారెడ్డి ఏసిపి టాస్క్ఫోర్స్ రామగుండం,కళాధర్ రెడ్డి, ఏ ఎస్ ఐ గోదావరిఖని టూ టౌన్, డి స్వామి. ఏఎస్ఐ గోదావరిఖని వన్ టౌన్, ఆర్. తిరుపతి ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కమీషనర్ సీ ఏ ర్ రామగుండం లకు పొందడం జరిగింది.

రెండు లక్షల వరకు రుణమాఫీకి క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతో రైతు కుటుంబాల లో సంబరాలు

రామగుండం రిపోర్టర్,జూన్ 23, (నిజం చెపుతాం) రామగుండం నియోజకవర్గంపెద్దపల్లి జిల్లాతెలంగాణ రాష్ట్ర రైతులకు శుభవార్త:గౌరవ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రూ. 2లక్షల వరకు రుణమాఫీకి కేబినెట్ పచ్చజెండా ఊపడంతో గోదావరిఖని చౌరస్తాలో స్వీట్ల పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్న ,కాంగ్రెస్ నాయకులు.రైతును రాజు చెయ్యడమే ముఖ్యమంత్రి రేవంతుడి లక్ష్యం, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన మాటని నిలబెట్టుకుంటున్న ప్రజా ప్రభుత్వం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.డిసెంబర్ 12/2018 నుంచి డిసెంబర్ 9/2023 వరకు తీసుకున్న 5 ఏళ్ల లోపు రుణాలని మాఫీ చేయనున్న రైతు ప్రభుత్వం.48 లక్షల మంది రైతులకు ఉపశమనం,ఆగస్టు 15/2024 లోపు రుణమాఫీ పూర్తి చేసేందుకు సర్వం సిద్ధం.కేబినెట్ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా అన్నదాతల హర్షాతిరేకాలు,ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.రైతు రుణమాఫీకి గ్రీన్ సింగిల్చిన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి రైతుల పక్షాన ధన్యవాదాలు తెలిపిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీకి గ్రీన్ సిమిల్ ఇచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఉపముఖ్యమంత్రి బట్టి విక్ర మార్కకి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దుల శ్రీధర్ బాబుకి, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, అభినందనలు ధన్యవాదాలు తెలియజేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ .గోదావరిఖని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సందర్భంగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి, రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు గారికి , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి అభినందనలు ధన్యవాదాలు తెలుపుతూ.... ఈరోజు సాయంత్రం గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తా లో స్వీట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ మాట్లాడుతూ... ఇచ్చిన హామీలు అమలు చేసే క్రమంలో రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణ మాఫీ రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. మాటకు కట్టుబడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రాష్ట్ర ప్రభుత్వం పని తీరును అన్ని వర్గాల ప్రజలు ఆమోదిస్తున్నారు. అని ఇప్పటికైనా ప్రతి పక్షాలు దురుద్దేశంతో కూడిన విమర్శలు మానుకోవాలి ,వారు ప్రతి పక్షాలకు హితువు పలికారు రాష్ట్రంలో ప్రజా పరిపాలన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుంది అని ,అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సే ముఖ్యం గా నిరంతరం పనిచేస్తుంది అని వారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు ,వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

అడ్డంగా నిలువు దోపిడి..!

- బయట మార్కెట్లో కొన్న పుస్తకాలకు నో పర్మిషన్..!
- ప్రభుత్వ పాఠ్యాంశాలను మాత్రమే బోధించాలన్న నిబంధనలకు తూట్లు
- జిల్లా వ్యాప్తంగా ప్రయివేట్, కార్పొరేట్ యాజమాన్యం సిండికేట్.
- పాఠశాలలోనే స్టేషనరీ బహిరంగంగానే అమ్మకాలు
- యూనిఫాం.. బెల్ట్ బ్యాడ్జీలు.. షూ.. అన్నీ వారి వద్దే..
- ఒక్కో విద్యార్థి నుంచి రూ.15 వేలకు పైగా వసూలు
- పెద్ద తరగతి విద్యార్థి నుంచి రూ. 20 వేలకు పైగా వసూలు మెంటనెన్స్ షరా మామూలే..,
- అడ్డంగా నిలువు దోపిడీ.. నోరు మెదపని విద్యాశాఖ
- జిల్లాలో అధికారుల పర్యవేక్షణ కరువు.
- నిర్దిష్టమైన ఫిర్యాదులు అందలేదని సాకులు చెబుతూ తప్పించుకుంటున్న అధికారులు
- విద్యార్థి సంఘాల పోరాట ఫలితంగా ఏకశీల పుస్తకాల గది సీజ్ ఒకే.., చర్యలేవి..?
- జిల్లా వ్యాప్తంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి:
- పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.

మహబూబాబాద్ బ్యూరో జూన్ 23(నిజం న్యూస్):పుస్తకాల నుంచి సాక్సుల వరకు విద్యార్థులకు ఏది అవసరమైనా మా దగ్గరే కొనాలి..! లేకుంటే అనుమతించేది లేదు..,అంటూ ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు హుకుం జారీ చేస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి అడ్డంగా దోచుకుంటున్నాయి. ప్రతీది వారి వద్దే కొనాలని షరతులు విధిస్తున్నారు. విద్యాశాఖ అధికారులకు తెలిసినప్పటికీ కనీస చర్యలు తీసుకోవడం లేదు. తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కనీసం పాఠశాలలను పరిశీలించిన దాఖలాలు కూడా లేవు. పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలకు గంపగుత్తగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులు తల్లిదండ్రుల నుంచి వేలకు వేలు వసూలు చేస్తున్నారు. వారు నిర్ణయించిందే ధర. వర్క్ పుస్తకాలు..,నోటు పుస్తకాలు.., డ్రాయింగ్ బుక్స్..,అంటూ బహిరంగ మార్కెట్ కంటే రెండింతలు వసూలు చేస్తున్నారు. అయినా విద్యాశాఖ నోరు మెదపడం లేదు. తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు.

జిల్లా వ్యాప్తంగా ప్రయివేట్, కార్పొరేట్ యాజమాన్యం సిండికేట్...

జిల్లా వ్యాప్తంగా ప్రైయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యం సిండికేటై దోపిడికి తెగబడుతున్నాయి. పుస్తకాల నుంచి సాక్సుల వరకు విద్యార్థులకు ఏది అవసరమైన మా దగ్గరే కొనాలి...! అంటూ హుక్కుం జారీ చేస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులను బహిరంగంగానే పీల్చి పిప్పి చేస్తున్నాయి. వారు చెప్పిందే ధర. బయట మార్కెట్ లో కొన్న పుస్తకాలకు నో పర్మిషన్.., లేకుంటే క్లాస్ లో నుమతించేది లేదని తెగేసి చెప్తున్నాయి. ఇంత జరుగుతున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు కళ్లకు కనిపించడం లేదు. తమకేమీ



పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రైయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యం సిండికేటై పాఠశాలలో విక్రయిస్తున్న స్టేషనరీ ధరలు ఇలా ఉన్నాయి. యూని ఫాం (ఒకజత) రూ.1500 నుంచి రూ.3000, బెల్ట్ రూ.150 నుంచి 200, టై రూ.100, బ్యాగు రూ.600 నుంచి రూ. 800, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ రూ. 4000 నుంచి రూ.6000 వరకు విక్రయిస్తున్నారు. ఇవి చాలదన్నట్లు వర్క్ బుక్ ల పేరుతో రూ.2000 నుంచి రూ.5000 వరకు వసూలు చేస్తున్నారు. ఇలా ప్రతీది ఇక్కడే కొనాలన్న నిబంధనలు విధిస్తున్నారు. విద్యాశాఖ అధికారులకు తెలిసినప్పటికి కనీస చర్యలు తీసుకోకుండా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రభుత్వ పాఠ్యాంశాలను మాత్రమే బోధించాలి. దీనికి సంబంధించి వారి విద్యార్థుల సంఖ్యను బట్టి ప్రభుత్వ మండల విద్యాధికారి అనుమతి ద్వారా పాఠ్యపుస్తకాలు తెప్పించుకోవాలి. ఆ రేట్లకే అవసరాన్ని బట్టి తల్లిదండ్రులు సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ పాఠ్యపుస్తకాలకు, నోటు పుస్తకాలకు గంపగుత్తగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి నగదు వసూలు చేస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పాఠశాలల యాజమాన్యాలు వేలాది రూపాయల ఫీజుల భారం మోపుతున్నాయి. అడ్మిషన్ ఫీజు, బిల్డింగ్ ఫీజు, కంప్యూటర్ ల్యాబ్, ట్యూషన్, స్పోర్ట్స్, స్పెషల్ డేస్, కమ్యూనికేషన్ ప్రోగ్రాం ఫీజులంటూ ఇప్పటికే వేలాది రూపాయలు వసూలు చేస్తున్న యాజమన్యాలు మళ్లీ పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం, షూ అంటూ అందిన కాడికి అందినంత దోచుకుంటున్నాయి.

కనిపించని మౌలిక వసతులు..,

జిల్లా వ్యాప్తంగా వందల సంఖ్యలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు నడుస్తున్నాయి. పూర్తిస్థాయి మౌలిక వసతులున్న పాఠశాలలను వేళ్లమీదే లెక్కపెట్ట వచ్చు. పలు పాఠశాలల్లో మౌలిక వసతులు లేవు. విద్యార్థులకు సరిపడా ఆటస్థలాల కొరత, తరగతి గదుల కొరత ఉంది. అయినప్పటికీ, అధికారులు మాత్రం ఆ వైపు కన్నెత్తి చూసిన పాపాన పోవటం లేదన్న విమర్శలు వినపడుతున్నాయి. ఇలా అరకొర వసతులతో పాఠశాలలు నిర్వహిస్తున్నా ఫీజుల వసూళ్లలో మాత్రం పోటీపడి మరీ వసూలు చేస్తున్నాయి. ఇది చాలదన్నట్లు పుస్తకాల దోపిడీ అదనంగా ఉంటోంది. పెద్ద తరగతులకు నోటు పుస్తకాల ఖర్చు కాస్త ఎక్కువగా ఉంటుందనుకున్నా..,గరిష్టంగా రూ.1500 మించి ఉండదు. అన్ని కలిపి పదో తరగతికి కూడా రూ.2 వేలు పుస్తకాల ఖర్చు సరిపోతుంది. అయితే ప్రైవేటు పాఠశాలలు ఇష్టానుసారంగా పుస్తకాల ధరల వసూలు చేస్తుండగా, పెద్ద తరగతులకు రూ.8 వేలు నుంచి రూ.10 వేలవరకు వసూలు చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. తమ పిల్లల్ని ఎక్కడ వేధిస్తారోననే భయంతో తల్లిదండ్రులు ప్రశ్నించడం మానేశారు. ఇది ఆసరాగా చేసుకున్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల నిర్వహకులు దోపిడీని పెంచారు.

విద్యాశాఖ అధికారుల తనిఖీలు నిల్...

వాస్తవానికి ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల అమ్మకాలు నిషేధం. విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేసి పుస్తకాల అమ్మకాలను అడ్డుకోవాల్సి ఉంది. ఆయా పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని నిబంధనలు స్పష్టంగా చెబుతున్నాయి. అయితే విద్యాసంస్థల నిర్వా హకులు బహిరంగానే పుస్తకాల ధరలను ప్రకటిస్తున్నాయి. ఏ తరగతికి ఎంత చెల్లించాలి? నోట్ పుస్తకాలకు ఎంతా?, బెల్టుషూ వంటిది ఎంతా?.. ధరలు నిర్ణయించి వసూలు చేస్తు న్నాయి. ప్రతి వస్తువు కొనుగోలుకు రసీదు ఇవ్వాలన్న నిబంధన తూట్లు పొడిచి తెల్లకాగితంపై రేట్లు వేసి దోచుకుంటున్నారు. బహిరంగ మార్కెట్ తో పోల్చితే ఈ ధరలు రెట్టింపు స్థాయిలో ఉంటాయి. నిర్దిష్ట గడువు నిర్ణయించి పుస్తకాలు కొనుగోలు చేయాలని లేకుంటే క్లాస్ లోకి అనుమతించేది లేదని చెబుతున్నాయి. ఇవేమీ అధికారులకు కనిపించడం లేదు. నిర్దిష్టమైన ఫిర్యాదులు అందలేదని సాకులు చెబుతూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో ప్రైవేటు పాఠశాల దోపిడీ యథేచ్ఛగా సాగుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారో లేదో వేచిచూడాల్సిందే.

ఆదేశాలకే పరిమితమైన డీఈఓ..,

విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠ్యపుస్తకాలు అమ్మవద్దని దిక్కరిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు జారీ చేశారు సరే. ఆచరణలో విఫలం చెందుతున్నారు. ఇటీవల విద్యార్థి సంఘాల ఆందోళన మేరకు ఎంఈఓ ఏకశీల పాఠశాల పాఠ్యపుస్తకాల గదిని సీజ్ చేసి వదిలేశారు. యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోలేదని, ఇందులో అంతర్యామేమిటని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ యంత్రాంగం ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలపై పర్యవేక్షణ చేసి నిబంధనలు పాటించని పాఠశాలపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు.

మహాలక్ష్మి పథకం మహిళలకు ఒక వరం

- రామచంద్రపురం యం. పి. టి.సి భూక్యా లక్ష్మి గణేష్.

బయ్యారం :జూన్. 23.(నిజం చెపుతాం) కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలో మహాలక్ష్మి పథకం గురించి రామచంద్రాపురం ఎంపీటీసీ భూక్య లక్ష్మీ గణేష్ మాట్లాడుతూ, గతేడాది అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోందన్నారు. ఇప్పటికే కొన్ని అమలు చేస్తుండగా మరికొన్నింటినీ అమలు చేసేందుకుఅధికారులు విధివిధానాలపై కసరత్తు చేస్తున్నారన్నారు . ఎలక్షన్ మేనిఫెస్టోలో మహిళలకు పెద్దఎత్తున ప్రాధాన్యత కల్పించారు. వీటిలో మహిళల ఖాతాలో ప్రతి నెల రూ.2,500 జమ చేస్తామని ప్రకటించారు. విశ్వసనీయమైన సమాచారం మేరకు ఈ స్కీంను జూలై నెల నుంచి ప్రారంభిం చనున్నట్టు తెలుస్తుంది. అతి త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమా చారం. మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ త్వరలో ఈ స్కీమ్ ప్రారంభిస్తామని పలు సందర్భాల్లో పేర్కొన్న సంగతి విదితమే.ఈ పథకం అమలుకు సంబంధించి అధికారులు ఇప్పటికే మార్గదర్శకాలను సిద్ధం చేశారు. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళా ఖాతా లో నెలనెలా రూ.2,500 జమకానున్నాయి. ప్రభుత్వం నుంచి ఎలాంటి పెన్షన్లు పొందని కుటుంబాల్లోని మహిళలకు మాత్రమే నగదు అందేలా నిబంధన లు తీసుకొస్తున్నట్టు సమాచారం. ఈ స్కీమ్ ద్వారా మహిళలకుఆర్థిక భరోసాఅందుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

రైతు రుణమాఫీ పై రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం అభినందనీయం

- బయ్యారం పి. ఏ. సి. యస్ చైర్మన్ మూల.మధుకర్ రెడ్డి.

బయ్యారం :జూన్. 23.(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీలను ఇవ్వడం జరిగిందని వాటిలో భాగంగా రైతులకు పంట రుణమాఫీని రాష్ట్ర క్యాబినెట్ ఈ నెల 21న , నిర్ణయం తీసుకోవడం పట్ల బయ్యారం మండల రైతు సహకార సంఘం చైర్మన్ మూల మధుకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు .మండల కేంద్రంలోని ఆదివారం విలేకరుల సమావేశంలో పాల్గొని సొసైటి అధ్యక్షుడు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో 41 లక్షల రైతుల పంట రుణమాఫీకి 32 వేల కోట్ల రూపాయలు నిధులు ఖర్చవుతుందని ఆగస్టు 15 లోపు రాష్ట్రంలోని రైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి వదిలిపెట్టకుండా అమలు చేస్తుందని, పేదలకు ఇందిరమ్మ రాజ్యం తెచ్చేందుకు కృషి జరుగుతున్నట్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు , ఆసరా పెన్షన్లు, మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 2500 ఇచ్చేందుకు కసరత్తు జరుగుతుందని తెలిపారు .రైతు రుణ మాఫి క్యాభినేట్ ఆమోదం పట్లు కాంగ్రెస్ ఏఐసిసి ,పిసిసి నాయకులకు ,సిఎం రేవంత్ రెడ్డి కి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. బయ్యారం సొసైటీ లో రెండు లక్షల రుణం పొందిన వారు 2840 మంది రైతులకు సుమారుగా 8 కోట్ల పంట రుణాలు మాఫి కానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిభూక్యా ప్రవీణ్ నాయక్ మండల నాయకులు వేల్పుల శీను చెరుకుపల్లి నరసయ్య,, వెంకటపతి ,తిరుమల ప్రభాకర్ రెడ్డి,గట్ల.గణేష్,ఏనుగుల రాకేష్ ,సుమన్, శ్రీనివాస్, సంపత్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఓం..బీమ్.. బుష్..

- క్షుద్ర పూజలు ఆందోళనలో ప్రజలు

మంగపేట, జూన్, 23 (నిజం న్యూస్) అధునాతన టెక్నాలజీతో ప్రపంచం దూసుకుపోతున్న మూఢనమ్మకాలు మాత్రం ఇంకా ప్రజలను వెంటాడుతూనే ఉన్నాయి దెయ్యాలు భూతాలు అంటూ కొందరు అంద విశ్వాసంలో మునికి తేలుతున్నారు నిత్యం ఇలాంటి సంఘటనలు ఎక్కడ ఒకచోట వెలుగు చూస్తూనే ఉన్నాయి..తాజాగా ములుగు జిల్లా మంగపేట మండలం చెరుపల్లిలో శనివారం రాత్రి క్షుద్ర పూజలు కలకలం రేపాయి గ్రామానికి చెందిన అచ్చ లక్ష్మీనరసయ్య తిరుమల దంపతులు ఏప్రిల్ 6న ఎటునాగారం మండలంలో గృహం, నిర్మించుకొని సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకున్నారు కాగా అదే ఆహ్వానం కార్డుతో వారంటూ గిట్టని వారు గ్రామంలో గృహప్రవేశ ఆహ్వాన కార్డు, నల్ల కోడి, కోడిగుడ్డు, గుమ్మడికాయ, మిరపకాయలు,తదితర వస్తువులు పెట్టి పూజలు చేశారు.

మెగా రక్తదాన శిబిరం విజయవంతం చేయండి

- జ్వాలా చారిటబుల్ ట్రస్ట్

మంగపేట,జూన్,23 (నిజం న్యూస్) ములుగు జిల్లా తాడ్వాయి మండలం దామెరవాయి గ్రామంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్ గ్రామ యువకుడు కార్తీక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి తాడ్వాయి మండలంలోని బిరేల్లి గ్రామం నుండి 10 మంది యూత్ దామెరవాయి నుండి 20 మంది పెద్దలు%డ%యూత్ తాడ్వాయి నుండి 2 మొత్తం 32 మంది పాల్గొనడం జరిగింది ఇంత మంచి కార్యక్రమానికి హాజరు అయినందుకు దామెరవాయి బీరెల్లి తాడ్వాయి నుండి పాల్గొన్న వారందరికీ మరియు ఇంత మంచి ప్రోగ్రాం చేసిన జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ బృందానికి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మరియు జ్వాలా ట్రస్ట్ బృందం పాల్గొన్నారు

లిటిల్ విల్లె ప్రీస్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్

శేరిలింగంపల్లి, 23 జూన్ (నిజాం న్యూస్) :- కొండాపూర్ సమీపంలో ఉన్నటువంటి రాజరాజేశ్వరి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన లిటిల్ విల్లె ప్రీస్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యూత్ కెన్ లీడర్ ఫౌండర్ మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ చైర్మన్ ఆశ, వినయ్ నాయుడు మరియు యాజమాన్యం కి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో కాలనీ వాసులకు అతి దగ్గరలో ఉండే విధంగా స్కూల్ ఏర్పాటు చేయడం అభినందించవలసిన విషయమని వారు తెలిపారు. ప్రతి ఒక్కరిని దృష్టిలో పెట్టుకొని స్కూల్ ఫీజు పరిమితి ఉండే విధంగా చూడాలని, అంతేకాకుండా పిల్లలకు చిన్నప్పటినుంచే చదువుతో పాటే మన దేశ సాంస్కృతి, సాంప్రదాయాలను, మానవత్వ సంబంధాలను నేర్పించాలని వారు తెలపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యంతో పాటు డాక్టరు రాజేష్ రెడ్డి గారు, రిటైర్డ్ హెడ్ మాస్టర్ జగపతిరావు గారు, రిటైర్డ్ నేవల్ ఆఫీసర్ నవీన్ ఉపాధ్యాయ్ తదితరులు పాల్గొన్నారు

శ్రీ విజయ దుర్గాదేవి ఆలయ ఐదవ వార్షికోత్సవ ప్రత్యేక పూజలు

శేరిలింగంపల్లి, 23 జూన్ (నిజాం న్యూస్) :- మాదాపూర్ డివిజన్ ,సైబర్ విలేజ్ నందు గల శ్రీ విజయ దుర్గా దేవి ఆలయ ఐదవ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలలో ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులుతో అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది.

ఐసెట్ లో రెండవ ర్యాంక్ సాధించిన సుద్దపల్లి విద్యార్థి

- హర్షం వ్యక్తం చేసిన పలువురు నాయకులు..

మాడ్గుల జూన్ 23 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని సుద్ద పల్లి గ్రామానికి చెందిన జెల్ల యాదయ్య గౌడ్ కుమారుడు జెల్ల భరత్ హైద్రాబాదులోని శ్రీ వేంకటేశ్వర కామర్స్ డిగ్రీ కళాశాలలోచదువుతు ఐసేట్ లో రెండవ ర్యాంకు సాధించడం పట్ల వారి కుటుంబం ఆనందంలో మునిగిపోయింది.వ్యవసాయం చేస్తు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్న యాదయ్య ను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్ గౌడ్,బీసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ దుర్గయ్య గౌడ్,కొనేటిపురం మాజి సర్పంచ్ వేంకటేశ్వర రావు, జెల్ల శ్రీరాములు శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతు ఐసెట్ లో స్టేట్ రెండవ ర్యాంక్ సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చినందుకు అభినందిస్తూ ఇంకా మంచిగా రాణించాలని ఉన్నతమైన స్థానంలో నిన్ను చూడాలని పేదరికానికి చదువు అడ్డం కాదని కష్టపడి చదివితే ఏదైనా సాధించ వచ్చని భరత్ లాగ మిగతా విద్యార్థులు బాగా కష్టపడి చదువి మంచి పేరు తెచ్చుకొవాలని కోరారు.

ఫిజికల్ డైరెక్టర్లకు మినిమమ్ టైం స్కేల్ ఇవ్వాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసిన మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు, రాఘవేందర్ రెడ్డి

చేవెళ్ల, జూన్23 (నిజం న్యూస్) : తెలంగాణ మోడల్ స్కూల్ లలో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్లకు మినిమమ్ టైమ్స్ స్కేల్ ఇవ్వాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు, రాఘవేందర్ రెడ్డిలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కోరినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేశం, పాఠశాల విద్యాశాఖ కమీషనర్ దేవసేనా, పీఆర్టీయూ తెలంగాణ వ్యవస్థాపకులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డిలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ల రాష్ట్ర సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పటి నుంచి జీవో 254 ప్రకారం ఔట్ సోర్సింగ్ పద్ధతిలో మోడల్ స్కూల్ లలో విధులు నిర్వహిస్తున్నామని పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్లకు మినిమమ్ టైమ్స్ స్కేల్ ఇస్తున్నారని, అదేవిధంగా మన తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు.

మైనింగ్ జోను ఏర్పాటును విరమించుకోవాలి

చేవెళ్ల, జూన్23 (నిజం న్యూస్) : చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామ పరిధిలో పంచలింగాల గుట్ట దగ్గర ఈనెల 27వ తేదీన పర్యావరణ అనుమతుల కోసం నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేయాలని ఆ గ్రామ ప్రజలు ఏకపక్షంగా తీర్మానం చేశారు. ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశమై మాట్లాడారు. అంతారం రెవెన్యూ సర్వే నెంబర్ 185 లో ఎస్ఆర్ మినరల్స్ మైనింగ్ తవ్వకాల ప్రతిపాదనలను రద్దు చేయాలని, పర్యావరణ అనుమతుల కోసం జరగబోయే ప్రజాభిప్రాయ సేకరణను విరమించుకోవాలని గ్రామసభలో సంతకాల సేకరణ నిర్వహించి మాట్లాడారు. మైనింగ్ వల్ల జరిగే దుష్పరిమాణాలను గ్రామస్తులంతా వివరించుకున్నారు. మైనింగ్ తవ్వకాల కోసం నిర్వహించబోయే ప్రజాభిప్రాయ సేకరణను పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు గ్రామస్తులంతా తీర్మానం చేశారు. మైనింగ్ ఏర్పాటు చేస్తే పర్యావరణానికి, పంటపొలాలకు, వన్యప్రాణులకు నష్టం వాటిల్లితుందని, ఆ ప్రాంతమంతా విషతుల్యం కానుందన్నారు. ప్రజలకు నష్టం వాటిల్లే మైనింగ్ ను గ్రామంలో ఏర్పాటు చేయొద్దంటూ ముక్తకంఠంతో చెప్పారు. ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టకుండానే ఇప్పటికే కొనసాగుతున్న మైనింగ్ అనుమతులు వెంటనే రద్దు చేయాలన్నారు. పచ్చని పంట పొలాల మధ్య ఇప్పటికే కొనసాగుతున్న మైనింగ్ తో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. మైనింగ్ జరిగే ప్రాంతం చుట్టూ పక్కల దుమ్ము, ధూళి చేలరేగడంతో పశుగ్రాసం దెబ్బతింటుందని, మూగ జీవాలు రోగాల బారిన పడే అవకాశం ఉంటుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. మైనింగ్ ఏర్పాటు చేస్తే పర్యావరణానికి, పంటపొలాలకు, వన్యప్రాణులను నష్టం వాటిల్లుతుందన్నారు. అదే కాకుండా మైనింగ్ ఏర్పాటు చేస్తే ఇక్కడ ఉన్న సహజసంపదను కోల్పోతామని అన్నారు. మైనింగ్ ఏర్పాటు చేస్తే అక్కడ జరిగే పనుల వల్ల దుమ్ము, ధూళి చెలరేగడంతో, ఆ ప్రాంతమంతా విషతుల్యమై సమీప గ్రామ ప్రజలకు ఊపిరితిత్తుల వ్యాధులు, అస్తమా, క్యాన్సర్ తదితర రోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. మైనింగ్ తవ్వకాలతో భవిష్యత్తులో గ్రామం ముంపునకు గురయ్యే అవకాశం కూడా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.పశువులకు మేత కరువు మైనింగ్ ప్రాంతానికి దగ్గరలో గల అంతారం, హస్తేపూర్, మిర్జాపూర్, గిరిజన తండా, కండ్లపల్లి గ్రామాలకు చెందిన ఎంతోమంది రైతులు ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలను మేపుతూ జీవనం సాగిస్తున్నారని, ఇప్పటికే అంతారం గ్రామంలోని 185 సర్వే నెంబర్ లో సుమారు 54 ఎకరాలలో కొనసాగుతున్న మైనింగ్ వల్ల పశువులకు మేత దొరకకపోగా, మళ్లీ అదే 185 సర్వే నెంబర్ లో కొత్తగా సుమారు 27 ఎకరాల్లో మైనింగ్ పనులు చేపడితే మూగ జీవాలకు మేత దొరకడం కష్టమవుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మైనింగ్ ఏర్పాటు విషయంలో అధికారులు తమ గోడును వినిపించుకొని మైనింగ్ ఏర్పాటు కోసం నిర్వహించబోయే ప్రజాభిప్రాయ సేకరణను విరమించుకోవాలని, అదేవిధంగా ఇప్పటికే అనుమతులిచ్చిన మైనింగ్ అనుమతులను వెంటనే రద్దు చేయాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని, కలెక్టరేట్ ను ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సులోచన అంజన్ గౌడ్, పోస్టి మాణిక్యం, వీరాస్వామి, ఎల్లయ్య, ఆంజనేయులు, నరేందర్, సత్యనారాయణ, శ్రీశైలం, చాకలి సుధాకర్, చాకలి కుమార్, జుట్టు సుధాకర్, వీరాంజనేయులు, లక్ష్మీనారాయణ, అనంతయ్య, ఆంజనేయులు, పర్మయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఒకే విడతలో రైతు రుణమాఫీ చారిత్రాత్మకం

- రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే రేవంత్ అన్న తపన..
- రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయానికి ధన్యవాదాలు..
- ముఖ్యమంత్రి, మంత్రివర్గ చిత్రపటానికి పాలాభిషేకం..
- కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల సంక్షేమం..
- నీలం మధు ముదిరాజ్..

జిన్నారం జూన్ 23(నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డె కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలోమాటిస్తే కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుతుందని, ఒకే విడతలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయమని ముఖ్యఅతిథిగా హాజరైన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఒకే విడతలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తూ రాష్ట్ర క్యాబినెట్ ,ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సంబరాలు నిర్వహించి ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజ నరసింహ చిత్రపటాలకు రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీని ప్రభుత్వం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని అనాదిగా రైతుల శ్రేయస్సు కోసం సంక్షేమం కోసం పాటుపడ్డ చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. తెలంగాణలో ముఖ్యమైన జల ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ హాయంలోనే నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు.ప్రతి పంటకు నీరందించాలని, ప్రతి చేనును తడపాలని రైతులను ఆర్థికంగా స్థితిమంతులను చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తూ నూతన ప్రాజెక్టులకు సైతం శ్రీకారం చుడుతున్నారని తెలిపారు. వ్యవసాయానికి పునర్వైభవం తీసుకువచ్చి రైతుల కళ్ళలో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తపన అన్నారు. అందులో భాగంగా 2 లక్షల రూపాయల రుణమాఫీని ఒకే దఫాలో చేయడంతో రైతులంతా ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ తో పాటు రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడంతో మెరుగైన మార్కెటింగ్ వ్యవస్థను కల్పించడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని తెలిపారు. రైతులకు అండగా నిలబడుతూ ఒకే దఫాలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు దామోదర రాజనర్సింహ కొండా సురేఖ, రాష్ట్ర క్యాబినెట్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఒక రైతు బిడ్డగా తాను సైతం రైతన్నల సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, పిసిసి కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి,ఎంపీ మాణిక్యరావు, ప్రతాప్ రెడ్డి,నారాబోయిన శ్రీనివాస్,సుంకరబోయిన మహేష్,మల్లేష్, సత్యా నారాయణ, వెంకటేష్, శ్రీశైలం, అశోక్, శేఖర్, రైతులు,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చేవెళ్ల, జూన్23 (నిజం న్యూస్) :చేవెళ్ల మండలంలోని ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91 సంవత్సరంలో కలిసి చదువుకున్న విద్యార్థులు 33 సంవత్సరాల తర్వాత ఆదివారం న్యాలట గ్రామ శివారులోని ఓ ఫామ్ హౌస్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకచోట కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆనాడు చేసిన తీపి, మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపారు. పూర్వ విద్యార్థి కందికొండ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. చేవెళ్ల మండలం ఆలూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 33 సంవత్సరాల క్రితం తాము పదవ తరగతి చదివామని అప్పటి మధురస్మృతులు, తీపి సంఘటనలు గుర్తుకు వస్తున్నాయని, వాటిని నెమరు వేసుకొని ఆనందిస్తున్నామని, ఈ అపూర్వ కలయిక తమకు ఎంతో ఆనందనిచ్చిందని తెలిపారు. ఆత్మీయ కలయిక మరపురానిదని, ఇప్పటి నుంచి మనం ఏ రంగాల్లో ఉన్న ప్రతి రోజు ఫోన్, వాట్సాప్ గ్రూప్ లో మాట్లాడుకుందామని, మనలో ఎవరికి ఏ సమస్య వచ్చిన అందరం ఒక్కటై పరిష్కరించుకోవాలని తెలిపారు. అనంతరం విద్యాబుద్ధులు చెప్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ఫణిరెడ్డి, సత్యనారాయణ, టీ రాధ, టీ విజయలక్ష్మి తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ త్యాగం మరువలేనిది

చేవెళ్ల, జూన్23 (నిజం న్యూస్) :దేశం కోసం శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగం మరువలేనిదని బీజేపీ చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆ పార్టీ నాయకులతో కలిసి చేవెళ్ల మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఒకే దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం' అనే నినాదంతో జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ దేశం కోసం ప్రాణాలర్పించారని, ఆర్టికల్ 370 రద్దు కోసం పట్టుపట్టారని తెలిపారు. మోదీ ప్రభుత్వం వచ్చాక ఆర్టికల్ 370ని రద్దు చేశారని గుర్తుచేశారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను మోదీ ప్రభుత్వం కొనసాగిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల పార్టీ ఉపాధ్యక్షులు వెంకట్ రామ్ రెడ్డి, నాయకులు ఇంద్రాసేనా రెడ్డి, కుంచం శ్రీనివాస్, మచ్చెందర్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గణేష్, నవీన్ రెడ్డి, చాకలి శ్రీనివాస్, దామోదర్, వెంకట్, జయసింహా రెడ్డి, కృష్ణ మోహన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుదాం.. నగర కాలుష్యాన్ని తగ్గిద్దాం..

- భావి తరాలకు పచ్చదనం బహుమతిగా అందిద్దాం!.
- పిలుపునిచ్చిన ఫౌండేషన్ మరియు లయన్స్ క్లబ్ ప్రతినిధులు

పటాన్ చెరు జూన్ 23 (నిజం చెపుతాం)మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని పటాన్ చెరు మాజీ జడ్పీటీసీ, లయన్స్ క్లబ్ మాదిరి జైపాల్ ముదిరాజ్ అన్నారు. ఎం.డి.ఆర్ ఫౌండేషన్ కో- ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని అంబేద్కర్ కాలనీ, న్యూ మార్కెట్ రోడ్డులో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, భావి తరాలకు పచ్చదనాన్ని బహుమతిగా అందించాలని వారు పిలుపునిచ్చారు. అడవుల నరికివేత, రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యం వల్ల భూతాపం పెరిగిపోతోందన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భూమి మీద జీవరాశి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని వివరించారు. అందుకే ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.డి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాదిరి దేవేందర్ రాజు , కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,సపనదేవ్, ప్రతాప్, ప్రకాష్ రావు, సాయి తేజ, వెంకటేశ్వర్లు,మతీన్, నరేష్,రాజన్ సింగ్, ఎం.డి.ఆర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు మరియు ఫౌండేషన్, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఋణమాఫీ పై హర్షం వ్యక్తం చేసిన రేవంత్ మిత్రమండలి నాయకులు

మాడ్గుల జూన్ 2 (నిజం చెపుతాం): ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీకి సంబంధించిన విధివిధానాలు ఖరారు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చి ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణాలు కలిగిన రైతులందరికీ రుణమాఫీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన క్యాబినెట్ లో సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో రేవంత్ మిత్రమండలి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాడ్గుల మండల కేంద్రంలో రేవంత్ మిత్రమండలి నాయకులు జింకల భాస్కర్,హుస్సేన్, గోవింద్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతు ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఆగస్టు15 లోపు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడం పట్ల వారు వర్షం వ్యక్తం చేశారు.

నూతనంగా ఎన్నికైన విజయ డైరీ చైర్మన్ బొజ్జ సాయి రెడ్డి

మాడ్గుల 23 జూన్ (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని కొలుకులపల్లి గ్రామానికి చెందిన బొజ్జ సాయి రెడ్డి నూతనంగా మాడ్గుల విజయ డైరీ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా ఆదివారం హైదరాబాదులోని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డిని,మంత్రి జూపల్లి కృష్ణారావును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.వ్యవసాయ అనుబంధమైన పాడి రైతుల అభివృద్ధికి సహకరించాలని నూతనంగా ఎన్నికైన బొజ్జ సాయి రెడ్డి విజయ డైరీ అభివృద్ధి కి సహాయ సహకారాలు అందిచాలని కోరగా అందుకు సానుకూలంగా ఎమ్మెల్యే కసిరెడ్డి,మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించినట్టు ఆయన తెలిపారు.అదేవిధంగా రైతులకు రావలసిన పెండింగ్ బిల్లులను ఇప్పించవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ,మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషనరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాడ్గుల మండల కేంద్రానికి చెందిన సూదిని కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

1994-95 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

తంగళ్లపల్లి, జూన్23, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి జడ్పిహెచ్ స్కూల్ పూర్వ విద్యార్థులు ఇరవై ఎనమిది సంవత్సరాల తరువాత కలిసి పండగ వాతావరణంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గత స్మృతులను నెమరు వేసుకుంటూ అప్పటి గురువులను ఘనంగా సన్మానం చేసి మెమెంటో అందించడం జరిగింది. అలాగే మన దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న తంగళ్ళపల్లి గ్రామ వాస్తవ్యులైన ఆర్మీ జవాన్లకు, వివిధ డిపార్ట్మెంట్లో పని చేస్తున్న దేశ సైనికులకు సైతం ఘనంగా సన్మానిస్తూ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 1994?95 బ్యాచ్ తరపున తంగళ్ళపల్లి గ్రామంలో గుర్తుండే పోయే విధంగా సేవా కార్యక్రమాల్లో ముందుంటామని అందరం కలిసి ముందుకు వచ్చి పాఠశాలలో మంచినీటి వసతికి మినరల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే ఒకరి కష్ట సుఖాల్లో ఒకరు పాలు పంచుకుంటూ, గత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ భవిష్యత్తులో సేవా కార్యక్రమంలో పాల్గొనాలని తీర్మానం చేసుకోవడం జరిగింది. కార్యక్రమ ఆర్గనైజర్లుగా బండి లక్ష్మణ్ గౌడ్, జలగం ప్రవీణ్ టోని, ఇటుకల అశోక్, ముక్క వాసు, రజిత, శారద, నాగరాణి, విష్ణు, పెద్దూరు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బిజీసీసీ ఆధ్వర్యంలో పదోన్నతి పొందిన టీచర్స్ కి సన్మానం

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్23, (నిజం చెపుతాం) ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ పదోన్నతులలో సిరిసిల్ల బతుకమ్మ ఘాట్ క్రికెట్ క్లబ్(బిజిసిసి)సభ్యులు నర్రా అంజన్ రెడ్డి, ఓరుగంటి చంద్రంలు స్కూల్ అసిస్టెంట్ (తెలుగు), తడుకల సురేష్ స్కూల్ అసిస్టెంట్(పిడి)గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా అధివారం ఉదయం బతుకమ్మ ఘాట్ వద్ద బిజీసీసీ ఆధ్వర్యంలో వీరికి శాలువాలతో ఘన సన్మానం చేశారు. ఈ సన్మానం పట్ల పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు బిజీసీసీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిజీసీసీ అధ్యక్షుడు కొండికొప్పుల రవి, ప్రధాన కార్యదర్శి జంగిటి మధు, బిజీసీసీ కమిటీ సభ్యులు పాపరావు, శివ శంకర్, ఆనంద్,టేకుమల్ల శ్రీకాంత్,బూర సుమన్, మారుపాక రాజు, దూస మధు, పారిపెల్లి రవికుమార్, జీడీ రవీందర్,కన్నం గంగయ్య, ఎం.పి.ఆర్ అజయ్ కుమార్, బత్తుల రవీందర్, బూర భాస్కర్, పెద్దురీ నాగరాజు, తాడూరి శ్రీనివాస్, సందవేణి రమాకాంత్, కొండాటి శ్యామ్, లక్ష్మణ్ శ్రీనివాస్, నరేష్, సాయి, నవీన్, సుదీర్ లు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తంగళ్లపల్లి, జూన్ 23, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 2009-2010 ఎస్ఎస్సి బ్యాచ్ గలా పూర్వ విద్యార్థులు అంధరు కలిసీ (గెట్ టు గెదర్) ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరు కలిసి వారి వారి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, ఆనాటి అనుభవాలను ఒకరితో ఒకరు పంచు కుంటూ, సంతోషాలను వ్యక్త పరిచారు. అనంతరం ఆనాటి పూర్వ ఉపాధ్యాయులకు, విద్యార్థుని, విద్యార్థులు ఘనంగా సన్మాన సత్కారాలు చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పూర్వ ఉపాధ్యాయులైన సత్యనారాయణ, రవి కుమార్, వేణుగోపాల్, నరెంధర్, బాబు, అటెండర్ రామచంద్రం, బాలవ్వ, విద్యార్థుని విద్యార్థులు, పాల్గొన్నారు.

రాజన్న సేవలో హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద

- పూర్ణ కుంభం తో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు

వేములవాడ,జూన్ 23,(నిజం చెపుతాం)వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని తెలంగాణ హైకోర్టు జస్టిస్ సూరేపల్లి నందా ఆదివారం దర్శించుకున్నారు. అంతకుముందు జడ్జి కి ఆలయాచకులు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.కోడె మొక్కులు చెల్లించుకున్నారు .అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఇక్కడ జిల్లా జడ్జి ప్రేమలత, వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి సుజన ఆర్డిఓ రాజేశ్వర్, డి.ఎస్.పి నాగేంద్ర చారి, ఆలయ ఈవో రామకృష్ణ, ఏఈఓ బీ శ్రీనివాస్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

రాజన్న ఆలయం, వేములవాడ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

- భక్తులకు వేగంగా దర్శనం అయ్యేందుకు చర్యలు

- రాజన్న ఆలయంలో బ్రేక్ దర్శనానికి ఏర్పాట్లు చేయాలి

- ములవాగు పై వంతెన పనులు చేపట్టాలి

- రాజన్న కోడెల సంరక్షణకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- వేములవాడలో రోడ్ల విస్తరణ పనులు త్వరగా మొదలు పెట్టాలి

- సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

వేములవాడ, జూన్ 23, (నిజం చెపుతాం) వేములవాడ రాజన్న ఆలయం పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, వేములవాడలో చేపట్టనున్న అభివృద్ధి పనులపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఆలయ ఈఓ, అధికారులతో కలిసి ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా విప్, కలెక్టర్ స్వామివారి ఆలయానికి వెళ్ళగా, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారిద్దరూ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రభుత్వ విప్, కలెక్టర్కు ఆశీర్వచనం అందజేశారు.అనంతరం విప్ మాట్లాడారు. గతంలో సమీక్షించిన పనులను త్వరగా మొదలుపెట్టి పూర్తి చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. భక్తులకు బ్రేక్ దర్శనం ఏర్పాట్లను మొదలుపెట్టాలని దీని కోసం పనులు పూర్తి చేయాలని విప్ సూచించారు.

ఆధునిక పద్ధతుల్లో షెడ్లు..

వేములవాడ రాజన్నకు ఎంతో ప్రీతి పాత్రమైన కోడె మొక్కులో కీలకమైన గోవుల సంరక్షణకు ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని విప్ ఆదేశించారు. వందలాది గోవులను సంరక్షచేలా ఆధునిక పద్ధతుల్లో షెడ్లు నిర్మించాలని ఆదేశించారు. అలాగే గోశాల మొత్తం ఫ్లోరింగ్ సీసీ చేయించాలని, గోవులకు దాన, పచ్చిగడ్డి పెట్టాలని సూచించారు.

ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి..

వేములవాడ గుడి చెరువు అభివృద్ధి పనులు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని విప్ ఆదేశించారు. ఆలయ చెరువు ఆవరణలో టూరిజం శాఖ ఆధ్వర్యంలో బండ్ పార్క్ లో కొనసాగుతున్న నిర్మాణాలను విప్, కలెక్టర్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్క్, ఇతర నిర్మాణ పనులను మ్యాప్ లు పరిశీలించి, క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఆధునిక టెక్నాలజీ వినియోగించాలని సూచించారు. పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నటరాజ విగ్రహం ఏర్పాటు పనులు పూర్తి అయ్యాయని అధికారులు తెలిపారు.

నూతన గదుల నిర్మాణం...

రాజరాజేశ్వర స్వామి వారికి భక్తుల తాకిడి పెరుగుతున్న నేపథ్యంలో వారి సౌకర్యార్థం నూతన వసతి గృహాల నిర్మించాలని ఆదేశించారు. గుడి చెరువులో 100 గదుల నిర్మాణం, బద్ది పోచమ్మ ఆలయ సమీపంలో గదుల నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించి అందుకు స్థల పరిశీలన చేశారు.పోచమ్మ ఆలయ నిర్మాణం పనుల్లో వేగం పెంచాలని సూచించారు.

వేములవాడ రెండో బై పాస్ లో 60 స్టాల్స్...

వేములవాడ రెండో బై పాస్ రోడ్డు లో రూ. 70 లక్షలతో 60 స్టాల్స్ నిర్మించనున్నమని విప్ తెలిపారు. కూరగాయల విక్రేతలుకు అనువుగా ఉండేలా ఈ పనులు చేపట్టనూనమని వీవరించారు.

రోడ్డు విస్తరణ ప్రత్యేక ప్రణాళిక..

వేములవాడ పట్టణ ప్రజ లతో పాటు రాజన్న భక్తులకు ట్రాఫిక్ కష్టాలు తీర్చేలా వేములవాడ మూలవాగు బ్రిడ్జి తో పాటు బ్రిడ్జి నుండి గుడి ముందర వరకు మొదటి ఫేజ్ లో రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని సూచించారు.రోడ్డు విస్తరణతో పాటు మూలవాగుపై బ్రిడ్జి నిర్మాణం చేయాలని అధికారులను ఆదేశించారు.

మురుగు నీరు చేరకుండా చర్యలు..

వేములవాడ గుడి చెరువు, మూలవాగు లో పట్టణంలోని మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని విప్ సూచించారు. చెక్కపల్లి క్రాస్ రోడ్, రెండో బైపాస్ రోడ్డులోని పార్క్ వద్ద మూలవాగులో కలుస్తున్న మురుగు నీటిని విప్, కలెక్టర్, అధికారులు పరిశీలించారు. పిల్ల కలువల ద్వారా గుడి చెరువు లో మురుగు నీరు చేరకుండా ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని, ఎస్ టీ పీ ప్లాంట్ నిర్మించి, నీటిని శుద్ధి చేసి వదలాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, ఈఓ రామకృష్ణ, ఆలయ ఈఈ రాజేష్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

27వ వార్డ్ ప్రధాన సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే,కలెక్టర్ కు వినతి పత్రం

- 27 వార్డ్ కౌన్సిలర్ గోలి మహేష్

వేములవాడ,జూన్ 23,(నిజం చెపుతాం) వేములవాడ పట్టణంలోని 27వ వార్డులో నెలకొని ఉన్న ప్రధాన సమస్యలను తీర్చాలని వార్డు కౌన్సిలర్ గోలి మహేష్ ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను, జిల్లా నూతన కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను కోరారు. ఆదివారం రాజన్న ఆలయంలో అభివృద్ధిపై నిర్వహించిన సమీక్ష సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలసి ఆది శ్రీనివాస్ 27వ వార్డులో పర్యటించారు. విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ మహేష్ వారిని కలిసి తమ వార్డులోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా వార్డులో అంగన్వాడి భవనం లేక పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ట్యాంక్ బండ్ నిర్మాణ స్థల సేకరణలో జాప్యం వల్ల వార్డులోని చాలామంది ప్రజలు వారి వారి స్థలాల్లో ఇళ్ల నిర్మాణం చేసుకోలేకపోతున్నారని, రూ.3కోట్లతో నిర్మించిన శ్యామకుంట మార్కెట్ ను ప్రారంభిస్తే ఎన్నో కుటుంబాలకు ఉపాధి కలుగుతుందని, పోలీస్ స్టేషన్ ముందు నుండి భగవంత రావు నగర్ ఎదురుగా 1వ బైపాస్ వరకు దారి నిర్మించాలని, గుడి చెరువులోకి మురుగు నీరు రాకుండా

శాశ్వత పరిష్కారం చూపాలని, గుడి చెరువు పక్కన ఐదు ఎకరాల స్థలం సేకరించి, అందులో పార్క్ నిర్మాణం చేసి పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని, వార్డులోని అన్ని కులాలకు సంబంధించిన కుల సంఘ భవన నిర్మాణాలకు స్థలం కేటాయించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

వేములవాడ,జూన్ 23,(నిజం చెపుతాం) చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి శనివారం రోజున సత్యం ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా రూపాదేవి చిత్రపటానికి పూలమాల వేసి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే సత్యాన్ని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాగా, రెండు రోజుల క్రితం అనారోగ్య సమస్యలతో ఎమ్మెల్యే సత్యం భార్య రూపాదేవి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. బిజీ షెడ్యూల్ వల్ల రూపాదేవి అంత్యక్రియలకు సీఎం రేవంత్ రెడ్డి హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో ఇవాళ ఎమ్మెల్యే సత్యం ఇంటికి వెళ్లి రేవంత్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాల కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం

వేములవాడ,జూన్ 23 (నిజం చెపుతాం)వేములవాడ మండలం అగ్రహారంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో తేది: 23-06-2024 ఆదివారం రోజున పాలిసెట్-2024 ప్రవేశ పరీక్షలో ర్యాంకులు సాధించిన అభ్యర్థులకు కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభమయింది.పాలిటెక్నిక్ మొదటి దశ ప్రవేశాల ప్రక్రియ చాలా కీలకమని అభ్యర్థులు తమ అభిరుచి మేరకు వీలయినన్ని ఎక్కువ ఐచ్ఛికాలు (ఆప్షన్స్) ఇవ్వాలని ప్రిన్సిపల్ డాక్టర్ బి.రాజగోపాల్ సూచించారు. పాలిసెట్ వెబ్ సైట్ ను సందర్శిస్తే గతేడాది కటాఫ్ వివరాలు లభిస్తాయి . కేటగిరీ, కోర్సు ఆధారంగా విద్యార్థులు అంచనా వేసుకొని వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకోవాలి. అయితే ముందుగా ఏ కోర్సు అంటే ఇష్టం, స్థానికంగా చదువుతారా, దూర ప్రాంతమైనా ఫర్వాలేదా అనే విషయం పై ఒక స్పష్టత రావాలి. ముందుగా ఒక జాబితాను కాగితంపై రాసుకొని ఆ తర్వాత వెబ్ ఆప్షన్స్ ఇవ్వడం మంచి పద్ధతి అని తెలిపారు. కళాశాల టెక్నటైల్ టెక్నాలజీ శాఖాధిపతి పి. ప్రభాకరచారి అభ్యర్థులు వెబ్ ఆప్షన్స్ నమోదు చేయడం గురించి వివరంగా తెలియజేశారు.పాలిటెక్నిక్ కౌన్సిలింగ్ లో ఉపన్యాసకులు

శ్రీయుతులు కృష్ణమనోహర్, శరణ్య, నరేష్, సాగర్, వహీద్ అభ్యర్థుల ధ్రువపత్రాలు పరిశీలించారు.తొలి రోజు 225 మంది అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన పూర్తయింది. కౌన్సిలింగ్ 25 వ తేది మంగళవారం వరకు జరుగుతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా లోని పాలిసెట్ ఉత్తీర్ణులైన అభ్యర్థులందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.రాజగోపాల్ కోరారు.

నూతన కలెక్టర్ ను, కలిసి శుభాకాంక్షలు తెలిపిన పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్

వేములవాడ,జూన్ 23,(నిజం చెపుతాం)బదిలీపై రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా వచ్చిన సందీప్ కుమార్ ఝాను ఆదివారం శ్రీ వేములవాడ ఈ పార్వతి రాజరాజేశ్వర స్వామి ఆలయ అతిథి గృహం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్ ను పరిచయం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు రాకేష్ శుభాకాంక్షలు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

లోకేశ్వరం,జూన్ 23(నిజం చెపుతాం) లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ , అబ్దుల్లా పూర్ గ్రామంలోనీ 2005-2006 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని జరుపుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న విద్యార్థులు 18 సంవత్సరాల తరువాత ఒకచోట కలుసుకోవడం ఎంతో సంతో షంగా ఉందని వారు తెలిపారు.ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితు లను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పించిన గురువులు కిష్టారెడ్డి, కాశిరామ్, సూర్యకాంత్ లను పూర్వ విద్యార్థులు ఘనంగా శాలువాతో సన్మానించారు. దీంతో సాయంత్రం వరకు సందడిగా గడిపారు. అనంతరం పూర్వ విద్యార్థులందరూ కలిసి సహా పంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆయుబ్, ముత్యం, భీమ్ రావు, గుజ్జు ,మీరా, సంధ్యా తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ అథ్లెటిక్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన వారికి సన్మానం

వేములవాడ,జూన్ 23,(నిజం చెపుతాం) ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అయోధ్యలో ఈనెల 5వ తేదీ నుండి ఏడవ తేదీ వరకు జరిగిన అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ పోటీల్లో చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన గంప కైలాసం (85) అనే వృద్ధుడు రెండు గోల్డ్ మెడల్ లు సాధించాడు, 400 మీటర్ల రన్నింగ్ పోటీల్లో, ఐదు కిలోమీటర్ల వాకింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి స్వర్ణ పథకాలు సాధించాడు, అలాగే చీర్లవంచకు చెందిన కంఠం రామానుజమ్మ 1500 రన్నింగ్ పోటీలో గెలుపొంది గోల్డ్ మెడల్ సాగించగా వీరిని రాజన్న సిరిసిల్ల జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ జనరల్ సెక్రెటరీ చింతలపల్లి మునీందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శేఖర్ తదితరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ నాయిని శంకర్, డాక్టర్ లక్ష్మణ్, అబ్దుల్, గంప ఆంజనేయులు,శ్రీనివాస్,ప్రసాద్, నరేష్ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ అథ్లెటిక్స్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు, జనరల్ సెక్రెటరీగా చింతలపల్లి మునీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గా శేఖర్, గడ్డం సత్యనారాయణ రెడ్డి లను ఎన్నుకున్నారు.

ఉప్పల్ సిఐ పై బదిలీ వేటు సిపి కార్యాలయమునకు అటాచ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 23,(నిజం న్యూస్) ఉప్పల్ భగాయత్ లో ప్రమజంట ను వేధించిన కేసులో నిందితుల పైన పిటి కేసు నమోదు చేసి డబ్బులు డిమాండ్ చేశారని ఆరోపణలో ఎస్ ఐ శంకర్ డీసీపీ ఆఫీసు కు అటాచ్ చెయ్యగా,,,, ఈ కేసులో నిర్లక్ష్యంగా ఉన్నారని ఉప్పల్ సి ఐ ఎలక్షన్ రెడ్డి పై కూడ బదిలీ వేటు సీపీ కార్యాలయానికి అటాచ్ చేశారువివరాల్లోకి వెళ్తే ఈ నెల 19న ఉప్పల్ భాగయెత్ లో ప్రేమజంట రాత్రి సమయంలో కారులో ఉండగా పీర్జాదిగూడ కార్పొరేటర్ తమ్ముడు అమర్ తొ పాటు మరో నలుగురు మారుతీ, ఉదయ్,రామ్ చరణ్, శశవళిలు వారి వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెడతామని బెదిరించి డబ్బులు డిమాండ్ చేశారు దీంతో ఆ యువకుడు ఉప్పల్ సెక్టర్ ఎస్ ఐ శంకర్ కు ఫిర్యాదు చేశాడు దీంతో పోకిరీలపై పిటి కేసు నమోదు చేసి అరెస్టు చేశారు ఐతే ఈ కేసులో నిందితుల వద్ద డబ్బులు తీసుకొని వారికి సహకరించారని బాధితులు డిసిపి ని ఆశ్రహించారు దీంతో నిర్లక్ష్యంగా ఉన్నారని ఉప్పల్ ఎస్ ఐ శంకర్ తొ పాటు సీఐ ఎలక్షన్ రెడ్డి నీ సీపీ కార్యాలయానికి బదిలీ చేశారు,

మారెమ్మ తల్లి దీవెనలతో ప్రజలు సుభిక్షంగా వుండాలి

జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 23 (నిజం చెపుతాం):ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డా. పేట భాస్కర్బి వర్షపు జల్లుల ప్రారంభం నుండే గ్రామ దేవతలను పూజించడంలో ప్రజలు ముందుంటారని అందులో భాగంగా మారెమ్మ తల్లి చల్లని దీవెనలతో ప్రజలను సుభిక్షంగా వుంచాలని కోరుతూ తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ మారెమ్మ తల్లి దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఆదివారం కోరుట్ల పట్టణంలోని మాదిగ, మాల కుల సంఘాల ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో మహిళలు ఊరేగింపుగా బోనాలతో వెళ్లి మారెమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈవేడుకల్లో పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ పూర్వీకుల నుండి ఆనవాయితీగా కొలుస్తున్న మారెమ్మ దేవత కోరిన కోరికలు తీర్చుడంలో ప్రసిద్ధిగాంచిందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో కుల సంఘ అధ్యక్షులు శనిగారపు రాజేష్, మోర్తాడ్ రాజశేఖర్, చిట్యాల ప్రభాకర్,చిట్యాల శ్రీనివాస్,చెట్పల్లి లక్ష్మణ్, కంబ నంది, పసుల కృష్ణ ప్రసాద్,గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

దేశం కోసం శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగం మరువలేనిది

– ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్

భైంసా, జూన్ 23 (నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలోని భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో %ూ.ూ% కాటన్ ఫ్యాక్టరీ నందు ఆదివారం జన సంఘ్ వ్యవస్థాపకులు, మహనీయులు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ "బలిదాన్ దివాస్"లి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రామారావ్ పటేల్ మాట్లాడుతూ ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహీ ఛాలెంగే అనే నినాదంతో జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్‌ప్రసాద్ దేశం కోసం ప్రాణాలర్పించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్, పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లు, భూత్ అధ్యక్షులు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

కబ్జా కోరల్లో చిక్కిన రంగసముద్రం చెరువును కాపాడాలి

– గిరి కొత్తపల్లి గ్రామస్తుల వేడుకోలు..

మాడ్గుల జూన్ 23(నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని గిరి కొత్త పల్లి గ్రామంలో ఉన్న రంగసముద్రం చెరువును అదే గ్రామానికి చెందిన ఓ దొరకు నికం పట్టా కలదు.ఆయన వద్ద హైదరాబాద్ కు చెందిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి కొనుగోలు చేసి ఆ చెరువులోకి వర్షపు నీరు రాకుండ అడ్డుకట్ట వేసి చెరువులో సాగు చేస్తున్న ఆ రియల్ ఎస్టేట్ వ్యాపారిపై సంబంధిత అధికారులు తక్షణమే చర్య తీసుకోవాలని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గోరటి కృష్ణయ్య,సురిగి శ్రీను మాట్లాడుతు గత 100 సంవత్సరాల నుండి మా గ్రామస్తులు ఈ చెరువుతో జీవనోపాధి పొందుతున్నారు. వర్షాకాలంలో ఈ చెరువు కింద ఉన్న రైతులు ఆ నీటితో వరి పంట సాగు చేసుకుని దాదాపు 100 మంది రైతులు జీవనోపాధి పొందే వారని వారు తెలిపారు.ఈ విషయంపై గతంలో గ్రామస్తులు చాలా పోరాటాలు చేసిన ఫలితం లేదని వారు వాపోయారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేల్కొని గ్రామస్తులకు న్యాయం జరిగే విధంగా కబ్జా కోరల్లో చిక్కిన రంగసముద్రం చెరువును కాపాడాలని సంబంధిత అధికారులను వేడుకొన్నారు.ఈ కార్యక్రమంలో పోతురాజు వెంకటయ్య,రుద్రాక్షల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మున్నూరు కాపు సంఘ భవనానికి శంఖుస్థాపన

– రూ.50 లక్షల నిధులు మంజూరు చేసిన జడ్పీ చైర్ పర్సన్

జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 24(నిజం చెపుతాం): జగిత్యాల జిల్లా తిప్పన్నపేట్ గ్రామ శివారులో నిర్మించనున్న జిల్లా మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత – సురేష్ ఆదివారం శంఖు స్థాపన చేశారు. జిల్లా అధ్యక్షులు ఓడ్నాల రాజ శేఖర్ అధ్యక్షతన ఈ శంఖు స్థాపన కార్యక్రమం నిర్వహించారు. జడ్పీ నుండి డిఎంఎఫ్.టి నిధుల ద్వారా రూ.50 లక్షలు జిల్లా మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణానికి కేటాయించడం పట్ల జిల్లా మున్నూరు కాపులు అంతా జడ్పీ చైర్ పర్సన్ ను ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత – సురేష్ మాట్లాడుతూ ఒక రైతు బిడ్డగా, ఒక మున్నూరు కాపు కులస్తురాలుగా నేను మన కుల సంఘం బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత స్థానిక సంస్థల ఎన్నికలలో రాజకీయాల కతీతంగా నన్ను జగిత్యాల నుండి జడ్పీటిసి గా గెలిపించి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా నియమించడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను అని పేర్కొన్నారు. జిల్లా అధిక జనాభా కలిగి ఉన్న మనకు వచ్చిన అవకాశంతో జిల్లా వ్యాప్తంగా కుల మతాలకు అతీతంగా సేవలు అందించామని తెలిపారు. జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణం, కళ్యాణ మండపం నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు కలిసి కట్టుగా అందరం కృషి చేద్దామని ఆమె పిలుపు నిచ్చారు. సభాధ్యక్షులైన జిల్లా అధ్యక్షులు ఒడ్నాల రాజ శేఖర్ మాట్లాడుతూ కుల సంఘం ఏర్పాటుకు, కళ్యాణ మండపం, భవన నిర్మాణం లకు కులాల కతీతంగా కూడా ఆర్థిక సహాయం అందజేసిన వారి వివరాలు ప్రకటించారు. వారందరికీ జిల్లా సంఘం పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా కులస్తులంతా సహకరిస్తే మరింత కులాభివృద్ధికి, సంఘాల బలోపేతానికి గ్రామాల వారీగా, మండలాల వారీగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్ రమణ, దావ సురేష్, రాచకొండ శ్రీరాములు, గోవిందుల రాజన్న, హరి అశోక్ కుమార్, పుప్పాల అశోక్, సొల్ల భీమన్న, సంఘి శేఖర్, సంగి నర్సయ్య, చుక్క గంగారెడ్డి, పడాల జలపతి, రాజిరెడ్డి, బండారి విజయ్, కొలగాని మధు సుదన్, వజ్రక్క, చీటి లక్ష్మి నారాయణ, అయ్యేరీ సుధాకర్, లైషెట్టి నారాయణ, దావా శేఖర్, అత్తినేని గంగారెడ్డి, లైశెట్ట్ వెంకట్, జంగిలి చంద్రమౌళి, పల్లికొండ మహేష్, తేలు రాజు, నత్తి రాజ్ కుమార్, కోల శ్రీనివాస్, గాండ్ల స్వామి, ఆరే మల్లేష్, పోచంపేట్ నరేష్, చిట్ల అంజన్న, మహిపాల్ తదితరులతో పాటు జిల్లా లోని వివిధ ప్రాంతాలకు చెందిన మున్నూరు కాపులు హాజరయ్యారు.

చెరువులను చేరపడుతున్న మట్టి మాఫియా

– అడ్డగోలుగా మట్టితవ్వకాలు.
– కనుమరుగు కానున్న కల్వకోల్ చెరువు.
– చెరువును కాపాడాలని ప్రజల వేడుకోలు.

మహేశ్వరం, జూన్ 23 నిజం, న్యూస్ ప్రతినిధి: మండలానికే అతిపెద్ద చెరువు అయినా కల్వకోల్ పెద్ద చెరువు మట్టి మాఫియా చేతిలో చిక్కుకుంది. గత వారం పది రోజుల నుంచి చెరువులో మట్టి తవ్వకాలు జోరుగా కొనసాగుతున్నాయి. తద్వారా భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని స్థానిక ప్రజలు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇంత పెద్ద మొత్తంలో కల్వకొల్ చెరువులో మట్టి తవ్వకాలు చేపడుతున్న సంబంధిత రెవెన్యూ అధికారులు గానీ, ఇరిగేషన్ అధికారులు గాని , పోలీసులు గాని అటు చూసి చూడనట్టుగా వ్యవరించడంతో ప్రజలు అధికారులపై అసహనం వ్యక్తపరుస్తున్నారు. రాత్రి వేళల్లో కోళ్ల పడకల్, దుబ్బచర్ల, పోరండ్ల గ్రామాలలో మట్టి దందాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నాయి. గతంలో ఈ కల్వ కోల్ చెరువులో మిషన్ కాకతీయ పనులను గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో మాజీమంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా మిషన్ కాకతీయ పనులు చేపట్టడం జరిగింది. మట్టి మాఫియా దారులు అసైన్ భూముల్లో, వక్ బోర్డు, చెరువులు, కుంటలను ఆసరా చేసుకొని రాత్రి వేళలో జోరుగా మట్టితోవ్వకాలు కొనసాగిస్తున్నారు. మట్టి మాఫియా దారులు రాత్రి 10 గంటల నుండి పనులు ప్రారంభించి ఉదయం 6 గంటల వరకు పనులను కొనసాగిస్తుంటారు. మట్టి వ్యాపారదారులు ఒక్కొక్క టిప్పర్ కు రైతుల నుండి వెయ్యి రూపాయలకు కొని బయట వ్యక్తులకు 5000 నుండి 6000 వరకు అమ్ముతున్నారనే విమర్శలు సర్వ త్ర వెలువడుతున్నాయి. ఇంత పెద్ద మొత్తంలో మండల కేంద్రంలో రాత్రిపూట అక్రమ మట్టి దందా జరుగుతుంటే అధికారులు నిమ్మకు నీరతి నట్టు వ్యవహరిస్తున్నారని ప్రజల నుండి ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. మట్టి మాఫియా వారు తన అంగ బలం, ధన బలంతో తమను ఎవరు ఏం చేయలేరనే విధంగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. రాత్రిపూట టిప్పర్లు ఎక్కువగా తిరుగుతుండడంతో గ్రామాలలో ప్రజలకు నిదురా లేకుండాచేస్తున్నారని రైతులు వాపోతున్నారు.రాత్రి సమయంలో మట్టి టిప్పర్లు తిరుగడంతో రోడ్లు దెబ్బతింటున్నాయని శబ్ద కాలుష్యం వెలుబడుతుందని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. మట్టి దందాలు నడిపే అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకొని మన ప్రాంత వనవరులను ముందు తరాలకు అందే టట్లు కాపాడలని ప్రజలు రైతులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ మట్టి దందాలను నడిపే వారిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఇరిగేషన్ ఏఈ గోవింద్: ...

మండలంలోని చెరువులలో గానీ, కుంటలలో గాని మట్టిని తరలించినట్లయితే చట్టపరంగా వారి పైన కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే కల్వకోల్ చెరువులో అక్రమంగా మట్టిని అమ్ముతున్నారనే సమాచారం రావడంతో అక్కడ మట్టిని సీజ్ చేయడం జరిగింది. ఆ మట్టి మాఫియా వారి పైన కూడా కేసులు నమోదు చేశాం. మండలంలో ఏ చెరువులోనైనా, కుంటల్లో నైనా అక్రమంగా మట్టిని తరలిస్తే వారిపైన చట్టపరంగా కేసులు నమోదు చేస్తాం.

మోడీ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా కార్మికలోకం ఉద్యమించాలి

– తిరుపతయ్య మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

భద్రాచలం జూన్ 23 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టీ యు) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ఇల్లందు పట్టణంలోని అమరుడు కా..ముక్తార్ పాషా ప్రాంగణం (బాలాజీ కన్వెన్షన్, హోల్ కరెంట్ ఆఫీస్ సెంటర్) నిర్వహించారు.కౌన్సిల్ కు ముందుగా కొత్త బస్టాండ్ నుండి కరెంట్ ఆఫీస్ సెంటర్ వరకు కార్మిక వర్గ ప్రతినిధులతో ర్యాలీ నిర్వహించారుఅమరులకు సంతాప సూచికగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు ఆరెళ్ళి కృష్ణ సుత్తి కొండవలి జెండాను ఎగురవేసి కౌన్సిల్ కి అధ్యక్షత వహించారు. అమరుడు కా..ముఖ్తార్ పాష చిత్రపటానికి పూలమాలవేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి విప్లవ జోహార్లు అర్పించారు. కౌన్సిల్ కు ముఖ్య వక్తగా వచ్చిన మానవ హక్కుల వేదిక (హెచ్ ఆర్ ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా కార్మిక లోకం పోరాడాలని పిలుపు నిచ్చారు. ఫాసిస్టు ప్రభుత్వం నియంతృత్వాన్ని పెంచి పోషిస్తుందని అన్నారు. సమానత్వాన్ని అంగీకరించదని, ప్రశ్నించేహక్కునుకాలరాస్తుందన్నారు.జాతీయ వాదాన్ని హిందు జాతీయ వాదంగా మారుస్తున్నారు. హేతువాదులైన గౌరీ శంకర్, దబోల్కర్, కల్బుర్గి, గోవింద్ పన్సారీ లాంటి మేధావులను హత్య చేయించిన సంస్కృతి మతోన్మాద సంస్థకు ఉందన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలైన బ్యాంక్, రైల్వే, ఓడరేవులు విమానయానం, ఇన్సూరెన్స్ కంపెనీలను ప్రైవేటీకరణ చేస్తున్నారని విమర్శించారు. ఆపరేషన్ కగార్ పేరిట దండకారణ్యంలో ఆదివాసీలపై మోడీ ప్రభుత్వం దాడులు చేస్తుందన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు ప్రభుత్వం పెంచి పోషిస్తుందని ఆయన విమర్శించారు. ప్రైవేట్ మతోన్మాద సైన్యాలను తయారు చేసి అబద్ధపు ప్రచారాలు చేస్తూ ప్రజాస్వామిక వాదులపై దాడులు చేస్తుందన్నారు. కార్మిక హక్కుల కోసం, సమాన పనికి సమాన వేతనం, ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేట్ పరానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు బి భాస్కర్, ఐ ఎస్ టీ యు జాతీయ నాయకులు చీకట్ల వెంకటేశ్వర్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ఎం రామకృష్ణ, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వనాథ్, కోశాధికారి పి వరదయ్య, రాష్ట్ర నాయకులు ఎస్ కె మదార్, బి రాంసింగ్ సిపిఐ(ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఊక్లా నాయక్, పి ఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు సరళ, పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సాంబ తదితరులు పాల్గొన్నారు.

శ్యామ ప్రసాద్ ముఖర్జీ కి నివాళు లర్పించిన బిజెపి నాయకులు

లోకేశ్వరం, జూన్ 23 నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ యొక్క పూర్వ నామమైన భారతీయ జన సంఘ్ యొక్క వ్యవస్థాపకులు కేంద్ర మంత్రి జాతీయ వాది ఉత్తమ పార్లమెంటేరియన్ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ యొక్క బలిదాన దివస్(పుణ్యతిథి) సందర్భంగా ఆయనకు ఆదివారం కిష్టాపూర్ భారతీయ జనతా పార్టీ తరపున శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ ..డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘంలో పనిచేసి భారతీయ జన సంఘ్ పార్టీ(ప్రస్తుత భారతీయ జనతా పార్టీ బిజెపి) ని స్థాపించి దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం పొందిన వ్యక్తి, ముఖర్జీ భారతీయ జన సంఘం ద్వారా మరియు రాష్ట్రీయ స్వయంసేవ సంఘం యొక్క విలువలతో జాతీయవాదాన్ని హిందుత్వ వాదాన్ని ప్రగాఢంగా విశ్వసించి హిందూ మెజార్టీ ప్రజలకు అండగా నిలబడడం జరిగింది. స్వాతంత్ర సంగ్రామ సమయంలో ముఖర్జీ ముస్లిములకు వ్యతిరేకి కాకున్ననూ పాకిస్తాన్ ఏర్పాటును కోరుకొనే మహమ్మద్ అలీ జిన్నా యొక్క ముస్లింలీగ్ ద్విజాతి సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన హిందూ రాజకీయ నాయకుల పంథాను అనుసరించి వైదిక భారతదేశంలో దేశం మొత్తానికి హిందువులు, ముస్లిములకు ఒకే విధమైన పౌర స్మృతి ఉండాలని ఉద్ఘాటించారు. గోహత్య, కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370 రాజ్యాంగ ప్రకరణపై కూడా వ్యతిరేకించాడు. కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే భారతీయ జాతీయ కాంగ్రెసు విధానాన్ని ముఖర్జీ వ్యతిరేకించాడు. ఒక రాష్ట్రానికి ప్రత్యేక జెండా, ప్రధానమంత్రి ఉండటాన్ని తీవ్రంగా నిరసించాడు. ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానమంత్రులు, రెండు జాతీయ పతాకాలు ఉండటాన్ని సహించలేమని పేర్కొన్నాడు.తమ దేశంలో నివసించడానికి ఒక రాష్ట్రంలో అర్హత లేకపోవడానికి, గుర్తింపు చూపవలసి రావడం తదితర కారణాల వల్ల 1953లో కాశ్మీర్ వెళ్ళి నిరాహారదీక్ష చేయాలని నిర్ణయించి సరిహద్దు వద్ద మే 11 న అరెస్టు అయ్యాడు. అతని ప్రయత్నం వల్ల గుర్తింపుకార్డు నియమం తొలిగించబడిననూ అంతవరకు ముఖర్జీ సజీవంగాలేడు. జూన్ 23, 1953 న కస్టడీలోనే ముఖర్జీ ప్రాణాలు వదిలాడు.భారత జాతీయ వాది హిందుత్వవాది అయిన ఈ గొప్ప నాయకుడికి శతకోటి ప్రణామములు చేస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని బీజేపీ నేతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముధోల్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్ , లోకేశ్వర మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కైరి శ్రీకాంత్ గౌడ్ పోలింగ్ బూత్ అధ్యక్షుడు కైరి మహేష్ గౌడ్ కిష్టాపూర్ మాజీ ఉపసర్పంచ్ సురేందర్ యువ నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల 7వ ఆత్మీయ కలయిక

చేవెళ్ల, జూన్23 (నిజం న్యూస్) చేవెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1981-82 బ్యాచ్ లో పదవ తరగతి చదివిన నాటి విద్యార్థులు ఆదివారం మండల పరిధిలోని ఓ ఫామ్ హౌస్ లో 7వ ఆత్మీయ కలయిక సమావేశం నిర్వహించుకున్నారు. ఈ అపూర్వ కలయిక కార్యక్రమంలో 45 మంది పూర్వ విద్యార్థులు హాజరై తమ చిన్ననాటి జ్ఞాపకాలతో పాటు ఆటపాటలతో హోరెత్తించారు. తమ బ్యాచ్ ద్వారా ఇప్పటివరకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామని, ఇకముందు చేపట్టబోయే కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి సేవా కార్యక్రమాలపై పలు తీర్మానాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో 1981-82 బ్యాచ్ గౌరవాధ్యక్షులు మల్గారి రమణారెడ్డి, అధ్యక్షులు రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్యదర్శి పెంటయ్య, సంయుక్త కార్యదర్శి జీ సత్యనారాయణ గౌడ్, భాగ్యలక్ష్మి, భారతి, ఇందిర, మందుముల ప్రభు, మాణిక్యరెడ్డి, భోజిరెడ్డి, సురేందర్ రెడ్డి, శంషోద్దీన్, విఠల్ రెడ్డి, బుచ్చిరాములు, సుధాకర్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా కణితి ప్రశాంత్ ఎన్నిక

చింతలపాలెం : జూన్ 23 (నిజం చెపుతాం) మండల పరిధిలోని గుడిమల్కాపురం గ్రామానికి చెందిన ఎమ్మార్పిఎస్ నూతన మండల అధ్యక్షుడిగా కణితి ప్రశాంత్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశానికి ఎంఎస్పి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యాదాకుల రాజన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్ మాదిగ, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ జూలై 7న వరంగల్ లో జరుగే మాదిగల ఆత్మీయ కవాడ్ ను విజయవంతంగా చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చింతలపాలెం మండల ఎమ్మార్పిఎస్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో మండల అధ్యక్షుడిగా కణితి ప్రశాంత్, మండల ప్రధాన కార్యదర్శిగా వినోద్ కుమార్ ను ఎన్నుకొని నియామక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండపల్లి ఆంజనేయులు మాదిగ, సూర్యాపేట జిల్లా జిల్లా అధికార ప్రతినిధి ఏపూరీ రాజు మాదిగ, ఎంఎస్పి హుజూర్నగర్ ఇన్చార్జి బచ్చలకురి ప్రసాద్ మాదిగ, అదే విధంగా చింతలపాలెం, శోభనాద్రి గూడెం, గుడిమల్కాపురం గ్రామాలకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి స్నేహితులు చేయూత

పెనుబల్లి : జూన్ 23 (నిజం చెపుతాం) వి ఎం బంజర్ ఉన్నత పాఠశాలలో 1988-89 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు మృతి చెందిన తమ స్నేహితుడి కుటుంబానికి ఆదివారం రూ. 56,000 ఆర్థిక సహాయం అందించారు. పెనుబల్లి మండలం లంకపల్లి కి చెందిన కుంభగిరి దాసు(51) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ కుటుంబానికి పూర్వ విద్యార్థులు అంతా కలిసి సేకరించిన రూ 56,000 మృతుని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో టి సత్యనారాయణ, నాళ్లా నాగేశ్వరరావు, చలమాల విఠల్ రావు, దేవిడ్, మరిదు వాసు, పరిమి రాఘవ కుమార్, మిద్దె స్వామి, యలమంచిలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పాయం ని పరామర్శించి రాములమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన ఏఐటీయూసీ నాయకులు

- రాములమ్మ సేవలు చిరస్మరణీయం వాసిరెడ్డి సీతారామయ్య.

భద్రాచలం జూన్ 23 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాయం రాములమ్మ సేవలు చిరస్మరణీయమని మహిళా లోకానికి ఆమె స్ఫూర్తి దాయకమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కమిటీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు, మాతృమూర్తి నీ కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ని ఆదివారం ఆయన స్వగృహంలో ఏఐటియుసి నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య ఏఐటీయూసీ నాయకులు మరియు అనుచరులతో కలిసి పరామర్శించారు, భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యురాలిగా మణుగూరు ప్రాంతంలో పాయం రాములమ్మ తన భర్తతో కలిసి పాల్గొన్న అనేక భూ పోరాటాలు సాధించిన విజయాల గురించి ఆమె ప్రత్యేకతను గుర్తు చేసుకున్నారు, రాములమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు, ఈ సందర్భంగా రాములమ్మ సేవలను కొనియాడారు, ఆమె మృతికి సంతాపం తెలియజేయడంతో పాటు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు, ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ,కేంద్ర కమిటీ సభ్యులు వంగా వెంకట్, కృష్ణమూర్తి,మణుగూరు బ్రాంచ్ కార్యదర్శివైరాంగోపాల్ ,రామనర్సయ్య, మేకల ఈశ్వర్ ,శనిగరపు కుమార్ స్వామి, జానకి ప్రసాద్, సత్యనారాయణ, ఎండి ఇమాముద్దీన్, భీమ్ సేన్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్య పై సర్వే

పెనుబల్లి : జూన్ 23 (నిజం చెపుతాం) భారత ప్రజాతంత్ర యువజన సమైక్య ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలు, ఉపాధి అవకాశాలువాటి సమస్యలపై ఆదివారం సర్వే నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సత్తెనపల్లి నరేష్ జిల్లా కమిటీ సభ్యులు భూక్య ప్రసాద్,పెనుబల్లి మండల అధ్యక్షులు కే అప్పారావు పాల్గొని గ్రామంలోని సమస్యలపై చర్చించారుఈ సందర్భంగా సత్తెనపల్లి నరేష్ మాట్లాడుతూ చదువుకున్న నిరుద్యోగ యువత గ్రామాలలో డిగ్రీలు పీజీలు చేసి ఉద్యోగ అవకాశాలు లేక వ్యవసాయ కూలి పనులకు మరియు ఉద్యోగాలు రాక వస్తాయనే నమ్మకాన్ని కోల్పోయి వివిధ రకాల వ్యసనాలకు అలవాటు పడి వారి జీవితాన్ని వారు సర్వనాశనం చేసుకుంటున్నారు ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు సంవత్సరానికి ఇస్తానని చెప్పింది కానీ మూడోసారి అధికారులకు వచ్చిన ఇంతవరకు ఎటువంటిఉద్యోగ ఉపాధి కల్పనకి ఆలోచించే ప్రసక్తి లేకుండా పోయింది అంతేకాకుండా ఎవరైనా ప్రభుత్వాలని ప్రశ్నిస్తే వారిని అక్రమ కేసులు బనాయించి వాటిని వివిధ రకాలుగా ఇబ్బందులకు గురి చేయటం జరుగుతుంది. దీనిపట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి నిరుద్యోగ యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ఇస్తానన్న నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేసింది లేని పక్షంలో గ్రామీణ స్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పోరాటాలకు సిద్ధమవుతామని ప్రభుత్వాలను హెచ్చరించింది

అడవిపంది మాంసం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల పైన కేసు నమోదు

- మధిర రేంజ్ పరిధిలో అడవి పంది మాంసం లభ్యం.

- ఇద్దరు నిందితులను అదుపులో తీసుకున్న అటవీ సిబ్బంది.

బోనకల్ : జూన్ 23 (నిజం చెపుతాం) మధిర రేంజ్ పరిధిలో బోనకల్ మండల పరిధిలో చొప్పకట్లపాలెం శివారులో ఆదివారం అడవి పందిని వేటాడుతున్న ఇద్దరు వేటగాళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి అడవి పంది మాసాన్ని గుర్తించటం జరిగినదని మధిర ఫారెస్ట్ రేంజ్ అధికారిని విజయలక్ష్మి తెలిపారు. చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన వెంకయ్య తండ్రి ముత్తయ్య,బోనకల్ మండలం చిరునోముల గ్రామానికి చెందిన మొగిలి అద్దయ్య తండ్రి గోపయ్య అనే వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఆర్ఓ వెంకటలక్ష్మి, బీట్ ఆఫీసర్లు సూరిబాబు, విజయ్ సురేష్ రాజేందర్ ఉపేంద్రయ్య లు పాల్గొన్నారు.

మరిపెడ మండల లైవ్ ఇన్చార్జిగా దేవేందర్

డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ జూన్ 23 నిజం న్యూస్ లైవ్ లంబాడీల ఐక్యవేదిక మరిపెడ మండలం ఇన్చార్జిగా లచ్యతండా గ్రామపంచాయతీకి చెందిన గుగులోతు దేవేందర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డా. రాజ్ కుమార్ జాదవ్ ఆదేశానుసారం లైవ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి గుగులోతు రమేష్ నాయక్ నియామక పత్రాన్ని దేవేందర్ కి అందజేశారు. తర్వాత జరిగిన కార్యక్రమంలో మీడియాతో మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి తమ వంతు కృషిగా అందరూ కలిసి పనిచేస్తూ ప్రతి ఒక్కరికి సహకారం అందించాలని అన్నారు. తన ఎంపికకు సహకరించిన లైవ్ పెద్దలు డా. రాజ్ కుమార్ జాదవ్ మరియు రమేష్ నాయక్ కి ఈ సందర్భంగా దేవేందర్ కృతజ్ఞతలు తెలిపారు

కాంట్రాక్ట్ కార్మికుల సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షునికి ఆత్మీయ సన్మానం

రామగుండం జూన్ 23, (నిజం చెపుతాం) రిపోర్టర్బసంత్ నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారంలో గత వారం నిర్వహించిన కాంట్రాక్ట్ కార్మికుల సంఘం అధ్యక్షులుగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్మిక పక్షపాతి బడుగు బలహీనుల ఆశాజ్యోతి రామగుండం ముద్దుబిడ్డ కౌశిక్ హరి కి అంతర్గాం మండల కేంద్రంలోని నూకాంబిక అమ్మవారి ఆలయ ఆవరణలో, మండల ప్రజా ప్రతినిధులు కౌశిక హరి అభిమానులు నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ,రామగుండం కౌశిక లతా-హరి తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో... నిర్వహించిన ఈ కార్యక్రమంలో తిరుపతి నాయక్ మాట్లాడుతూ... దశాబ్దాల కాలంగా కార్మికుల హక్కుల సాధనే లక్ష్యంగా ఈ ప్రాంతంలో అనేకమైన పోరాటాలు చేసి కార్మికుల బంధువుగా నిలుస్తున్న నాయకులు కౌశిక హరి అని అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా లాఠీ చార్జీలు చేసిన దౌర్జన్యంగా కేసులు పెట్టిన కార్మికుల హక్కుల సాధనకై అనేకమైన పోరాటాలు చేసిన నాయకుడు అని అన్నారు మొన్న జరిగిన బసంత్ నగర్ కాంట్రాక్టు కార్మికుల ఎన్నికల్లో మద్యం ఏరులై పారిందని ,ఎన్నడూ లేని విధంగా.. విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేసిన కూడా కార్మికులంతా కౌశిక హరి పక్షాన నిలబడి అధ్యక్షుడిగా గెలిపించుకున్న సందర్భంగా, అంతర్గాం మండల ప్రజలు నాయకులు ఆత్మీయ సన్మానానికి ఆహ్వానించుకొని ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత కౌశిక లతా-హరి మాట్లాడుతూ.. ప్రజల కోసం పోరాటాలు చేయాల్సి వచ్చినప్పుడు ఎన్ని కేసులు అయినా ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబతానని, ఈ ప్రాంతంలో పనిచేస్తున్న కార్మికుల పక్షాన నిలబడి చివరివరకు పోరాడుతానని అన్నారు బసంత్ నగర్ కార్మిక సంఘం ఎన్నికల్లో ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన ఎన్ని ప్రలోభాలు పెట్టిన లొంగకుండా నన్ను గెలిపించుకొని కార్మికులు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని వారి ఆర్థిక అభివృద్ధి కొరకు వారికి రావలసిన హక్కుల కొరకు నిరంతరం పోరాటం చేసి, వాళ్ళ హక్కుల సాధనకై అడుగులు వేస్తానని అన్నారు. ఎన్నికలు ఏవైనా గెలుపోటములు సహజమని గెలిచిన తర్వాత ఈ ప్రాంత ప్రజలపై కక్ష సాధింపు చర్యలు చేయడం సమంజసం కాదని అన్నారు .పార్టీలు వేరైనా ప్రజా శ్రేయస్సు కొరకు పనిచేసేటువంటి నాయకులు ఈ ప్రాంతంలో కక్ష సాధింపుకు పూనుకోవడం దురదృష్టకరమని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఆముల నారాయణ, మండలంలోని గ్రామాల సర్పంచులు, కుర్ర వెంకటమ్మ ,నూకరాజు తుంగపిండి సతీష్, ధరణి రాజేష్ ,బండారి ప్రవీణ్, కొల్లూరి సత్య, సతీష్, గంగాధరి దేవమ్మ, రాములు సందెల, దివ్య, మల్లేష్ లతోపాటు ఎంపీటీసీ శరణ్య, మధుకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మీ, మహేందర్ రెడ్డిలు, గ్రామాల ఉపసర్పంచులు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అభిమానులు, సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ మాజీ చైర్మన్ గిట్ల శంకర్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను సాధిద్దాం

- డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 23(నిజం న్యూస్) నర్సంపేట నియోజకవర్గం లో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపెల్లి నర్సింహరాములు అధ్యక్షతన ప్రముఖ పార్లమెంటేరియన్, జాతీయవాది, మాజీ కేంద్ర మంత్రి, జన్ సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు, శ్రీ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి పుణ్యతిథి సందర్భంగా వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా నాయకులు డా,,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి , కంటెస్టెడ్ జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి పుల్లారావు , జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ , పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి , దళిత మోర్చా జిల్లా కో- కన్వీనర్ కూనమల పృధ్వీరాజ్ గారు హాజరై డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహి చలేగా అంటూ జాతి జాగృతికై గళమెత్తిన మార్గదర్శి , నిరంతరం దేశం కోసమే తపించిన మహర్షి శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. హిందువుల హక్కులకై గొంతెత్తి నినందించిన చైతన్య దీప్తి భారతీయ జన సంఘ్ ని స్థాపించి హైందవ ఏకీకరణకు తోడ్పడిన ఉద్యమ స్ఫూర్తి శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి ఆశయాలను సాధించే విధంగా పని చేస్తూ మందుకు సాగుదామని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట 2 వార్డ్ కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్ , రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి , నియోజకవర్గ ఐటీ %డ% సోషల్ మీడియా కన్వీనర్ కోమండ్ల సప్తగిరి రెడ్డి , పట్టణ ప్రధాన కార్యదర్శి గుడూరు సందీప్ , పట్టణ ఉపాధ్యక్షులు శివాంజన్ సింగ్ , పట్టణ యువ మోర్చ అధ్యక్షులు అచ్చ దయాకర్ , చెన్నరావుపేట మండల సోషల్ మీడియా కన్వీనర్ కీసరి సాంబరాజు , సీనియర్ నాయకులు పొదిల్ల రామ్ చందర్ , యువ మోర్చ నాయకులు అన్వేష్, భవాని శంకర్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళు లు అర్పించడం జరిగింది..

ముఖ్యమంత్రి కి ప్రధానమంత్రికి లేఖ ద్వార తన గోడును వివరించిన సామాన్యుడు

- కాట కుమారస్వామి



చెన్నరావుపేట్ రిపోర్టర్ జూన్ 23(నిజం న్యూస్)10 సంవత్సరాల నుండి వ్యవసాయం మిర్చి పంట సాగులో నష్టాల పాలు ఆర్థిక వనరులు చేకూర్చే విషయంలో నాటు కోళ్లు పెంపకం లాభదాయం అని చేపట్టి అందుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకు ముద్ర లోన్ కోసం అప్లై చేయగా బ్యాంకు వారు సంవత్సరం పాటు తిప్పించుకుంటూ అట్టి విషయాన్ని ఆర్.బి.ఐ హైదరాబాద్ కి లేక ద్వారా రాయగా వారు స్పందించి బ్యాంకు వారిపై విచారణ చేపట్టగా నాకు షెడ్డు కు దారి లేదు అని రిజెక్ట్ చేశారని నాకు వివరించగా, ఇప్పుడు దారి ఉంది .సిబిల్ స్కోర్ ఉంది . రిజిస్ట్రేషన్ ఉంది ,ట్రేడింగ్ లైసెన్స్ ,ఐటీ రిటర్న్ ,లేబర్ లైసెన్స్ ,కొటేషన్ ఉన్నప్పటికీ లంచం ఇయ్యనందున వారు నిరాకరిస్తూ గత ఆరు నెలల క్రితం 1, 80000 మూడు ఆవులను తీసుకొని నా కుటుంబ ఉపాధి కోసం విజయ డైరీ కి పాలు పోస్తూ జీవనం కొనసాగిస్తున్న క్రమంలో వర్షాల కారణంగా పశువులు తడిసి అనారోగ్యానికి గురైతయనితెలిసి ప్రభుత్వం చేపట్టిన పథకాలు ముద్ర లోను పి ఎం పి జి పి లోను విషయాన్ని ప్రభుత్వం ప్రకటించడంతో నేను భారత పౌరుడు అయిన నాకు కూడా వర్తిస్తుంది తెలిసి ఇట్టి విషయాన్ని బ్యాంకర్ల దృష్టికి తీసుకెళ్తే మళ్ళీ వారు అదే తంతు దాని కారణంగా వర్షాలకు తడిసి నష్టం జరుగుతుంది నాకు ప్రభుత్వ పథకాలు అందకపోగా ప్రజల కోసం ప్రభుత్వాలు చేపట్టినప్పటికీ చిందిస్థాయిలో యువతకు పేద ప్రజలకు ఎలాంటి వనరులు అందడం లేదు పేరుకే ఎవరికి చెప్పినా లాభం లేదు అని తెలిసి న్యాయం జరగదనితెలిసి ఇట్టి విషయాన్ని పథకాలు ఎవరైతే అమలు చేశారు వారికి ఈ విషయాలు చెప్పాలని నిర్ణయం తీసుకొని వారిరువురికి లేక ద్వారా నా దగ్గర ఉన్న నేను అరుణ్ణి నిరూపించుకుని ప్రతి ఒక్క ఆధారాన్ని కోడి పిల్లలు చనిపోయిన ఫోటోలు పంపడం జరిగింది ప్రభుత్వ పథకాలు పేరుకే కానీ అమలు అయిన దాకాల నేను అయితే చూడలేదు అమలువైన అంటే ముడుపులు ఇవ్వాల్సిందే చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నుండి సంక్షేమ పథకాలు రోజువారిగా ఎన్ని పథకాలు పెట్టినప్పటికీ బ్యాంకు నిర్లక్ష్యం వల్ల సామాన్యులకు అది అందరాని పండు మాదిరి మారింది ఈరోజు వర్షాలకు కోడి పిల్లలు 300కు పైగా చనిపోగా షెడ్డు శీతలమైపోయింది ఆవులు తడుస్తున్నాయి అంటూ ఎంతో బ్యాంకు సిబ్బందికి చెప్పిన వారు వినడం లేదు ఇట్టి విషయాన్ని ఈ సంక్షేమ పథకాలు ప్రజలకు అందడం లేదు అని లేక ద్వారా పీఎంకు మరియు సీఎంకు రాసి జరుగుతున్న అన్యాయాల గురించి ప్రజలను పట్టించుకునే నాధులు బ్యాంకు సిబ్బంది నుంచి వెళ్లిరాన్ని గూడు వినిపించుకుంటూ నాకు జరిగిన నష్టాన్ని మరి ఇంకెవరు జరగకూడదు అని లేఖలో ప్రాధయపడం జరిగింది

పాపయ్య పేట పిఎస్ హెచ్ఎం గా పత్తి నర్సింహారెడ్డి

చెన్నారావుపేటరిపోర్టర్ జూన్ 23(నిజం న్యూస్)చెన్నారావుపేట ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న పత్తి నరసింహారెడ్డి ఇటీవల ప్రభుత్వం పదోన్నతులు కల్పించడం ద్వారా పదోన్నతి పొంది పాపయ్యపేట ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిగా వెళ్లడం జరిగింది. చెన్నారావుపేట గ్రామ వాస్తవ్యులు 28 సంవత్సరాల అనుభవం గల పత్తి నర్సింహారెడ్డి పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిగా రావడం చాలా సంతోషదాయకమని ఉపాధ్యాయులు కుమారస్వామి, శాంతా మేరీ ,సునీత ఆనందం వ్యక్తం చేశారు.

రైతు రుణమాఫీ ఇవ్వడంతో రైతు కుటుంబాలలో సంబరాలు

గార్ల, జూన్ 23, నిజం న్యూస్:-రూ. 2లక్షల వరకు రుణ మాఫీ చేస్తామన్నడంతో రైతును రాజు చేయడమేనని, రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకుని 2018 నుండి తీసుకున్న 5 ఏళ్ల లోపు రుణాలని మాఫీ చేయనున్నట్లు గార్ల మండలం అధ్యక్షులు ధనియాకుల రామారావు గార్ల వర్తక సంఘ భవనంలో ఆదివారం నాడు ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి తెలిపారు.రైతు రుణమాఫీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి, రైతుల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు గుండా వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసిన చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గార్ల మండల కాంగ్రెస్ పార్టీ తరఫున అభినందనలు తెలుపుతూ, తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతున్నట్లు రామారావు తెలిపారు. మండలంలోని స్థానిక ప్రధాన సమస్యలపై కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలకు సంక్షేమ పథకాలు, కరెంటు గ్యాస్ నీరు హాస్పిటల్ సమస్యలపై నిత్య%శీ% స్పందిస్తూ పరిష్కారం మార్గం వైపు అధికారులను సంప్రదిస్తూ పరిష్కారం చేసేటట్లు నిత్యం కృషి చేస్తామని విలేకరుల సమావేశంలో తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో గార్ల మండల కాంగ్రెస్ నాయకులు, రామ్ సింగ్ మీరా పటాన్,పాషా కొల కుమార్ గౌడ్, సుందర్ పాలేరు వెంకన్న నవీన్ సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

లంబాడి ఐక్యవేదిక డోర్నకల్ ఇన్చార్జిగా ప్రవీణ్ నాయక్

- డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ధన్యవాదాలు.

- లంబాడి ఐక్యవేదిక కోఆర్డినేటర్ రమేష్ నాయక్ కి ధన్యవాదాలు.

డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ జూన్ 23 నిజం న్యూస్మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం ఎలమంచిలి తండ గ్రామపంచాయతీకి చెందిన బానోతు ప్రవీణ్ నాయక్ ను లంబాడి ఐక్యవేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు రమేష్ నాయక్ డోర్నకల్ నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించడం జరిగింది. ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ లంబాడీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, రాష్ట్ర కోఆర్డినేటర్ రమేష్ నాయక్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. నా మీద నమ్మకంతో రాష్ట్ర అధ్యక్షులు నన్ను డోర్నకల్ లంబాడి ఐక్యవేదిక ఇన్చార్జిగా నియమించినందుకు వారి యొక్క నమ్మకాన్ని ఎక్కడ వృధా కాకుండా జాతి కోసం జాతి తోడ్పాటు కోసం పనిచేస్తానని, డోర్నకల్ నియోజకవర్గంలో జాతి ఐక్యతను పెంపొందించే లక్ష్యంగా పనిచేస్తూ, లంబాడి ఐక్యవేదిక అనేది రాజకీయ పార్టీలకు అతీతంగా ఏ రాజకీయ పార్టీకి లోబడి పని చేయనని తెలియజేస్తూ, ఇప్పుడున్న ప్రభుత్వం అయినా సరే మా లంబాడి జాతి బిడ్డలకు 1.గ్వార్ బొలి ని రాష్ట్ర భాష గా గుర్తింపు కోసం మరియు రాజ్యాంగం లో 8 వ షెడ్యూల్ లో చేర్పించడానికి పాటు పడడం. 2.సేవాలాల్ మహరాజ్,శీతల,తీజ్ లాంటి గోర్ ధర్మానికి చెందిన పండగల ను రాష్ట్ర జాబితా లో చేర్పించి వాటిని సెలవు దినాలుగా పరిగణించాలి. 3.గోర్ ధర్మ వ్యాప్తి అందులో భాగంగా ప్రతి తండా లో గ్వార్ ధామ్ ల ప్రతిష్టాపన(సేవాలాల్ మహరాజ్,హతిరం మహరాజ్,సాతి యాడి. 4.ప్రతి తండా పంచాయతీ కి రెవిన్యూ పంచాయతీ గా గుర్తించలి,వాటిలో కమ్యూనిటీ హాల్ లను స్థాపించాలి. 5.కర్ణాటక తరహా లో తండా డెవలప్మెంట్ బోర్డ్ స్థాపన కు కృషి చెయడం. 6.చెల్లప్ప కమిషన్ సూచన మేరకు మైదాన ప్రాంత ఐ టి డి ఏ ల ఏర్పాటుకు కృషి చేయడం. 7టాక్ ట్రైబల్ అడ్వైజరి కౌన్సిల్ ను పూర్తి స్థాయి లో పని చేసే విదంగా చొరవ తీసుకోవడం. 8.ప్రతి జిల్లా కేంద్రం లో గిరిజన భవన్ స్థాపించి గిరిజన స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలి. 9.ప్రతి నియోజక వర్గం లో గిరిజన భవన్ స్థాపించాలి. 10.ప్రత్యేక యస్టి కమిషన్ స్థాపించాలి పై డిమాండ్లను నెరవేర్చేలని ప్రభుత్వాన్ని డోర్నకల్ నియోజకవర్గం లంబాడి ఐక్యవేదిక ఇంచార్జ్ బానోతు ప్రవీణ్ నాయక్ డిమాండ్ చేశారు.

భూపాల్ నాయక్ ఫామ్ హౌస్ ను సందర్శించిన నారాయణ నందు గిరి మహారాజ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 23,(నిజం న్యూస్)ఆదివారం కిసాన్ పరివార్ అధినేత భూపాల్ నాయక్ ఫామ్ హౌస్ లో. ఉత్తర ప్రదేశ్ కు చెందిన ప్రముఖ స్వామీజీ,సనాతన ధర్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ నారాయణ నంద్ గిరి మహారాజ్ భూపాల్ నాయక్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.వారితో పాటు ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు శివవర్మ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మూడ్ బాలు చవ్వాన్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు విష్ణు నాయక్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎడెల్లి వెంకన్న, రాందాస్ నాయక్, గోపి నాయక్ తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కార్పొరేటర్ బిల్డర్ నమిన్ల రాజు

వరంగల్ ప్రతినిధి మే(నిజం న్యూస్) అయినవోలు మండలం కక్కెరల పల్లి గ్రామం లో గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన కంజర్ల స్వామి కుటుంబాని పరామర్శించిన నమిల్ల రాజు వారి కుటుంబానికి సానుభూతి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కొమ్ముల సాయిలు పసునూరి కుమార్ కోర్నేలు మహేందర్ కుమారస్వామి వంశీ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

వేముల రాజేష్ కుమార్తె చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించిన డ్యాగల శ్రీనివాస్

నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 23(నిజం న్యూస్) నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం మండల నాయకులు వేముల రాజేష్ కూతురు సంవత్సరిక కార్యక్రమానికి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ హాజరై రాజేష్ కూతురు చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోక నవీన్ కుమార్ తో పాటు పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

సీనియర్ పాత్రికేయులు సీ.వీ.శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన రామగుండం ఎమ్మెల్యే

రామగుండం జూన్ 23 (నిజం చెపుతాం) రిపోర్టర్ రామగుండం నియోజకవర్గం పరిధిలోని, పలు బాధిత కుటుంబాలని పరామర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్.రామగుండంలోని రైల్వే స్టేషన్ ప్రాంతానికి చెందిన కొన్ని రోజుల క్రితం మాజీ పాత్రికేయులు సి.వి. శ్రీనివాస్ మరణించగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజత్ మహమ్మద్ అజీమ్ మరణించగా, విషయం తెలుసుకొని వారి నివాసానికి రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ వెళ్లి,వారి కుటుంబసభ్యుల్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి,ఏ ఆపద వచ్చిన నేనున్నానని భరోసా ఇచ్చినారు.ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు తదితరులున్నారు.

సైబరాబాద్ ఎకనామిక్స్ అఫెన్సెస్ వింగ్ లో సేవా పథకానికి ఎంపికైన డిఎస్పి తిరుపతిరావు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 23,(నిజం న్యూస్)మహబూబాబాద్ డి.ఎస్.పి, ఎన్, తిరుపతి రావు కి సేవా పతకంరావడంఅభినందనీయం మహబూబాబాద్ యంగ్ అండ్ డైనమిక్ సబ్ డివిజన్ పోలీస్ అధికారి మంచితనానికి మారుపేరు పోలీస్ శాఖకే వన్నె తెచ్చే విధంగా నిరంతరం పేద వర్గాల ప్రజలకుఅందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తున్న డి.ఎస్.పి తిరుపతి రావు కి సైబరాబాద్ ఎకనామిక్ అపెన్స్ విభాగంలో పోలీస్ సేవా పతకం రావడం చాలా సంతోషంగా ఉందని వారు పోలీసు శాఖలో మరెన్నో అవార్డులు అత్యున్నత పదవులు వరించాలని మనసారా కోరుకుంటూ. శుభాకాంక్షలు తెలిపిన పెనుగొండ రామారావు, నిజం పత్రిక, మహబూబాబాద్ జిల్లా స్టాపర్.

రైల్లలో జనరల్ బోగీల పెంపు నిర్ణయం అభినందనీయం

- సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 23,(నిజం న్యూస్) రైల్లలో జనరల్ బోగీలు పెంచాలని కేంద్రం నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని, గత ఆరు నెలలుగా భారతదేశ వ్యాప్తంగా ప్రధానమంత్రి కి జనరల్ బోగీలను పెంచాలనే ఆకాంక్షతో కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని మొదలుపెట్టి అన్ని రాష్ట్రాల నుంచి సుమారు పది లక్షల ఉత్తరాలు చేరినట్లు సమాచారం ఉందని, దేశవ్యాప్తంగా ఉత్తరాలు రాసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జనరల్ బోగీల సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ అశోక్ ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రకటన కార్యరూపం దాల్చేవరకు ఉత్తరాల ఉద్యమం నిరంతరం కొనసాగుతుందని, ప్రతి ఒక్కరూ జనరల్ భోగిలను పెంచాలనే ఆకాంక్షను ఉత్తరాలు, ట్విట్టర్, ఈ- మెయిల్ ద్వారా మన ఆకాంక్షలను నిరంతరం తెలపాలని డాక్టర్ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.

మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

- ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం
- పసునూరి వేణుగోపాల్ (సాల్మన్)

వరంగల్ ప్రతినిధి జూన్ 23 (న్యూస్ పత్రిక)గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధిలోని బొల్లి కుంట గ్రామంలో వరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు 17వ డివిజన్ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ సాల్మన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చిత్రపటానికి రైతులతో కలిసి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు రుణమాఫీ గురించి రాష్ట్ర కేబినెట్ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతుల పక్షపతిగా నిలిచి రైతులు రాజుగా చేయడమే ధ్యేయంగా రైతుల కోసం అహర్నిశలు కృషి చేసే విధంగా బడ్జెట్లో 31 వేల కోట్లతో రెండు లక్షల రూపాయలు ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసే విధంగా కేబినెట్ సమావేశంలో తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. కేబినెట్ తీర్మానం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

తెలంగాణ ఫిషరీస్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా గొడుగు శ్రీనివాస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 23,(నిజం న్యూస్)తెలంగాణ ఫిషరీస్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మహబూబాబాద్ కు చెందిన గొడుగు శ్రీనివాసు ముదిరాజ్ ను తెలంగాణ ఫిషరీస్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్ నియమిస్తూ నియామక పత్రాన్ని గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్ కి అందజేశారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సలహాతో తెలంగాణ ఫిషరీస్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయికుమార్ నియమించడం జరిగినది. గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నారు.1990 నుంచి ముదిరాజ్ సామాజిక వర్గం సమస్యలను పరిష్కరిస్తూ, మత్స్యకారుల హక్కులను కాపాడడంలో ముందున్నారు. రాష్ట్రంలో మత్స్యకార సామాజిక వర్గాల మధ్యన ఉన్న వైశ్యామ్యాలు, విభేదాలు, సమస్యల, పరిష్కారం కొరకు మత్స్యశాఖ నియమించిన జాయింట్ యాక్షన్ కమిటీ 10మంది సభ్యులు, 5గురు సభ్యుల కమిటీలలో ఏకకాలంలో రెండు కమిటీలలో సభ్యులుగా పనిచేయడం జరిగినది. ఈ రెండు కమిటీల సభ్యునిగా రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో మత్స్యకార సామాజిక వర్గాల మధ్యన ఉన్నసమస్యల పరిష్కరించుకుంటూ వస్తున్నారు. మరి ముఖ్యంగా కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, రంగారెడ్డి, అదిలాబాద్, నల్గొండ జిల్లాలలో నిత్యం మత్స్యకార సామాజిక వర్గాల మధ్యన ఉన్న విభేదాలను పరిష్కరించడంలో కీలకంగా పనిచేయడం జరిగినది. ఖమ్మం జిల్లాలో ముదిరాజ్ మత్స్యకారుల ఇబ్బందులను పరిష్కరించడంలో ఎప్పటికప్పుడు కీలకంగా పనిచేస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల మత్స్యశాఖ అధికారులతో మాట్లాడుతూ, మత్స్యకార సామాజిక వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించి ఇబ్బందులను తొలగించడంలోముందున్నారు. మహబూబాబాద్ జిల్లాలో మత్స్య కారులను కావాలని ఇబ్బంది పెట్టిన అనేక సమస్యలనుపరిష్కరించడంలో ముందున్నారు. మరి ముఖ్యంగా మత్స్యకారులపై పెట్టిన ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ యాక్ట్ తోపాటు, హత్య కేసు నమోదు చేయగా పోలీసు ఉన్నతాధికారులతో చర్చలు జరిపి వాస్తవిక పరిస్థితులను వివరించి ఆ కేసులను తీసివేయించడం జరిగినది. చేపల దొంగతనాలు దోపిడీలపై జిల్లా పోలీస్ ఉన్నతాధికారితో మాట్లాడిమరిపెడ,తొర్రూరులలో అనేక అవగాహన సదస్సులను నిర్వహించడం జరిగినది.1989 నుంచి ఈనాడు, ఉదయం, వార్త, సాక్షి దినపత్రికలలో మండల స్థాయి నుంచి జిల్లా కేంద్రం వరకు వివిధ హోదాలో పనిచేసిన గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్ శాసనసభ ఎన్నికల ముందు ప్రస్తుత మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ తో పాటు దేవరం ప్రకాష్ రెడ్డి, కాటా భాస్కర్ ముదిరాజులు కాంగ్రెస్ పార్టీలో చేరాలని కోరడంతో మరిపెడలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో పిసిసి ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి ఆహ్వానం మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి ప్రోత్సాహంతో కాంగ్రెస్ పార్టీలో నాటి పిసిసి అధ్యక్షులు, నేటి ముఖ్యమంత్రి %శ్రీ%అనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేసిన మహబూబాబాద్, పాలకుర్తి, డోర్నకల్ నియోజకవర్గలలో ముదిరాజ్ సామాజిక వర్గానికి సంబంధించిన ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయడం జరిగినది. ఈ నియోజకవర్గాలలో ఎప్పటికప్పుడు మండల గ్రామస్థాయిల సమావేశాలు నిర్వహించి ఈ అభ్యర్థులను బలపరచాలని ముదిరాజ్ సామాజిక వర్గంతో చర్చలు జరుపుతూ ముందుకు సాగటం జరిగినది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోసం భద్రాచలం, పినపాక, ఇల్లందు, డోర్నకల్, నర్సంపేట, ములుగు నియోజకవర్గలలో సమావేశాలు తోపాటు వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించి గెలుపు కోసం పనిచేయాలని కోరటం జరిగినది.

మత్స్యకారుల కోసం పనిచేస్తా...

తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్న నన్ను తెలంగాణ ఫిషరీస్ కాంగ్రెస్ కమిటీ అధికార రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించడం పట్ల మెట్టు సాయికుమార్ కు కృతజ్ఞతలు తెలుపుతూ నా నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలుతెలియజేస్తున్నాన అప్పుడు ఇప్పుడు ఎప్పుడు నిత్యం మహబూబాద్ జిల్లాతో పాటురాష్ట్రంలోమత్స్యకారులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ ముందుకు సాగటం జరుగుతుందనితెలియజేస్తున్నాను. మహబూబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్తో పాటు డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ గార్లతో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి సలహాలు సూచనలతో జిల్లాలో పనిచేస్తాననితెలియజేస్తున్నాను.

జిల్లా కలెక్టర్ గారు, సార్ మాకు సాయం చేయండి. చక్రాల బండి ఇప్పించండి

- జిల్లాలోని వికలాంగుల ఆవేదన.
- ప్రభుత్వాలు మారిన మా బతుకులు మారని పరిస్థితి.
- మూగ చెవిటి వికలాంగుల పరిస్థితి చూస్తే దినస్థితికి చేరింది.
- అయ్యా మమ్మల్ని కాస్త మా వైపు చూడండిఅధికారులారా?
- మాది నడవలేని దీన పరిస్థితి. బిమాట్లాడలేని మూగ పరిస్థితి.
- ఏ జన్మలో చేసుకున్న పాపమో
- ఈ జన్మలో మూగ. వికలాంగులుగా హీనమైన బ్రతుకులు బ్రతుకుతున్నాం.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 23,(నిజం న్యూస్)మా ఓట్లు కావాలి, కానీ మా బాధలు మీరు తీర్చరా? అయ్యా అంటూ వికలాంగుల యొక్క ఆవేదనైతే కనిపిస్తుంది. అయ్యా మమ్ములను కాస్త మా వైపు చూడండి. జిల్లా అధికారు లు, ఎమ్మెల్యే లు, ఎంపీ, మంత్రులు అందరూ ఉన్న మా బతుకులు ఇంతేనా అని మూగ , మాట్లాడలేని, నడవలేనీ మా వికలాంగుల బాధలను చూడాలని చేతులెత్తి దండం పెడుతూ విజ్ఞప్తి చేస్తున్నా %శీ%.ఈవిధ%శీ% గా మండలాలు, జిల్లాలు రాష్ట్రమంతా ఇదే పరిస్థితి.ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు మారారు. ఎంపీలు మారారు. మంత్రులు మారారు. ప్రభుత్వం మారింది. కానీ కనీసం మూగ, వికలాంగుల బతుకులు మాత్రం మారని పరిస్థితి. ఇది ఎక్కడో కాదు మహబూబాద్ జిల్లా సికింద్రాబాద్ తండలో జరుగుతున్న పరిస్థితి నేరుగా మన కళ్ళముందే కనిపిస్తుంది. దీంతో పాటు మొత్తంగా యావత్ 119 నియోజకవర్గంలో ఇదే పరిస్థితి నెలకొంది. కాస్త జిల్లా కలెక్టర్లు, సంబంధిత మున్సిపల్ అధికారులు పట్టించుకోవాలని వికలాంగుల ఆవేదనను వ్యక్తపరుస్తూ జిల్లా పాలనాధికారికాస్త మాపై మనసును కలిగించాలని వారి ఆవేదన. మరి ఈ మూగ, వికలాంగుల పై జిల్లా పాలనాధికారి దయ చూపగలరా? ప్రతిరోజు ఎంతో మందికి తమరి వల్ల ప్రయోజనం కలుగు తుంది, ఒక్కసారి మా వైపు చూడండి .వేచి చూద్దాం.

విద్యార్థులతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- కౌన్సిలర్ జాపాల భావన సుధాకర్.

మహేశ్వరం జూన్ 23 నిజం, న్యూస్ ప్రతినిధి:కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులతో చెలగాటమాడుతుందని కౌన్సిలర్ జాపాల భావన సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యా వ్యవస్థ పై పట్టులేకుండా ప్రభుత్వ పాలన చేస్తున్న రేవంత్ సర్కార్ ఇప్పటివరకు అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడిచిపోయినా విద్యాశాఖకు మంత్రి లేకపోవడం సిగ్గుచేటని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రభుత్వ బడులు అంతంత మాత్రము అంటే మంత్రి లేకపోవడం మరి సిగ్గుచేటని అన్నారు. తెలంగాణలో 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలిచిన అందులో విద్యాశాఖకు మంత్రి అర్హత గలవారు ఏ ఒక్కరు కూడా లేరా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటివరకు మంత్రివర్గ విస్తరణ లేకుండా రేవంత్ సర్కారు పరిపాలన సాగిస్తుంది అంటే ప్రభుత్వానికి యంత్రాంగంపై ఎంత చిత్తశుద్ధి ఉందో ప్రజలు గమనించవలసిందిగా ఆయన ప్రజలను కోరారు. పాఠశాలలు తెరచి పక్షం రోజులు గడుస్తున్నా డీఈవోలు ఎంఈవోలు సరియైన ఉపాధ్యాయులు లేక ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యంగా ఉన్నాయని అన్నారు. ఇప్పటివరకు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు గానీ, నోట్ పుస్తకాలు గానీ, డ్రెస్సులు గాని అందడం లేదు అంటే తెలంగాణ ప్రభుత్వానికి సిగ్గుచేటు కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ తెలంగాణకు విద్యాశాఖ మంత్రిని కేటాయించి విద్యార్థులపై చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన సూచించారు.

ఆ'పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 23(నిజం చెపుతాం): వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఒకే చోట చదువుకున్నారు. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగులు స్థిరపడగా, మరి కొంతమంది వ్యాపారం ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఉన్నత పాఠశాల 1990-91 లోని పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం కరీంనగర్ లోని ఆహా రెస్టారెంట్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి, ఆత్మీయ పలకరింపు, ఆ లింగన్న నడమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు... 33 సంవత్సరాలు తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికోకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. చాలా రోజుల తర్వాత కలుసుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం కరోన,ఇతర కారణాలతో మృతి చెందిన తోటి స్నేహితులను గుర్తు చేసుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా వారికి నివాళులర్పించారు.ఇక నుంచి టచ్ లో ఉండాలంటూ ఫోన్ నెంబర్లు తీసుకోవడం తోపాటు ఈ మధుర జ్ఞాపకాలు తమ తమ సెల్ ఫోన్లో బంధించుకున్నారు..ఆనంతరం అందరూ స్నేహితులు 33 సంవత్సరాలు గడిచిన సందర్భంగా తోటి స్నేహితులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు..ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆబీద్ రషీద్, సాన వినోద్, నరేష్, శరత్, రాజశేఖర్, రామ్మోహన్, మల్లేశం, హరీష్, వసీ, కాశీనాథం,నాదీమ్, గాజుల మహేష్, వేణుగోపాల్, సత్యం, సాజీద్, గంప శ్రీనివాస్, గంగాధర్, గోపాల్, వెంకన్న, సత్యనారాయణ, శ్రీధర్, శ్రీనాథ్, సంతోష్, కళాధర్, సట్ల శ్రీనివాస్, గోలి శ్రీనివాస్, వేణుగోపాల్, శ్రీధర్, నరహరి, మోసిన్, రాజ రఘునందన చారి, సతీష్, కళాధర్, బద్రి నరేష్, హరీష్, సతీష్, రంగారావు, మల్లేశం, కాశీనాథ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం

- రామగుండం ఎమ్మెల్యే

రామగుండం జూన్ 23, (నిజం చెపుతాం) రిపోర్టర్ రామగుండం నియోజకవర్గంలో,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు సహకారంతో.. రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తా%శీ% ,ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.800 మెగావట్ల నూతన థర్మల్ విద్యుత్ కేంద్ర నిర్మాణం చేపట్టి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గోదావరిఖని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం ను అభివృద్ధి పథంలో తీసుకెలుతామని ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మాట్లాడుతూ...గత పాలకులు రామగుండం అభివృద్ధి ని విస్మరించారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన మాట ప్రకారం100కోట్ల ప్రత్యేక నిధులతో రామగుండం కు పూర్వ వైభవం తీసుకువస్తామని అన్నారు. స్థానికంగా ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నూతన పరిశ్రమలు నెలకొల్పుతామని ఎమ్మెల్యే తెలిపారు. గోదావరి నది కలుషితం కాకుండా, ఎస్ టి పి లను నిర్మిస్తామని, పారిశ్రామిక ప్రాంతంలో ని కార్మిక కుటుంబాలకు సురక్షిత మంచి నీటిని అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.